RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

LGTV

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,288 | పేజీలు -12 | గురువారం - 12 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

## ఆస్తి హక్కులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు.. మనవడికి ఎప్పుడు హక్కు ఉండదంటే..!





పంపకాల ద్వారా తండ్రికి సంక్రమించిన ఆస్తిపై

మనవడికి జన్మతః హక్కు ఉండదన్న సుప్రీం

అది తండ్రి వ్యక్తిగత ఆస్తి అవుతుంది కానీ, ఉమ్మడి కుటుంబ ఆస్తి కాదని స్పష్టీకరణ

హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 8 ప్రకారం ఈ ఆస్తి బదిలీ అవుతుందని వెల్లడి

మనవడి వాటా కోరుతూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం ధర్మాసనం




## అంతరిక్షంలో చైనా అద్భుతం.. విశ్వంలోనే అత్యంత శీతల ఉష్ణోగ్రతను సృష్టించిన డ్రాగన్ కంట్రీ!

చైనా తియాంగాంగ్ స్పేస్ స్టేషన్‌లో శాస్త్రవేత్తల సరికొత్త రికార్డు

విశ్వంలోనే అత్యల్ప ఉష్ణోగ్రత 9.7 పికోకెల్విన్లు నమోదు

రుబీడియం-87 అణువులను లేజర్లతో చల్లబరిచి ఈ ఘనత

మైక్రోగ్రావిటీ వాతావరణంలో పరిశోధనలకు మార్గం సుగమం




## హైదరాబాద్‌కు మరో మణిహారం.. ప్రారంభానికి సిద్ధమైన తమ్మిడికుంట చెరువు

- మాదాపూర్‌లో పునరుద్ధరించిన తమ్మిడికుంట చెరువు ప్రారంభానికి సిద్ధం
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం ప్రారంభోత్సవం
- చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, ప్లే ఏరియా ఏర్పాటు
- గౌరవ అతిథిగా హాజరుకానున్న నటుడు అక్కినేని నాగార్జున
- అభివృద్ధి పనుల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

## మారుతున్న పరిస్థితుల్లో విద్య ఒక్కటే సరిపోదు... ప్రపంచ వ్యాప్తంగా స్కిల్స్ ఉన్నవారికే ప్రాధాన్యత దక్కుతోంది

### మెట్రో విస్తరణ పనులు వచ్చే రెండు నెలల్లో ప్రారంభం కానున్నాయి

- ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీని తిరిగి పునరుద్ధరించడం కోసం అడుగులు వేశాం
- మైనారిటీ వర్గాలు కూడా ప్రగతి సాధించినప్పుడే దేశం ముందడుగు వేస్తుంది
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు



హైదరాబాద్: మూసీ రివర్ ఫ్రంట్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. మూసీ రివర్ ఫ్రంట్ పరిసరాల్లో నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మూసీని అత్యంత సుందరమైన రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయడమే కాకుండా నైట్ ఎకానమీ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. హైదరాబాద్ నగర గత వైభవాన్ని ముఖ్యమంత్రి వివరిస్తూ ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీని తిరిగి మిగతా 2 లో

## ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి.. పేరు 'పీఆర్పీ'




- పరివర్తన రాజనీతి పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి
- కొత్త పార్టీ జెండాను ఆవిష్కరించిన విజయసాయి
- ఏపీ రాజకీయాల్లోకి మరో కొత్త వేదిక

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు

# వైట్‌కాలర్ జాబ్స్‌కు ఏఐ ముప్పు.. బ్లూకాలర్‌కు ఢోకా లేదు

### ఉపాధి అవకాశాలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నాం

- ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నాం
- విద్య, నీటిపారుదలకు నెహ్రూ బలమైన పునాదులు వేశారు
- మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి వల్లే భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో ఉన్నారని వెల్లడి
- మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ



హైదరాబాద్: తెలంగాణలో విద్య, ఉపాధి అవకాశాల మెరుగుదలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీ) మారుస్తున్నామని చెప్పారు. మిగతా 2 లో

## 2024తో పోలిస్తే స్థానిక పోరులో వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది: జగన్

ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అరాచకాలు, అన్యాయాలు

తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాల నేతలతో జగన్ కీలక భేటీ

స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడింది

ఎన్నికల నిర్వహణలో సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ఎన్నికల అక్రమాల్లో చంద్రబాబు సరికొత్త మిగతా 2 లో




## ఏపీకి మరో వాయుగుండం ముప్పు.. ఈ తేదీల్లో వర్షాలు కురిసే ఛాన్స్!

- ఆగ్నేయ బంగాళాఖాతంలో ఎల్లుండి అల్పపీడనం
- ఇది బలపడి వాయుగుండంగా మారే అవకాశం
- నవంబర్ 18 లేదా 19 నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి చేరవచ్చని అంచనా
- దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు




## 80 లక్షల మంది పట్టభద్రులలో 10 లక్షల మంది కూడా ఓటు నమోదు చేసుకోలేదు: కవిత ఆందోళన

- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కవిత
- ఓటుతోనే మార్పు సాధ్యమని వ్యాఖ్య
- యువత డబ్బులకు అమ్ముడుపోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు

హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదని




## అమిత్ షా విశాఖ పర్యటన రద్దు

- విశాఖపట్నంలో నేడు ప్రారంభం కానున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు
- అనివార్య కారణాలతో అమిత్ షా పర్యటన రద్దు
- ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

## తెలంగాణ బిడ్డలు అగ్ర దేశాలతో పోటీపడేలా విద్యా సంస్కరణలు

### కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన భట్టి విక్రమార్క

సుమారు రూ.11 కోట్ల వ్యయంతో అందుబాటులోకి రానున్న నూతన పాఠశాల భవనం

పేద బిడ్డలకు ప్రపంచ స్థాయి విద్యను అందించడమే లక్ష్యమన్న డిప్యూటీ సీఎం



హైదరాబాద్: తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి.. పేరు 'పీఆర్పీ'

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు. పార్టీ పేరు 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ) అని ఆయన వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన సభలో వేదపండితుల ఆశీర్వచనాల నడుమ ఆయన పార్టీ పేరును ప్రకటించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండాను కాషాయ, తెలుపు రంగులతో రూపొందించారు. జెండా మధ్యలో ధర్మచక్రం గుర్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మద్దతుదారులు, అభిమానులతో విజయసాయిరెడ్డి 'పీఆర్పీ' అంటూ నినాదాలు చేయించారు. సభకు వచ్చిన కార్యకర్తలు 'జై శ్రీరామ్', 'విజయసాయిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్పష్టమైన రాజకీయ శూన్యత ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్సీపీ రెండింటి తీరుతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయం అవసరమని భావించి కొత్త పార్టీని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల రాజకీయ ఆధిపత్యానికి ముగింపు పలకడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. దేశభక్తి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీని కేవలం రెండు కుటుంబాలు మాత్రమే పాలించాలా? అని ఆయన ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు వైసీపీ కీలక నేతగా పనిచేసిన విజయసాయిరెడ్డి, ఇప్పుడు సొంతంగా పార్టీని స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు.

## అంతర్జాతీయ సమ్మిట్‌కు ముస్తాబైన విశాఖ.. నేటి నుంచి సీఐఐ భాగస్వామ్య సదస్సు.. పెట్టుబడులే లక్ష్యంగా భారీ ఏర్పాట్లు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఊతమిచ్చే లక్ష్యంతో నిర్వహిస్తున్న 31వ సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సుకు విశాఖపట్నం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. రేపు, ఎల్లుండి రెండు రోజుల పాటు ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఈ అంతర్జాతీయ సదస్సు జరగనుంది. 'నేవిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే థీమ్‌తో జరుగుతున్న ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు ప్రారంభ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఎల్లుండి జరిగే జరిగే ముగింపు కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ హాజరవుతారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు 58 దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక రంగాలకు చెందిన ప్రతినిధులు విశాఖకు తరలివస్తున్నారు. వీరిలో 16 మంది విదేశీ మంత్రులు, 40 మంది అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు ఉండటం గమనార్హం.

ఆరు కీలక అంశాలపై మేధోమథనం

రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సులో ఆరు కీలక అంశాలపై ప్రత్యేకంగా చర్చలు జరగనున్నాయి.

1. వాణిజ్యం -- పెట్టుబడులు -- గ్లోబల్ వాల్యూ చైన్స్: ప్రపంచ వాణిజ్యంలో ఏపీ పాత్ర, పెట్టుబడుల ఆకర్షణపై దృష్టి. 2. ట్రస్ట్ -- జియో ఎకనమిక్స్ -- గ్లోబల్ కో ఆపరేషన్: భౌగోళిక, ఆర్థిక సహకారం ద్వారా నమ్మకాన్ని పెంపొందించడం. 3. వ్యవసాయం -- ఆహార భద్రత -- జీవ ఆధారిత ఆర్థిక వ్యవస్థ: వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు, ఆహార భద్రత. 4. ప్రతిభ -- నైపుణ్యాలు -- అంతర్జాతీయ ఉపాధి అవకాశాలు: యువతకు నైపుణ్యాభివృద్ధి, ప్రపంచ స్థాయి ఉద్యోగాలు. 5. సాంకేతికత -- ఆవిష్కరణలు -- భవిష్యత్ పరిశ్రమలు: టెక్నాలజీ, కొత్త ఆవిష్కరణల ద్వారా పారిశ్రామిక అభివృద్ధి. 6. స్వచ్ఛ ఇంధనం - సుస్థిర వృద్ధి: పర్యావరణహిత ఇంధన వనరులు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు. ఈ అంశాలపై జరిగే మేధోమథనం ద్వారా ప్రపంచ ఆర్థిక మార్పులకు అనుగుణంగా ఏపీ పారిశ్రామిక రంగానికి కొత్త దిశానిర్దేశం చేయనున్నారు.

సమాంతరంగా మహిళా సదస్సు, భారీగా ఒప్పందాలు

సీఐఐ భాగస్వామ్య సదస్సుకు సమాంతరంగా 'ఏపీ ఉమెన్ అండ్ గ్రోత్ సమ్మిట్--2026'ను కూడా నిర్వహిస్తున్నారు. మహిళా సాధికారత, పారిశ్రామిక రంగంలో వారి భాగస్వామ్యం, ఆర్థిక వృద్ధిపై ఇందులో ప్రత్యేకంగా చర్చిస్తారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం కల్పించడంపై దృష్టి సారిస్తారు. ఇప్పటికే ఈ సదస్సుకు సన్నాహకంగా రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశాల ద్వారా రూ.86,522 కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదరడం విశేషం. ప్రధాన సదస్సులో భాగంగా సుమారు 400కు పైగా బిజినెస్ టు బిజినెస్ (బీ2బీ), బిజినెస్ టు గవర్నమెంట్ (బీ2+) సమావేశాలు జరగనున్నాయి.

ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశాలు, సాంస్కృతిక వైభవం

సదస్సు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు, విదేశీ ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకరోజు ముందుగానే (బుధవారం) విశాఖకు చేరుకోనున్నారు. అంతకుముందు అమరావతిలో సింగపూర్ ప్రతినిధులతో ఆయన భేటీ కానున్నారు. విశాఖకు వచ్చే అతిథులకు ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలు, ఆతిథ్యం ఉట్టిపడేలా ఘన స్వాగతం పలికేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. గిరిజన థింసా నృత్యం, గరగ, తప్పెటగుళ్ళు వంటి జానపద కళారూపాలతో పాటు ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలు, తోలుబొమ్మలాట, కూచిపూడి వంటి కళలను ప్రదర్శించనున్నారు. రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన పంటలు, అరకు కాఫీ, పర్యాటకం, లాజిస్టిక్స్, సౌరశక్తి వంటి రంగాల్లో ఉన్న పెట్టుబడి అవకాశాలను చాటిచెప్పేలా ప్రత్యేక స్టాళ్లను, కళాకృతులను ఏర్పాటు చేశారు. పారిశ్రామిక దిగ్గజాలు, సీఈఓలు ముఖ్యమంత్రితో చర్చలు జరిపేందుకు, ఒప్పందాలు కుదుర్చుకునేందుకు వేర్వేరుగా ప్రత్యేక సమావేశ మందిరాలను సిద్ధం చేశారు. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను అంతర్జాతీయ పెట్టుబడులకు కీలక గమ్యస్థానంగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## మారుతున్న పరిస్థితుల్లో విద్య ఒక్కటే సరిపోదు... ప్రపంచ వ్యాప్తంగా స్కిల్స్ ఉన్నవారికే ప్రాధాన్యత దక్కుతోంది

హైదరాబాద్: మూసీ రివర్ ఫ్రంట్ పనులు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. మూసీ రివర్ ఫ్రంట్ పరిసరాల్లో నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. మూసీని అత్యంత సుందరమైన రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేయడమే కాకుండా నైట్ ఎకానమీ కార్యకలాపాలను విస్తరించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. హైదరాబాద్ నగర గత వైభవాన్ని ముఖ్యమంత్రి వివరిస్తూ ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీని తిరిగి పునరుద్ధరించడం కోసం అడుగులు వేశామని చెప్పారు. దేశ విదేశాల నుంచి సందర్శకులు వచ్చేలా రివర్ ఫ్రంట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. భారతదేశ తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర మైనారిటీ శాఖ హైదరాబాద్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవంలో ముఖ్యమంత్రి గారు పాల్గొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పండిత్ నెహ్రూ గారు విద్యకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని గుర్తుచేశారు. విద్యా మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి కాలంలోనే దేశంలో ఐఐటీల స్థాపనకు శ్రీకారం చుట్టబడిందని గుర్తుచేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ హయాంలోనే దేశంలో విద్యా విధానానికి రూపకల్పన చేసి, ప్రముఖ విద్యా సంస్థల స్థాపనకు పునాదులు వేశారని, తద్వారా దేశ కీర్తి ప్రతిష్ఠలను పెంపొందించారని తెలిపారు. మారుతున్న పరిస్థితుల్లో విద్య ఒక్కటే సరిపోదని, ప్రపంచ వ్యాప్తంగా స్కిల్స్ ఉన్నవారికే ప్రాధాన్యత దక్కుతోందని వివరిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా యువత స్కిల్స్‌ను అందిపుచ్చుకోవాలన్న లక్ష్యంతో ఐటీఐలను ప్రభుత్వం ఏటీసీలుగా తీర్చిదిద్దినట్టు తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యకు, ఆ తర్వాత స్కిల్స్ అనంతరం ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిచ్చేలా విద్యా రంగంలో సంస్కరణలు చేపట్టామని తెలిపారు. మైనారిటీ యువకుల్లో స్కిల్స్ ఉన్నవారు చాలా మంది ఉన్నారని చెప్పారు. పిల్లలను బాగా చదివించాలని, చదువుల పట్ల మక్కువ లేని వారికి స్కిల్స్ నేర్పించాలని లేదా వారిని క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు. బ్లూకాలర్ జాబ్స్‌కు పెరుగుతున్న ప్రాధాన్యతను గుర్తించే రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపించామని ముఖ్యమంత్రి తెలిపారు. దేశ జనాభాలో 15 శాతం ఉన్న మైనారిటీ వర్గాలు కూడా ప్రగతి సాధించినప్పుడే దేశం ముందడుగు వేస్తుందని వివరించారు. మైనారిటీల్లో పేదరికం తొలగించాలన్న ఉద్దేశంతో సచార్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా 4 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టు చెప్పారు. చదువు విషయంలో ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. నిరుపేదల కోసం హైదరాబాద్‌లో ఒక లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం. శాంతి భద్రతలు, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. గౌలిగూడ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణ పనులు వచ్చే రెండు నెలల్లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. మీరాలం ట్యాంక్ మరో ఏడాది కాలంలో అత్యంత సుందరమైన ప్రదేశంగా రూపుదిద్దుకోబోతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమ్మద్ అజారుద్దీన్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ , వి హనుమంతరావు గారు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి , అనిల్ కుమార్ యాదవ్ గారు, ౧+వీ=జు×జూ వైస్ చైర్మన్ - ప్రెసిడెంట్ ఫహీం ఖురేషీ గారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యా వ్యవస్థలో భారీ మార్పులు.. వచ్చే ఏడాది నుంచే 10+2 విధానం!

హైదరాబాద్: రాష్ట్ర విద్యా వ్యవస్థలో భారీ మార్పులకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచే పాఠశాల విద్యలో 10ం2 విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాన్ని మార్చడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం విద్యాశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సంస్కరణల అమలులో ఏ ఒక్క విద్యార్థికి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు పాఠశాల విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్నత విద్యగా పరిగణించి విద్యార్థులకు ప్రత్యేక విద్య అందించాలని సూచించారు. విద్యార్థులకు 12వ తరగతి నుంచే నైపుణ్య శిక్షణ (స్కిల్లింగ్) అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని సీఎం స్పష్టం చేశారు.

# ఎత్తిపోతల పునరుద్ధరణకు రూ.632 కోట్లు.. ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు సిద్ధం కావాలి

అమరావతి: గత ప్రభుత్వ హయాంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురై నిర్వీర్యమైన ఎత్తిపోతల పథకాలను (లిఫ్ట్ ఇరిగేషన్) తక్షణమే పునరుద్ధరించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ఈ పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందించేలా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల నిర్వహణ, సౌర విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై నేడు ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా మరమ్మతుల దశలో ఉన్న 789 ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణకు రూ.632.07 కోట్లు అవసరమవుతాయని అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. ఈ పనులు పూర్తి చేయడం ద్వారా సుమారు 7.49 లక్షల ఎకరాల ఆయకట్టుకు స్థిరంగా సాగునీరు అందించవచ్చని వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అంచనా వేసి, వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వచ్చే జూన్ నాటికి ఈ పథకాలన్నీ వినియోగంలోకి రావాలని గడువు విధించారు. ఈ పథకాల పర్యవేక్షణ, నిర్వహణ బాధ్యతలను 'జలహారతి కార్పొరేషన్' ద్వారా చేపట్టాలని, ఇందుకోసం ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రతి జిల్లాకు ఒక చీఫ్ ఇంజినీర్ లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్‌ను నియమించి పర్యవేక్షణను పటిష్టం చేయాలని తెలిపారు.

ఇరిగేషన్ భూముల్లో 903 మెగావాట్ల సౌర విద్యుత్

సమీక్షలో భాగంగా జలవనరుల శాఖ పరిధిలోని భూముల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి అవకాశాలపై కూడా చర్చించారు. జలవనరుల శాఖ, ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 4,171 ఎకరాల భూమిలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా 903.1 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. కేవలం భూముల్లే కాకుండా కాలువలపై కూడా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సీఎం సూచించారు. సాగు సీజన్‌లో ఎత్తిపోతల పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించి, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఆదాయం పొందే మార్గాలను అన్వేషించాలని తెలిపారు.

వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటుపై అధ్యయనం

విద్యుత్ రంగానికి ఉన్నట్లుగానే జలవనరుల శాఖకు కూడా 'వాటర్ రెగ్యులేటరీ కమిషన్' ఏర్పాటు చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. పోర్టులు, విద్యుత్ రంగాల తరహాలోనే సాగునీటి రంగంలోనూ ఒక నియంత్రణ వ్యవస్థ అవసరమని అభిప్రాయపడ్డారు. రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం వంటి వివిధ రంగాలకు నీటి కేటాయింపులపై ఈ కమిషన్ నిర్ణయాలు తీసుకునేలా వ్యవస్థను తీర్చిదిద్దవచ్చన్నారు.

### ప్రాజెక్టులకు నిధుల కొరత లేదు

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా గుర్తించిన 36 సాగునీటి ప్రాజెక్టులను రాబోయే రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని సీఎం లక్ష్యం నిర్దేశించారు. ఈ ప్రాజెక్టులకు నిధుల కొరత రానివ్వబోమని హామీ ఇచ్చారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## వైట్‌కాలర్ జాబ్స్‌కు ఏఐ ముప్పు.. బ్లూకాలర్‌కు ఢోకా లేదు: సీఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణలో విద్య, ఉపాధి అవకాశాల మెరుగుదలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీ) మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక వసతులతో స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్య, మైనార్టీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో విద్య, నీటిపారుదల రంగాల అభివృద్ధికి తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బలమైన పునాదులు వేశారని సీఎం పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను తొలి విద్యాశాఖ మంత్రిగా నియమించి, యూనివర్సిటీలు, ఐఐటీల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆ ప్రయత్నాల ఫలితంగానే భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. సాంకేతికత వేగంగా మారుతున్న నేపథ్యంలో కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావంతో వైట్‌కాలర్ ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉందని, బ్లూకాలర్ ఉద్యోగాలకు మాత్రం ఆ ప్రమాదం లేదని అభిప్రాయపడ్డారు. మరోవైపు మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల విషయంలో బీజేపీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని గుర్తుచేశారు. మీరాలం చెరువుపై రూ.600 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మూసీ అభివృద్ధి పూర్తయితే పాతబస్తీకి పర్యాటకుల రాక పెరుగుతుందని, నగరంలో నైట్ ఎకానమీకి ఊతం లభిస్తుందని చెప్పారు. ఎస్ఐఆర్ పేరుతో పేదలు, మైనార్టీలు, ఎస్టీల ఓట్లు తొలగిస్తున్నారని బీజేపీపై ఆరోపణలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మోదీని ఓడించడమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు.

## తెలంగాణ బిడ్డలు అగ్ర దేశాలతో పోటీపడేలా విద్యా సంస్కరణలు: భట్టి విక్రమార్క

హైదరాబాద్: తెలంగాణ బిడ్డలు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగేలా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హనుమకొండ జిల్లా కాజీపేటలోని విద్యానగర్‌లో నూతన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' భవన నిర్మాణానికి ఆయన ఈరోజు శంకుస్థాపన చేశారు. స్థానిక బీసీ వెల్ఫేర్ బాలుర వసతిగృహం ప్రాంగణంలో సుమారు రూ.10 కోట్ల నుంచి రూ.11 కోట్ల అంచనా వ్యయంతో ఈ పాఠశాల భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్', 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ప్రపంచంలోని పది అగ్రదేశాలతో తెలంగాణ విద్యార్థులు పోటీపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తూ పటిష్టపరుస్తున్నారని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగానే సెమీ రెసిడెన్షియల్ విధానంలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. ఈ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు డిజిటల్ బోధన అందించడంతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రవాణా సదుపాయాలు కల్పిస్తామన్నారు. మరోవైపు, ఉపముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో హనుమకొండలో ముందస్తు చర్యగా మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌తో సహా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు గృహనిర్బంధంలో ఉంచారు.

## ఏపీకి మరో వాయుగుండం ముప్పు.. ఈ తేదీల్లో వర్షాలు కురిసే ఛాన్స్!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వర్షాలు కురిసే అవకాశం కనిపిస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఎల్లుండి అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ఇది క్రమంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని తెలిపింది. నవంబర్ 18 లేదా 19 నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి చేరవచ్చని అంచనా వేసింది. అల్పపీడనం ఏర్పడిన 24 గంటల్లోనే తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత వాయుగుండంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణిస్తూ ఉత్తర తమిళనాడు తీరం వైపు కదులుతుందని వివరించారు. ఈ ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. అయితే భారీ వర్షాల కంటే తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలే ఎక్కువగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఆ తర్వాత అల్పపీడనం కదలికను బట్టి వర్షాల పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## అమిత్ షా విశాఖ పర్యటన రద్దు

అమరావతి: విశాఖపట్నం వేదికగా గురువారం ప్రారంభం కానున్న ప్రతిష్ఠాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు కావడం లేదు. అనివార్య కారణాల వల్ల ఆయన విశాఖ పర్యటన రద్దయినట్లు కేంద్ర హోంశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సమాచారం అందించింది. దీంతో అమిత్ షా స్థానంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నవంబర్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నారు. సీఐఐ, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని డీపీఐఐటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేశాయి. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది. దీనికి దాదాపు 58 దేశాల నుంచి దౌత్యవేత్తలు, అంతర్జాతీయ పారిశ్రామిక ప్రముఖులు హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సుకు కో-ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న జరిగే ముగింపు సమావేశానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

## 2024తో పోలిస్తే స్థానిక పోరులో వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ఎన్నికల అక్రమాల్లో చంద్రబాబు సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాలకు చెందిన పార్టీ నేతలతో జగన్ ఈరోజు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తీరు, ఫలితాలపై నేతలతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... "చంద్రబాబు ప్రభుత్వం చేసిన అక్రమాలను ప్రజలంతా చూశారని, వాస్తవాలను ప్రజలు కూడా బాగా అర్థం చేసుకున్నారని" పేర్కొన్నారు. ఎన్నికలు ఏమాత్రం సజావుగా జరిగి ఉన్నా వైసీపీకి అనుకూలంగా ఇంకా భారీగా ఓటింగ్ శాతం నమోదయ్యేదని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నామినేషన్లు, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అడ్డంకులు సృష్టించి అక్రమాలకు తెగబడ్డారని ఆరోపించారు. అన్ని రకాల అవకతవకలు, దాడులు జరిగినప్పటికీ వైసీపీకి ప్రజా మద్దతు తగ్గలేదని జగన్ స్పష్టం చేశారు. "2024 ఎన్నికలతో పోలిస్తే వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది" అని ఆయన వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అరాచకాలు, అన్యాయాలు చోటుచేసుకున్నప్పటికీ పార్టీ ఓటింగ్ శాతం పెరగడం వైసీపీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతలు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## 80 లక్షల మంది పట్టభద్రులలో 10 లక్షల మంది కూడా ఓటు నమోదు చేసుకోలేదు: కవిత ఆందోళన

హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎన్ని పోరాటాలు చేసినా రాష్ట్రంలో ఎలాంటి మార్పు రాలేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో సర్వమత ప్రార్థనల అనంతరం ఆమె గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రజలు ఓటు ద్వారా ఇచ్చే తీర్పుతోనే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో త్వరలోనే 77 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కవిత తెలిపారు. తెలంగాణలోని 4 కోట్ల జనాభాలో దాదాపు 80 లక్షల మంది వరకు గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అయితే అందులో కనీసం 10 లక్షల మంది కూడా ఓటర్లుగా నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. అర్హులైన పట్టభద్రులంతా వెంటనే ఓటు నమోదు చేసుకోవాలని, తమ ఓటు హక్కు ద్వారా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ ఏకంగా రూ.200 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతోందని కవిత ఆరోపించారు. యువత ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, డబ్బులకు అమ్ముడుపోకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసేందుకు తమ పార్టీ అభ్యర్థులకు వీర తిలకం దిద్ది ఎన్నికల యుద్ధరంగంలోకి దించుతున్నామని ఆమె పేర్కొన్నారు.

## ఆస్తి హక్కులపై సుప్రీంకోర్టు కీలక తీర్పు.. మనవడికి ఎప్పుడు హక్కు ఉండదంటే..!

ఢిల్లీ: ఆస్తి హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు ఒక కీలకమైన తీర్పును వెలువరించింది. తాత ఆస్తి పంపకాల్లో భాగంగా తండ్రికి సంక్రమించిన ఆస్తిపై మనవడికి జన్మతః ఎలాంటి హక్కులు ఉండవని స్పష్టం చేసింది. హిందూ వారసత్వ చట్టం, 1956లోని సెక్షన్ 8 ప్రకారం తండ్రి పొందిన ఆస్తి, అతని వ్యక్తిగత ఆస్తిగా పరిగణించబడుతుందని, అది ఉమ్మడి కుటుంబ ఆస్తి కాదని తెలిపింది. జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్, జస్టిస్ సునీత అగర్వాల్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును ఇచ్చింది. జె. రాజేష్ (మైనర్) తన తల్లి జె. గోమతి ద్వారా దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపింది. చెన్నైలోని ఒక ఆస్తిలో తనకు సగం వాటా ఇప్పించాలని కోరుతూ రాజేష్ ఈ పిటిషన్ వేశాడు. ఈ ఆస్తిని అతని తండ్రి 1994లో ఒక పంపకాల దావాలో రాజీ డిక్రీ ద్వారా పొంది, 1997లో విక్రయించారు. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు, హిందూ వారసత్వ చట్టంలోని నిబంధనలను కూలంకషంగా వివరించింది. వీలునామా రాయకుండా ఒక హిందూ పురుషుడు మరణించినప్పుడు, అతని ఆస్తి సెక్షన్ 8 ప్రకారం మొదటి తరగతి వారసులకు చెందుతుందని పేర్కొంది. ఈ వారసులలో కొడుకు, ముందుగా చనిపోయిన కొడుకు యొక్క కొడుకు ఉంటారు కానీ, బ్రతికి ఉన్న కొడుకు యొక్క కొడుకు (మనవడు) ఉండడని ధర్మాసనం స్పష్టం చేసింది. పంపకాల ద్వారా కొడుకు పొందిన ఆస్తి అతని వ్యక్తిగత హోదాలో ఉంటుందని, అది హిందూ ఉమ్మడి కుటుంబ ఆస్తిగా మారదని కోర్టు స్పష్టం చేసింది. ఒకసారి ఆస్తి పంపకాలు జరిగాక, అది ఉమ్మడి కుటుంబ భావాన్ని కోల్పోతుంది. వారసులు తమ వాటాలను వ్యక్తిగతంగా కలిగి ఉంటారు. అందువల్ల ఆ ఆస్తిపై అతని పిల్లలకు (మనవళ్లకు) జన్మతః హక్కులు లభించవని ధర్మాసనం పేర్కొంది. పిటిషనర్ (మనవడు) పుట్టకముందే వారసత్వం ప్రారంభమైందని, ఈ కేసుకు హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 6 గానీ, కుమార్తెలకు సమాన హక్కులు కల్పించే తమిళనాడు సవరణ గానీ వర్తించదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ కారణాలతో ఆస్తిలో వాటా కోరుతూ మనవడు దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేస్తూ, హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.

## హైదరాబాద్‌కు మరో మణిహారం.. ప్రారంభానికి సిద్ధమైన తమ్మిడికుంట చెరువు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో చెరువుల పునరుద్ధరణ, సుందరీకరణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యంలో భాగంగా మరో ముందడుగు పడింది. మాదాపూర్ హైటెక్ సిటీ ప్రాంతంలోని చారిత్రక తమ్మిడికుంట చెరువుకు కొత్త శోభ సంతరించుకుంది. పునరుద్ధరణ పనులు పూర్తి చేసుకున్న ఈ చెరువును తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేడు సాయంత్రం లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు అక్కినేని నాగార్జున గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. చెరువు అభివృద్ధికి ఆయన తనవంతు సహకారం అందించిన సంగతి తెలిసిందే. హైటెక్ సిటీలోని శిల్పారామం సమీపంలో ఉన్న ఈ చెరువు, ఒకప్పుడు ఆక్రమణలు, చెత్తాచెదారం, నిర్మాణ వ్యర్థాలతో పూర్తిగా కుంచించుకుపోయింది. దీని పునరుద్ధరణ బాధ్యతలను 'హైడ్రా' చేపట్టింది. చెరువులో పేరుకుపోయిన సుమారు 30,000 ట్రక్కుల పూడిక, వ్యర్థాలను తొలగించి లోతు పెంచారు. ఫలితంగా చెరువు నీటి నిల్వ సామర్థ్యం గణనీయంగా పెరిగింది. పునరుద్ధరణలో భాగంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు అనేక సౌకర్యాలు కల్పించారు. చెరువు చుట్టూ సుమారు 1.6 కిలోమీటర్ల పొడవైన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లల కోసం ప్రత్యేక ప్లే ఏరియా, ఆహ్లాదకరమైన ల్యాండ్‌స్కేపింగ్ వంటివి ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరగడంతో పాటు వర్షాకాలంలో వరద ముంపు సమస్యకు కూడా పరిష్కారం లభించనుంది. హైదరాబాద్‌లో 'హైడ్రా' తొలి దశలో చేపట్టిన చెరువుల పునరుద్ధరణ పనుల్లో తమ్మిడికుంట ఒకటి అని అధికారులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ఇదే వేదికపై తమ్మిడికుంట చెరువుతో పాటు రామాంతపూర్‌లోని పెద్ద చెరువు అభివృద్ధి పనుల వల్ల నిరాశ్రయులైన 34 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను సీఎం తన చేతుల మీదుగా అందజేయనున్నారు.

## అంతరిక్షంలో చైనా అద్భుతం.. విశ్వంలోనే అత్యంత శీతల ఉష్ణోగ్రతను సృష్టించిన డ్రాగన్ కంట్రీ!

ఢిల్లీ: అంతరిక్ష పరిశోధనల్లో చైనా మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. తమ తియాంగాంగ్ అంతరిక్ష కేంద్రంలో పనిచేస్తున్న చైనా శాస్త్రవేత్తలు, ఇప్పటివరకు ప్రపంచంలో ఎవరూ సాధించని అత్యంత శీతల ఉష్ణోగ్రతను సృష్టించి రికార్డు నెలకొల్పారు. ఈ ప్రయోగంలో 9.7 పికోకెల్విన్ల ఉష్ణోగ్రతను నమోదు చేసినట్లు వారు ప్రకటించారు. ఈ ఫలితాల వివరాలను ప్రతిష్ఠాత్మక 'సైన్స్' జర్నల్‌లో ప్రచురించారు. పెకింగ్ యూనివర్సిటీ, చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం ఈ అసాధారణ ప్రయోగాన్ని నిర్వహించింది. ఇందుకోసం వారు సుమారు 20,000 రుబీడియం-87 అణువులతో కూడిన బోస్-ఐన్‌స్టీన్ కండెన్సేట్‌ను ఉపయోగించారు. అంతరిక్ష కేంద్రంలోని మైక్రోగ్రావిటీ (సూక్ష్మ గురుత్వాకర్షణ) వాతావరణంలో ఈ అణువులను లేజర్ ట్రాప్‌లు, ఇతర శీతలీకరణ పద్ధతుల ద్వారా అత్యంత చల్లగా మార్చారు. అనంతరం ఆ అణువుల సమూహాన్ని ఏడు సెకన్ల పాటు పరిశీలించి, దాని విస్తరణ వేగాన్ని బట్టి ఉష్ణోగ్రతను లెక్కించారు. ఈ ఉష్ణోగ్రత 9.7 పికోకెల్విన్లు (0.0000000000097 కెల్విన్లు)గా తేలింది. ఈ ఉష్ణోగ్రత ఎంత తక్కువంటే, విశ్వం సగటు ఉష్ణోగ్రత అయిన 2.7 కెల్విన్లతో పోలిస్తే ఇది దాదాపు 280 బిలియన్ రెట్లు చల్లనిది. ఇంతకుముందు 2021లో జర్మనీలో ఫ్రీ-ఫాల్ ప్రయోగంలో 38 పికోకెల్విన్ల ఉష్ణోగ్రతను నమోదు చేయగా, ఇప్పుడు డ్రాగన్ కంట్రీ ఆ రికార్డును బద్దలుకొట్టింది. భూమిపై గురుత్వాకర్షణ కారణంగా ఇలాంటి ప్రయోగాలు చేయడం చాలా కష్టం. అణువులు వేగంగా కిందకు పడిపోవడంతో వాటిని ఎక్కువసేపు పరిశీలించడం సాధ్యం కాదు. కానీ, అంతరిక్షంలోని మైక్రోగ్రావిటీ వాతావరణం ఈ సమస్యను అధిగమించేందుకు వీలు కల్పించింది. అతి శీతల పదార్థాలను నియంత్రించడంలో తాము సాధించిన పురోగతికి ఈ ప్రయోగం నిదర్శనమని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ విజయం భవిష్యత్తులో మరింత కచ్చితమైన క్వాంటం సెన్సార్ల తయారీకి, అంతరిక్షంలో ప్రాథమిక భౌతిక శాస్త్ర అధ్యయనాలకు మార్గం సుగమం చేస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్షి



## జాతీయ హాకీ జట్టుకు ఎంపికైన నల్లగొండ పట్టణానికి చెందిన రావుల గణేష్ కు ఆర్థిక సాయం చేసిన గుత్తా అమిత్ రెడ్డి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** నల్గొండ పట్టణానికి చెందిన యువ హాకీ క్రీడాకారుడు రావుల గణేష్ జాతీయ హాకీ జట్టుకి తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక వ్యక్తి కి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పెద్ద మనస్సుతో అతనికి ప్రోత్సహకంగా రూ. 12000/- హాకీ బ్యాట్ కొరకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 20వ డివిజన్ కార్పొరేటర్ అల్లి సుభాష్, నల్గొండ జిల్లా హాకీ కోచ్ ఎవరు అలీ, పి. ఏ రాం ప్రసాద్, మాదగోని కృష్ణ, మాగంటి రాఘవ రావు, జక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకం...

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**ఖమ్మం, నవంబర్ - 11: లోకల్ గైడ్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడూతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఆజాద్ విద్యా రంగానికి చేసిన సేవలు, ఆయన ఆలోచనలు, పోరాట పటిమ ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆజాద్, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రిగా దేశ విద్యా వ్యవస్థకు బలమైన పునాదులు వేశారన్నారు. ఐఐటీ, ఐఐఎస్సీ, యూజీసీ, సాహిత్య అకాడమీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ఏర్పాటులో అబుల్ కలాం ఆజాద్ పాత్ర మరవరానిదని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు, సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆజాద్ అన్నారని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. రామ్మూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. పురందర్, జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని అబుల్ కలాం ఆజాద్‌కి నివాళులర్పించారు.

## రాంజీ గోండ్ నగర్ -- నవోదయ నగర్ జంట గ్రామాల్లో ఈశ్వరాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 11 :** ఉట్నూర్: మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాంజీ గోండ్ నగర్ -- నవోదయ నగర్ జంట గ్రామాల ప్రజల ఆరాధ్య దైవమైన ఈశ్వరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ గ్రామంలో ఆలయం ఎంతో అవసరమని, భక్తిశ్రద్ధలు మనిషిలో క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి గ్రామ ప్రజలంతా ఐక్యంగా సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, లక్కారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ మర్సుకొల తిరుపతి గారు, గ్రామ పెద్దలు సలాం దేవరావు, మర్సుకొల సురేందర్, భక్తు రాజన్న, అరికిళ్ల దుర్గయ్య, లింగన్న, డాక్టర్ గంగాధర్, హుస్సేన్ రావు, నాయక్ బాపురావు, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో అవుట్‌సోర్సింగ్ పోస్టుల నియామకం...

ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల వాయిదా... వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శంకర్

**ఖమ్మం, నవంబర్ - 11: లోకల్ గైడ్ :** ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో 60 అవుట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీకి సంబంధించి విడుదల చేసిన ప్రొవిజనల్ మెరిట్ జాబితా ప్రకటన తాత్కాలికంగా వాయిదా పడినట్లు కళాశాల ప్రిన్సిపాల్/అడిషనల్ డి.ఎం.ఈ. డా. టీ. శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత అక్టోబర్ 22న విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం 60 అవుట్‌సోర్సింగ్ పోస్టులకు గాను దరఖాస్తులను ఆహ్వానించగా, ఆశించిన దానికంటే అత్యధిక సంఖ్యలో దరఖాస్తులు అందాయని తెలిపారు. పెద్ద ఎత్తున వచ్చిన ఈ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ సుదీర్ఘంగా సాగుతుండటంతో నిర్దిష్ట సమయంలో ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేయడం సాధ్యపడలేదని ప్రిన్సిపాల్ వివరించారు. వీలైనంత త్వరగా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి, ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల చేసే కొత్త తేదీ వివరాలను ప్రభుత్వ వైద్య కళాశాల అధికారిక వెబ్‌సైట్, ఖమ్మం జిల్లా అధికారిక వెబ్‌సైట్, కళాశాల నోటీసు బోర్డు నందు త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. కావున అభ్యర్థులందరూ ఈ విషయాన్ని గమనించగలరని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు...

జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి

**ఖమ్మం, నవంబర్ -11: లోకల్ గైడ్ :** ఉమ్మడి ఖమ్మం జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈ నెల 13 (శుక్రవారం) నాడు ఖమ్మంలోని టిటిడిసి(హవేలీ రెస్ట్రెంట్ ఎదురుగా) లో ప్రత్యేక జాబ్ మేళా నిర్వహించబడుతున్నట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి యన్.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో పలు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు అన్నారు. అపోలో ఫార్మసీ (హైదరాబాద్) లో ఖమ్మం లొకేషన్ కొరకు ణ/దీ/వీ-ఫార్మసీ పూర్తి చేసిన 18 నుండి 30 సంవత్సరాల వయసు గల అభ్యర్థులకు 10 ఫార్మసిస్ట్ పోస్టులు (నెలకు రూ. 12,500 నుండి 25,000/- వేతనం), అలాగే హైదరాబాద్ లొకేషన్ కొరకు 10వ తర్గ, ఇంటర్ లేదా ఏదైనా డిగ్రీ అర్హత కలిగిన వారికి 15 ఫార్మసిస్ట్ అసిస్టెంట్ పోస్టులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అదేవిధంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ మెట్లైఫ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ నందు మేనేజర్, చీఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్, లైఫ్ పోర్ట్‌ఫోలియో మేనేజర్ విభాగాల్లో మొత్తం 40 ఖాళీలను భర్తీ చేయనున్నారని తెలిపారు. ఈ పోస్టులకు ఇంటర్, ఏదైనా డిగ్రీ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, 25 నుండి 65 సంవత్సరాల వయసు కలిగిన వారు అర్హులని, ఎంపికైన వారికి ఏడాదికి రూ. 1.5 లక్షల నుండి 3.6 లక్షల వరకు వేతనంతో పాటు ఇన్సెంటివ్‌లు ఉంటాయని అన్నారు. అర్హత, ఆసక్తి గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో ఈ నెల 13 (శుక్రవారం) నాడు ఉదయాన్నే నిర్వహించే జాబ్ మేళాకు హాజరు కావాల్సిందిగా అన్నారు. ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు 7207917714, 7036862017 ఫోన్ నంబర్లలో సంప్రదించగలరని జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హెచ్ఎంటీ విశ్రాంత ఉద్యోగుల ధర్నాకు ఎమ్మెల్యే కూన వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మద్దతు

ఎనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

45 మంది విశ్రాంత ఉద్యోగులు మృతి చెందడం బాధాకరం..

కేంద్ర ప్రభుత్వం స్పందించాలి







**కుత్బుల్లాపూర్ నవంబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** హెచ్ఎంటీ మెషిన్ టూల్స్ లిమిటెడ్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు 2018 నుంచి పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ తదితర బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ విశ్రాంత ఉద్యోగుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాకు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కూన వివేకానంద గౌడ్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు ధర్నాలో పాల్గొని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 30 ఏళ్లకు పైగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థకు సేవలందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు ఎనిమిదేళ్లుగా అందకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ జీవితకాలంలో కష్టపడి సంపాదించుకున్న సొమ్ము కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు.హెచ్ఎంటీకి చెందిన ఆరు యూనిట్లలో సుమారు 650 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందగా, వారికి రావాల్సిన బకాయిలు ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయని ఫోరం ప్రతినిధులు వివరించారు. ఆర్థిక ప్రయోజనాలు అందకపోవడంతో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, సుమారు 45 మంది విశ్రాంత ఉద్యోగులు తమ బకాయిలు అందకుండానే మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికేపలుమార్లుయాజమాన్యాన్ని, కేంద్ర మంత్రులను సంప్రదించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మరోసారి ధర్నా చేపట్టాల్సి వచ్చిందని ఫోరం సభ్యులు తెలిపారు. గతంలో 2023 జూలై 19న కూడా హెచ్ఎంటీ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు గుర్తుచేశారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని హెచ్ఎంటీ యాజమాన్యానికి తగిన ఆదేశాలు జారీ చేసి, విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విశ్రాంత ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి అవసరమైన సహకారం అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల ఫోరం ముఖ్య సలహాదారు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వి.వి. లక్ష్మీనారాయణ, సలహాదారు ఎ. కుమారస్వామి, ప్రధాన సమన్వయకర్త బి.ఎన్. మధుకృష్ణారావు, వివిధ యూనిట్ల కో-ఆర్డినేటర్లు, గుపల్లి అశోక్ విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**ఖమ్మం: లోకల్ గైడ్ :** స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి (జాతీయ విద్యా దినోత్సవం) వేడుకలను బుధవారం ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆజాద్ చేసిన త్యాగాలను, మత సామరస్యం కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఆధునిక భారత విద్యా వ్యవస్థకు ఆయన వేసిన పునాదులు నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. యువత మరియు విద్యార్థులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని, ప్రజా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యాలయ సిబ్బంది, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో పాఠకులు పాల్గొని మహనీయుడికి నివాళులర్పించారు.

## గీతంలో రఫ్ సెట్ సిద్ధాంతంపై కార్యశాల


ఏఐ, డేటా సైన్స్‌లో అనిశ్చితి సమస్యల పరిష్కారానికి నూతన విధానాలు





**పఠాన్ చేరు, నవంబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి బి ఎన్ చంద్ర) :** వేగంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధస్సు (ఏఐ), డేటా సైన్స్ రంగాల్లో అనిశ్చితిని పరిష్కరించడంతో పాటు డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకునే విధానాలపై గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ (జీఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఒకరోజు కార్యశాల నిర్వహించారు. రఫ్ సెట్ సిద్ధాంత వ్యవస్థాపకుడు ప్రముఖ గణిత, కంప్యూటర్ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జిడ్జిస్లావ్ పావ్లాక్ (1926-2006) జన్మ శతాబ్ది సందర్భంగా గణిత, గణాంక శాస్త్ర విభాగం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. "పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానంపై నిపుణుల సూచనలు" ఈ కార్యశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్సెస్ మాజీ సీనియర్ ప్రొఫెసర్ సి.ఆర్. రావు, అదే విభాగానికి చెందిన ప్రొఫెసర్ సల్మాన్ అబ్దుల్ మోయిజ్, హైదరాబాద్ ఎంజీఐటీ సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.వి.రజనీకాంత్ పాల్గొని రఫ్ సెట్ సిద్ధాంతం ప్రాముఖ్యత, అనువర్తనాలు, పరిశోధన అవకాశాలపై వివరించారు. సాంకేతిక సమావేశాలలో అట్రిబ్యూట్ రిడక్షన్, ఫీచర్ సెలక్షన్, రూల్ ఇండక్షన్, గ్రాన్యులర్ కంప్యూటింగ్, నాలెడ్జ్ డిస్కవరీ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ వంటి అంశాలను చర్చించారు. ఏఐ, తెలివైన నిర్ణయాలు తీసుకోవడంలో రఫ్ సెట్ ఆధారిత విధానాల ఉపయోగాలను నిపుణులు వివరించారు. వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు, పీజీ విద్యార్థులు పాల్గొని నిపుణులతో తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అంతర్‌విభాగ పరిశోధనలు, సాంకేతిక సహకారానికి ఈ కార్యశాల వేదికగా నిలిచింది. కార్యక్రమ ప్రారంభోత్సవానికి జీఎస్ఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా అధ్యక్షత వహించగా, గణిత, గణాంక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జాదవ్ గణేష్ నిర్వహించారు. డాక్టర్ డి.మల్లికార్జున రెడ్డి, డాక్టర్ నాయర్ రమ్య రవీంద్రన్ సమన్వయం చేశారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (లోకల్ గైడ్) :** విద్యా రంగానికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు చిరస్మరణీయం అని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, కుల సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన జడ్జికి ఘనంగా వీడ్కోలు



**నారాయణపేట నవంబర్ 11:** నారాయణపేట కోర్టు లో పనిచేసి మక్తల్ కోర్టుకు బదిలీ అయిన జడ్జి అవినా ష్ ను బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలోన్యాయవాదులు ఘనంగా వీడ్కోలు పలికారు.బుధవారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసి న వీడ్కోలు సమావేశంలో న్యాయవాదులు జడ్జి అవి నాష్ ను శాలువాలు, బోకె లు,మేమెంటెలతో సన్మా నం చేశారు.ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు నాగు రావు నామాజీ,డి.వెంకట్ రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ,కార్యదర్శి చెన్నా రెడ్డి,మక్తల్ బార్ అసోసియే షన్ అధ్యక్షుడు డి.తిమ్మ న్న,న్యాయవాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను.



**నారాయణపేట నవంబర్ 11:** మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విద్యారంగ అభి వృద్ధికి తమవంతు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను పిలు పునిచ్చారు.బుధవారం భారత తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పుర స్కరించుకుని జిల్లా మైనా రిటీల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్‌తో కలిసి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గానివాళులర్పించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుడిగా, దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశానికి విశిష్ట సేవలందించారని కొనియాడారు. దేశంలో విద్యావ్యవస్థబలోపేతానికి, విద్యావకాశాల విస్తరణకు ఆయన చేసిన కృషి చిరస్మ రణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే వ్యక్తి వికా సం, సమాజ అభివృద్ధి, దేశ ప్రగతి సాధ్యమవుతాయని అన్నారు.జాతీయసమైక్యత, మతసామరస్యం, సమానత్వం వంటి ఉన్నత విలువల కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపా రు. ముఖ్యంగా ప్రతి ఒక్క రికీ నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలన్న ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకెళ్లాలని, విద్య ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ విద్యా రంగ అభివృద్ధికి ప్రతి ఒక్క రూ భాగస్వాములు కావాల ని ఆయనవిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి ఎం.ఏ. రషీద్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్, వివిధ శాఖల అధికారులు, మైనార్టీ సంక్షే మ శాఖ సిబ్బంది రషీద్, షమీమ్,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమానికి ప్రభు త్వం ప్రత్యేక ప్రాధాన్యత


15 రోజులకు ఒకసారి సీనియర్ సిటిజన్ల కేసు ల విచారణ చేపట్టాలి.

డే కేర్ సెంటర్ ను సంద ర్శించిన జిల్లా కలెక్టర్.



**నారాయణపేట నవంబర్ 11 :** నారాయణపేట పట్ట ణంలోని పాత ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగ ణంలో నిర్వహిస్తున్న ప్రణా మ్ డే కేర్ సెంటర్‌ను బుధ వారం జిల్లా కలెక్టర్ ప్రియాం క సందర్శించారు. సెంటర్ లో వృద్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన వసతు లు, ఆరోగ్య సంరక్షణ, వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డే కేర్ సెంటర్‌లోని వృద్ధులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న భోజన సదుపాయాలు, వైద్య సేవ లు, ఇతర సౌకర్యాల గురిం చి అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, వారి ఆరోగ్య సంరక్షణతో పాటు సంక్షేమానికి అవస రమైన చర్యలు తీసుకోవా లని సంబంధిత అధికారు లకు సూచించారు. అనంతరం తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల పోషణ సంక్షేమ చట్టం కింద నమో దైన పెండింగ్ కేసుల వివ రాలను అధికారులతో సమీక్షించారు. సీనియర్ సిటిజన్లకు న్యాయపరమైన సేవలు మరింత చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలకు సత్వర పరి ష్కారం లభించేలా ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రణామ్ డే కేర్ సెంటర్‌లోనే సీనియ ర్ సిటిజన్ల కేసులపై విచా రణ నిర్వహించాలని రెవె న్యూ డివిజనల్ అధికారి ని ఆదేశించారు.వృద్ధులు తమ హక్కులను పరిరక్షిం చుకునేలా, చట్టపరంగా వారికి కల్పించిన సౌకర్యా లు, సేవలు అందేలా అధి కారులు ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని కలెక్టర్ సూచించా రు. వృద్ధుల పట్ల గౌరవభా వంతో వ్యవహరిస్తూ, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమా నికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సమర్థ వంతంగా అమలు చేయా లని స్పష్టం చేశారు.వృద్ధుల సంక్షేమం, హక్కుల పరిర క్షణ వారికి సకాలంలో న్యాయం అందించడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో భాగమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే డే కేర్ సెంటర్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పా టు చేసి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, కంటి చూపు సమస్య తో ఇబ్బంది పడుతున్న వృద్ధులను హైదరాబాద్ లోని సరోజినిదేవి కంటి ఆస్పత్రికి తరలించి కంటి ఆపరేషన్ చేయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ కు సూచించారు. అనంతరం పక్కనే ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ అందు తున్న వైద్య సేవల గురించి సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్, డే కేర్ సెంటర్ పర్యవేక్షకు డు సాయి, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



**నారాయణపేట నవంబర్ 11 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా బుధవారం నాటికి 133 వరోజులకు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లయన్ భించందర్ గౌడ్,లయన్ చందు మెదక్ స్పాన్సర్ చేశారు.అన్నదాన కార్యక్రమంసత్యనారాయణస్వామి చౌరస్తాలో నిర్వ హించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి



## అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



**నారాయణపేట నవంబర్ 11:** మాగనూరు మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి 18 వరకు జరిగే అఖిల భారత రైతు సంఘం జాతీయ 36వ మహాసభల ను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు బుధవారం వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పుంజనూరు ఆంజనేయులు సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఏఐకేఎస్, మన రాష్ట్రంలో రైతు సంఘం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నప్రజా ,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ సమరశీల పోరాటాలను నిర్వహిస్తు న్నదన్నారు. సుదీర్ఘ పోరా టాల చరిత్ర కలిగిన ఏఐకే ఎస్ 36వ అఖిలభారత రైతు మహాసభలు తెలంగా ణ రాష్ట్రంలోని రైతాంగ సాయుధ పోరాటాలకు నాయకత్వం వహించిన ఉద్యమాల పురిటి గడ్డ నల్లగొండలో నవంబర్ 15 నుండి 18 వరకు జరగబో తున్నాయనితెలిపారు.మహాసభల ప్రారంభం రోజు నవంబర్ 15న లక్షలాది మందితో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు ఈ మహాసభలను విజ యవంతం కావడానికి ఉద్యోగులు కార్మిక వర్గం రైతులు భాగస్వామ్యం కావాలని పిలుపునివ్వడం జరిగింది. కేంద్రంలోని బిజె పి ప్రభుత్వం అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల వల్ల దేశంలోని రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారు పండించిన పంటకు కనీస మద్దతు ధర లభించకపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజల ను ఆదుకుంటామని ప్రకట నలు చేస్తున్న ప్రభుత్వాలు క్షేత్రస్థాయిలో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకా రం మద్దతు ధరను అమలు చేయడం లేదు, ఎల్ నినో ప్రభావంతో తీవ్రంగా నష్టపో యిన వాణిజ్య పంటలకు ఎకరానికి 50వేల రూపాయ లు ,ఆహార పంటలకు 300 00 రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తు న్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో డివైఫ్ఐ నాయకులు పుంజనూరు బాలరాజ్ ,రైతు సంఘం నాయకులు సగరశీ ఆంజనేయులు సిఐటియు నాయకులు బ్యాగరి నర్సింలు కుమ్మరి మారెప్ప మంగలి సూర్య ప్రకాష్ లంగటి హనుమంతు పాటి మీది మారెప్ప హరిజన వులిగప్ప తిప్పయ్య అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి భక్తుడి ఇంట్లో పడమ టి ఆంజన్న విగ్రహం కొలు వుదీరాలి

### జనసేన ఇంచార్జి మణికంఠ గౌడ్



**నారాయణపేట నవంబర్ 11:** మక్తల్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ పడమటి ఆంజనే య స్వామివారి పట్ల భక్తు లకున్న భక్తి విశ్వాసాలను మరింతగా చాటుకునేందు కు స్వామివారి చిన్న, పెద్ద విగ్రహాలను తయారుచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ కలాల్ విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం స్వామివారి జ్ఞాప కార్థం బహుమతులుగా ఇవ్వడానికి, ఇళ్లలో పూజల కోసం ఫోటో ఫ్రేమ్‌లను ఎక్కువగా ఉపయోగిస్తు న్నారని తెలిపారు. వాటికి బదులుగా పడమటి ఆంజ నేయ స్వామివారి అంద మైన విగ్రహాలను వివిధ పరిమాణాల్లో తయారుచేస్తే భక్తులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని పేర్కొ న్నారు.ఈ విగ్రహాల తయా రీలో స్వర్ణకారులు, శిల్పు లు, దాతలు, భక్తులు ముందుకు రావాలని కోరా రు. ప్రభుత్వ అధికారులు కూడా అవసరమైన సహకా రం అందించి, తక్కువ ఖర్చుతో ప్రతి భక్తుడు స్వామివారి విగ్రహాన్ని ఇంట్లో ప్రతిష్ఠించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా ఈ ఏడాది జరిగే జాతర నాటికే విగ్రహాల తయారీ పూర్తి చేసి భక్తులకు అందుబా టులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. పడమటి ఆంజనేయ స్వామివారి దివ్యరూపం ప్రతి ఇంట్లో కొలువుదీరి, ప్రతి భక్తుడిపై స్వామివారి ఆశీస్సులు ఉండాలని డాక్టర్ మణికంఠ గౌడ్ కలాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కారేపల్లి అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష.. పనుల వేగవంతానికి అధికారుల దిశానిర్దేశం

### ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా సమన్వయంతో పనిచేయాలి -- మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల



**కారేపల్లి(సింగరేణి ), నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్ ) :** ఖమ్మం జిల్లా కారేపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి ఆలేటి ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బానోతు పద్మతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ఇప్పటివరకు సాధించిన ప్రగతిపై శాఖల వారీగా సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను సమావేశంలో వివరించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులపై చర్చించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సమావేశంలో సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి శాఖ పనిచేయాలని పేర్కొన్నారు.

## ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయం.

### భక్తుల సౌకర్యార్థం భోజనశాలను ఏర్పాటు చేయడం సంతోషకరం.

### ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సామరస్యం ,ఐక్యతను పెంపొందిస్తాయి.

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** దేవరకొండ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భోజనశాలను చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం భోజనశాలను ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సామరస్యం, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్న ఆలయ నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు.

# స్కిల్ డెవలప్మెంట్ తోనే ఉజ్వల భవిష్యత్తు.


### మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే న్యాక్ లక్ష్యం.

### నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

### న్యాక్ లో శిక్షణ ప్రయోగశాలలు ప్రారంభించిన మేయర్

### స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.

### న్యాక్ డీజీ ఎం.శ్రీనివాస్ రెడ్డి.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** యువత నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి పొందాలని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు .బుధవారం నల్లగొండలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ కేంద్రంలో హైదరాబాద్ న్యాక్ డీజీ ఎం.శ్రీనివాస్ రెడ్డితో కలిసి శిక్షణ ప్రయోగశాలలను ప్రారంభించారు .అనంతరం జరిగిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ తోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. నేటి ప్రపంచంలో విద్యతోపాటు నైపుణ్య అభివృద్ధి కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. యువత న్యాక్ కేంద్రంలో అందించే వివిధ ఉపాధి ఆధారిత కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కేవలం ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పడటంతో పాటు ఆర్థిక స్వాలంబన సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలు కూడా వివిధ వృత్తి విద్యా కోర్సులను శిక్షణ పొందుతూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. నైపుణ్య శిక్షణ పొందిన మహిళలు, యువత తమ ప్రతిభతో మంచి భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం ఉందన్నారు. శిక్షణ ప్రయోగశాల ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం పెంపొందుతుందని,వృత్తి నైపుణ్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా న్యాక్ పనిచేస్తుందన్నారు.రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా నల్లగొండలో రూ.20 కోట్లతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నాక్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మహిళలు, యువత దీనిని సద్వినియోగం చేసుకొని వృత్తి నైపుణ్యాన్ని, ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు .హైదరాబాద్ న్యాక్ డైరెక్టర్ జనరల్ ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు నాక్ ద్వారా 5.52 లక్షల మందికి పైగా నైపుణ్య శిక్షణ అందించడం జరిగిందన్నారు. నిర్మాణ రంగానికి సంబంధించి వివిధ ట్రేడ్ కోర్సులతో పాటు ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఫినిషింగ్ స్కూల్, మ్యాప్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా కోర్సులను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. నల్లగొండలో న్యాక్ సొంత కార్పస్ ఫండ్ నుంచి రూ. 20 కోట్ల వ్యయంతో నాలుగు అంతస్తుల భవనాన్ని నిర్మించిందని పేర్కొన్నారు.ఈ కేంద్రంలో ఆరు ఆధునిక తరగతి గదులు, ఆరు అధునాతన శిక్షణ ప్రయోగశాలను, ఒకేసారి 250 మందికి శిక్షణ అందించే ఆ వ ం ఢ్య ం ఉందన్నారు.నల్లగొండలో ఈ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంతో చొరవ చూపారని, ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడానికి మంత్రి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. జనవరి 2026 నుంచి ఇప్పటివరకు నల్గొండ కేంద్రం ద్వారా 1,118 మందికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఈ కేంద్రం కేవలం శిక్షణ సంస్థ మాత్రమే కాదని నిరుద్యోగ యువతకు ఉపాధి ,స్వయం ఉపాధి మరియు ఆర్థిక స్వాలంబన కల్పించే ఒక గొప్ప వేదికని తెలిపారు. రాష్ట్రంలోనే ఈ కేంద్రాన్ని ఒక ఆదర్శవంతమైన నైపుణ్య అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు న్యాక్ కట్టుబడి ఉందన్నారు.జిల్లాలోని నిరుద్యోగ యువత, మహిళలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .అనంతరం వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు,యువతకు మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో నాక్ డైరెక్టర్ ఎం.రాజిరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం.ఏ.హఫీజ్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటీ మేయర్ మహమ్మద్ అజ్మత్ అలీ అమేర్, కార్పొరేటర్ మహమ్మద్ ఇబ్రాహీం,వివిధ కంపెనీల ప్రతినిధులు బూరుగు సుభాష్, ప్రశాంత్ శెట్టి, డాక్టర్ వైష్ణవ అలీ, ఇమ్మానుయేల్, వినయ్ వంజర, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, న్యాక్ సిబ్బంది చింతమల రమేష్, మేడి సురేష్, ఏసమల్ల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర,మత్స్యకార సంఘ పితామహులు

### సందిని బాలయ్య సేవలు మరువలేనివి

### సంఘం జిల్లా అధ్యక్షులు మోసం అంజయ్య






**కరీంనగర్ నవంబర్ 11 లోకల్ గైడ్ ప్రతినిధి :** గంగపుత్ర జాతి కోసం ఆహర్నిషలు కృషిచేసిన గంగపుత్ర పితామహులు మత్స్యకార మహాత్మా అయిన సందిని బాలయ్య సేవలు ఎంతో అభినందనీయమని ఆసంఘం జిల్లా అధ్యక్షులు మోసం అంజయ్య కొనియాడారు. గంగపుత్ర పితామహులు మత్స్యకార మహాత్మా అయిన సందిని బాలయ్య 115 జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా గంగపుత్ర బాలుర వసతి గృహంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రానున్న కాలంలో గంగపుత్రులు మరింత అభివృద్ధి చేందేందుకు సంఘటితం కావాలని ఆయన కోరారు. మాజీ మేయర్ డి. శంకర్ మాట్లాడుతూ గంగపుత్రుల తమ సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలన్నారు. గంగపుత్ర సంఘం పితామహుడు సందిని బాలయ్య చేసిన కృషి ఎనలేనివని కొనియాడారు. సంఘం నేత చేతి ధర్మయ్య మాటైలాడుతూ గంగపుత్రుల సంక్షేమం కోసం ఎంతగానో శ్రమించాడన్నారు. గంగపుత్ర సంఘం నగర అధ్యక్షులు జితేందర్ మాట్లాడుతూ గంగపుత్రుల సమస్యల సాధన కోసం సంఘం వ్యవస్థాపకుడు సందిని బాలయ్యతో పాటు తమ తాతగారు గంగరామ్, కొంమంది పెద్దలు కలిసి సంఘం ఏర్పాటుకు తనవంతు సహాయసహకారాలను అందించాడన్నారు. కార్యక్రమంలో గడప నరసింహస్వామి , పద్మ కనకరాజు, సెక్రటరీ,రాసుకట్ల అమరేందర్, సెక్రటరీ రాంపూర్,నాగుల అరుణ,పూస రాణి, దొలి వెంకటస్వామి, నాగుల నరేందర్,,పెద్దపల్లి లక్ష్మీనారాయణ, దేశ పండు, మదెర్ల రాకేష్, పెద్దపల్లి రవి,నాగుల రాజారాం, పద్మ కనకయ్య కొత్తపల్లి, సేర్య మల్లికార్జున్ లు పాల్గన్నారు. పెద్దపల్లి నరేందర్, షేర్ప లక్ష్మీనారాయణ, పెద్దపెల్లి, పద్మ కనకరాజు, మాకు సంజీవ్ మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు, వివిధ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించాలి జిల్లా కలెక్టర్: అనురాగ్ జయంతి

### సాంకేతిక విద్యపై అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచన



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిది ఆలేరు నవంబర్ 11 ( లోకల్ గైడ్) :** బుధవారం ఆలేరు లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు)ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పాఠశాలలో చిత్ర పటా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ... పాఠశాలలోని వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు, విద్యార్థినుల వసతి గదులను పరిశీలించి, విద్యార్థినులకు అందిస్తున్న భోజనం, వసతి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులతో మాట్లాడి విద్యా బోధన, పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థినులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి.. వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. సబ్జెక్టుల్లో ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ప్రోత్సహించారు.అనంతరం ఉన్నత విద్యతో పాటు ఐటీఐ, పాలిటెక్నిక్ తదితర సాంకేతిక విద్యా కోర్సులు, వివిధ పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ విద్యార్థినులకు సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం ఆలేరు మండలంలోని బహద్దూర్ పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాలలో ఉన్న చిన్న పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఆహారం మంచిగా అందిస్తున్నారా, గుడ్డు పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే చదువు పై పిల్లలను చిన్న చిన్న ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జయమ్మ, జిల్లా విద్యా శాఖ అధికారి భిక్షపతి, ఎమ్మార్వో ఆంజనేయులు,మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

## దురిశేడు గ్రామంలో ఘనంగా గణేష్ బాల భక్త భజన మండలి నాలుగో వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్ నవంబర్ 11 లోకల్ గైడ్ ప్రతినిధి :** కరీంనగర్ మండలం దురుచేడు గ్రామంలోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో గణేష్ బాల భక్త భజన మండలి నాలుగో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం సాయంత్రం 7 గంటలకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి, హనుమాన్ సేవా సమితి గురుస్వామి భోగ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించి వారి ప్రతిభను అభినందించారు. భజన పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి చిన్నారికి తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... చిన్నారుల్లో చిన్న వయస్సు నుంచే ఆధ్యాత్మిక భావాలు, భక్తి, సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించడం ఎంతో అభినందనీయమన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తూ గ్రామ ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తున్న గణేష్ బాల భక్త భజన మండలి నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని, క్రమశిక్షణను, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.హనుమాన్ సేవా సమితి గురుస్వామి భోగ శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం కార్యక్రమ నిర్వాహకులు రాపెల్లి లింగమూర్తి మరియు ఆలయ కమిటీ సభ్యులను తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ వేడుకల్లో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్నారులను అభినందించారు.చిన్నారుల్లో భక్తి భావం... యువతలో సంస్కృతి... సమాజంలో సేవా స్ఫూర్తి... ఇదే తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ లక్ష్యం. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి, బోగ శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, పైడ శ్రీనివాస్, రాపెల్లి లింగమూర్తి, వనమాల చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

### విద్యతోనే సమాజ మార్పు, సమానత్వం సాధ్యం

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, సునీత రెడ్డి



**సైబరాబాద్, నవంబర్ 11(లోకల్ గైడ్ ప్రతినిధి బి ఎన్ చంద్ర):** శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతరత్న డాక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప జాతీయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి, దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం, విద్యాభివృద్ధి, సామాజిక మార్పు, జాతీయ సమైక్యత కోసం తన జీవితాంతం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. విద్య అనేది కేవలం వ్యక్తిగత అభివృద్ధికి మాత్రమే పరిమితం కాకుండా సమాజ మార్పునకు, సమానత్వ సాధనకు, సామాజిక సామరస్యానికి మార్గంగా ఉండాలని మౌలానా ఆజాద్ విశ్వసించారని తెలిపారు. విద్య ద్వారానే దేశానికి బలమైన పునాది ఏర్పడుతుందని ఆయన నమ్మారని గుర్తుచేశారు. విద్యారంగంలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు, చూపించిన దార్శనికత నేటి సమాజానికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలని, సమాజ అభివృద్ధి, విద్యాభివృద్ధి, మతసామరస్యం, దేశ సమైక్యత కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి మండల అధ్యక్షురాలు కొండవీటి సునీత ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కె.ప్రభాకర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, అయాజ్ ఖాన్, నగేష్ నాయక్, శేఖర్ రెడ్డి, మధు, నర్సింగ్ రావు, సంజీవ రెడ్డి, చంద్రమౌళి, గఫూర్, అనిత, పార్వతి, శాంత, జయ, నాజియా, తదితరులు, పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్ల రెండ్డి



# కొందుర్గు మండల పరిషత్ సూపర్డెంట్, గణపతి సర్ కి ఘనంగా వీడ్కోలు..

ప్రభుత్వ ఉద్యోగుల సేవలు ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతాయి

ఉద్యోగుల బదిలీలు సర్వ సాధారణం వారి సేవలు మరువలేనివి..

ఆర్ఎస్ పార్టీ కొందుర్గ్ మండల అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి..



**లోకల్ గైడ్ న్యూస్ 11 కొందుర్గ్ :** కొందుర్గు మండల పరిషత్ కార్యాలయంలో సూపర్డెంట్ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్న గణపతి సార్ బదిలీపై హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ కేంద్ర బీసీవెల్ఫేర్ కార్యాలయానికి వెళ్తున్న సందర్భంలో బుధవారం స్థానిక యం పి డి ఓ కార్యాలయం లో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గణపతి సర్ కు శాలువ పూలమాలలతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిమాట్లాడుతూ గత మూడు సంవత్సరాలకు పైగా కొందుర్గు మండల పరిషత్ కార్యాలయంలో తన బాధ్యతలను చక్కటి నిర్వహించి.అన్ని రాజకీయ పార్టీల నాయకులతో,ప్రస్తుత ప్రజా ప్రతి నిధులతో కలుపుకొని పోయి మండల అబివృద్ధి కార్యక్రమాలకు మీరు చేసిన సేవలు ఎన్నటికి మాత్రం మరువలేనివి ఉద్యోగ్య రీత్యా మీరు ఎక్కడ ఉన్నా ఆయువు ఆరోగ్యాలతో బాగుండాలని ,మరింత ఉన్నత స్థాయిలో స్థిర పడాలని గణపతి సర్ సేవలను వారు కొనియాడారు ఈకార్యక్రమంలోబి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి,,మాజి సర్పంచ్.,విశ్వ నాథ్ పూర్,,ఉత్తరాసు పల్లి వెంకట్ రెడ్డి ,వెంకిరాళ వెంకటేష్, గంగన్నగూడ సర్పంచ్ విక్రం రెడ్డి, విశ్వనాథ్పూర్ గ్రామ సర్పంచ్ సుండు శ్రీలత రాములు,శేఖర్, పాల్గొన్నారు..

# పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డికి ఘన స్వాగతం



**నారాయణపేట నవంబర్ 11 :** రెండో శిశువుకు అమ్మ గా కావడంతో గత కొన్ని నెలలుగా ప్రజా సేవకు దూరమైన నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి తిరిగి ప్రజాసేవకు అంకితం కావడానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘన స్వాగతం పలికారు.భగవత్ సంక ల్పంతో పండంటి రెండవ సంతానాన్ని ప్రసాదించి, అమ్మగా మారి తిరిగి మన మధ్యకు వచ్చిన ఎమ్మెల్యే పర్ణికమ్మకు ప్రేమతో స్వాగ తం పలుకుతూ శాలువల తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్ ,యువజన నాయకుడు కురువ మనోజ్, బండి ఆనంద్, జ రంగ్ రాము, షీలా హర్షవ ర్ధన్ రెడ్డి ,శివన్న సైన్యం సభ్యులు పాల్గొన్నారు.

# 5జీ, డ్రోన్ సాంకేతికతలపై అవగాహన

నిపుణులతో మూడు రోజుల హైబ్రిడ్ కార్యశాల నిర్వహించిన..గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం



**పఠాన్ చేరు, నవంబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి బి ఎన్ చంద్ర) :** అధునాతన సాంకేతికతలైన 5జీ కమ్యూనికేషన్, డ్రోన్ టెక్నాలజీలపై అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులకు అవగాహన కల్పించేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మూడు రోజుల హైబ్రిడ్ కార్యశాలను నవంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించింది. స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లోని సీఎస్ఈ, ఏఐ అండ్ డీఎస్ విభాగాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాయి. ఈ కార్యశాలలో 5జీ ఆర్కిటెక్చర్, డ్రోన్ భాగాలు, యూఏవీ వ్యవస్థలు, కమ్యూనికేషన్ టెక్నాలజీలు, కృత్రిమ మేధస్సు (ఏఐ), ఎడ్జ్ కంప్యూటింగ్, ఆబ్జెక్ట్ డిటెక్షన్, అటానమస్ నావిగేషన్, మిషన్ ప్లానింగ్ వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. సాంకేతిక ప్రదర్శనలు, ప్రాక్టికల్ శిక్షణ ద్వారా పాల్గొన్నవారికి ఆచరణాత్మక అనుభవాన్ని అందించారు. స్మార్ట్ వ్యవసాయం, స్మార్ట్ నగరాలు, విపత్తు నిర్వహణలో డ్రోన్ సాంకేతికత వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీడీఎం కర్నూలుకు చెందిన డాక్టర్ ఎం.రవి కుమార్, డాక్టర్ పి. కిషోర్, డాక్టర్ కె.కృష్ణ నాయక్, ఐఐటీ ఖరగ్‌పూర్‌కు చెందిన డాక్టర్ కె.జగదీష్, అహ్మదాబాద్ ఐఐటీఆర్ఏఎం నుంచి డాక్టర్ అజిత్ కుమార్, బెంగళూరులోని ఐఐఎస్సీ ఆర్ట్ పార్క్ లీడ్ కన్సల్టెంట్ డాక్టర్ రవిరాజ్ సక్సేనా, చండీగఢ్ పీఈసీ డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సిమ్రన్ జీత్ సింగ్, గీతం విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ ఎన్.వి.ఆర్.స్వరూప్ కుమార్, డాక్టర్ కె. వెంకటేశ్వరరావు పాల్గొని తమ నైపుణ్యాలను పంచుకున్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యశాలలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. 5జీ, డ్రోన్ టెక్నాలజీలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు పరిశోధనలు, నూతన ఆవిష్కరణలు, భవిష్యత్తు ఉపాధి అవకాశాలపై అవగాహన పొందారు. ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన గీతం యాజమాన్యానికి పాల్గొన్నవారు కృతజ్ఞతలు తెలిపారు.

# 15న బహిరంగ సభను జయప్రదం చేయండి.

ప్రచార జాతాలు ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** అఖిలభారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 15న ఎన్జీ కాలేజీ గ్రౌండ్లో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు .బుధవారం నల్గొండ నియోజకవర్గ పరిధిలోని నల్గొండ టౌన్ మండలం తిప్పర్తి కనగల్లు మాడుగుల పెళ్లి మండలాల ప్రచార జీపు జాతాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట పోరుగడ్డ నల్లగొండ నగరంలో 36వ ఏఐకెఎస్ జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా 15న బహిరంగ సభ లక్ష మందితో నిర్వహించాలని విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు 14 నుండి 16 వరకు పెదగడియారం సెంటర్లో వ్యవసాయ యంత్రాల ప్రదర్శన అగ్రి షో ఆటపాట కళాకారుల పోరాట కార్యక్రమాలు 16 నుండి 18 వరకు ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై సంఘటితమైన పోరాటాలు చేయడానికి ఈ మహాసభలలో కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు రైతు రక్షణ కోసం నలగొండ వేదిక కానున్న నేపథ్యంలో రైతులు కార్మికులు యువకులు మహిళలు 15 జరిగే బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హశం, ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ ,రైతు సంఘం నాయకులు నలపరాజు సైదులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి,సర్దార్ అలీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మన్నెం బిక్షం, కెవిపిఎస్ జిల్లా సహాయ ఉపాధ్యక్షులు గాదె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ జిల్లా అధికారిగా రాజీనామా

పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలోకి యర్కల శ్రీనివాస్ గౌడ్!

అటవీ శాఖ ఉద్యోగం నుంచి ప్రజా జీవితంలోకి అడుగులు..




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** జిల్లా అటవీ శాఖ అధికారిగా పనిచేస్తున్న ఎరుకల శ్రీనివాస్ గౌడ్ తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు బుధవారం జిల్లా కేంద్రంలో ఆయన తన క్యాంపు కార్యాలయం ప్రారంభించి మీడియాతో మాట్లాడారు. తాను మొదట ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎనిమిది సంవత్సరాలు పనిచేసిన అనంతరం జిల్లా అటవీ శాఖలో 20 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేస్తూ ప్రస్తుతం జిల్లా అటవీశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఉద్యోగ ఉపాధ్యాయ నిరుద్యోగ పెన్షనర్ల సమస్యలన్నీ తెలుసునని ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయం సాధిస్తే వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు తాను ఏ పార్టీకి చెందిన వాడిని కాదని స్వతంత్రంగానే పోటీ చేస్తున్నానన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ప్రధాన అజెండా అని

పట్టభద్రుల సమస్యల పరిష్కారమే లక్ష్యం అన్నారు.నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పట్టభద్రుల సమస్యల పరిష్కారం, ఉద్యోగ భద్రత, విద్యావ్యవస్థలో మార్పులే తన ప్రధాన అజెండా అని ప్రకటించారు.ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తానని తెలిపారు. విద్య, ఉపాధి, ఉద్యోగ భద్రత అంశాలను సమన్వయం చేస్తూ పట్టభద్రుల ప్రయోజనాల కోసం పనిచేస్తానని వెల్లడించారు.

# ఐటీ, పారిశ్రామిక రంగాల్లో ఆదిలాబాద్‌ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం

రూ.57.85 కోట్లతో నిర్మించిన ఐటీ టవర్ ప్రారంభం

-- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు

త్వరలో విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన

స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం





**అదిలాబాదు లోకల్ గైడ్ నవంబర్ 11 :** ఆదిలాబాద్‌ను ఐటీ, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి చేసి, స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రూ.58.85 కోట్లతో నిర్మించిన నూతన ఐటీ టవర్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నిధుల కొరతతో నిలిచిపోయిన ఐటీ టవర్ నిర్మాణాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి పొందేలా ఐటీ సంస్థలను తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ఐటీ టవర్‌లో టాస్క్ శిక్షణ కేంద్రం, ఇంక్యుబేషన్ హబ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్టీటీ డేటాలో 300 మంది, ఎన్ ల్యాబ్స్‌లో 250 మంది, వైదర్ సాఫ్ట్‌వేర్‌లో 20 సీట్లు, పోస్టిట్ ఏఐలో 50 మందికి ఉపాధి కల్పించేలా సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయని వెల్లడించారు. స్థానిక యువతకు సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఆదిలాబాద్‌లో 3 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. తొలివిడతలో 2 వేల ఎకరాలు, రెండో విడతలో మరో వెయ్యి ఎకరాలు సేకరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆదిలాబాద్‌లో విమానాశ్రయం ఏర్పాటుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, భూసేకరణ, అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసి త్వరలో శంకుస్థాపన చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఐటీ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. గతంలో మూతపడిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పరిశ్రమను తిరిగి ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సాంకేతిక, విధానపరమైన సమస్యలను పరిష్కరించి పరిశ్రమ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీ రంగాన్ని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, గ్రామీణ ప్రాంతాలకు విస్తరించడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ జి. నగేష్ మాట్లాడుతూ, ఐటీ టవర్ ప్రారంభం జిల్లా యువత భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. విమానాశ్రయం, జాతీయ రహదారులు, రైల్వే, సీసీఐ పునరుద్ధరణ వంటి ప్రాజెక్టుల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఐటీ టవర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి, ఐటీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగావకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో మరో ఐటీ టవర్ మంజూరు చేయాలని కోరారు. స్థానిక పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఆదివాసీ, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయమన్నారు. ఐటీ, పారిశ్రామిక సంస్థల్లో స్థానిక ఆదివాసీ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించాలని, ఈ ప్రాంతంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ సెక్రటరీ లు అనుదీప్, శశాంక్, అదనపు కలెక్టర్లు ఎస్. రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, ఎస్పీ అఖిల్ మహాజన్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శివప్రసాద్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, ప్రజాప్రతినిధులు, ఐటీ శాఖ అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వేను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

-- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ) :** భూ రీసర్వే ప్రక్రియలో ప్రతి రైతుకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో కచ్చితంగా గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం రాందాస్‌పల్లి గ్రామంలో చేపట్టిన భూ రీసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహణ తీరును, రైతుల భూముల హద్దుల గుర్తింపు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతుకు చెందిన భూమి సరిహద్దులను స్పష్టంగా నిర్ధారించి, భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.సర్వే నిర్వహణకు కనీసం 24 గంటల ముందుగానే సంబంధిత గ్రామంలోని పట్టాదారులకు నోటీసులు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఏ రోజు, ఏ సమయంలో, ఏ ప్రాంతంలో సర్వే నిర్వహించనున్నారనే వివరాలను ముందుగానే రైతులకు తెలియజేయాలని, నోటీసులు అందించిన వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేకు హాజరైన రైతులతో పాటు, నోటీసులు అందించినప్పటికీ హాజరుకాని పట్టాదారుల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు. సర్వే నంబర్ల ప్రాతిపదికన మాత్రమే కాకుండా రైతుల వారీగా భూములను గుర్తించి హద్దులు నిర్ధారించాలని తెలిపారు. ప్రతి రైతుకు చెందిన భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన చోట ఫ్లాగ్‌లు ఏర్పాటు చేసి, రైతులకు భూమి సరిహద్దులను ప్రత్యక్షంగా చూపిస్తూ వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని సూచించారు. సర్వే పూర్తయిన అనంతరం భూమి విస్తీర్ణం, సరిహద్దులు, ఇతర వివరాలను కచ్చితంగా నమోదు చేసి నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సర్వే వివరాలకు, రెవెన్యూ రికా ర్డుల్లోని వివరాలకు మధ్య వ్యత్యాసాలు ఉంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. భూ రీసర్వే ప్రక్రియపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ సర్వేలో ప్రతి అంశాన్ని పారదర్శకంగా వివరించాలని కలెక్టర్ సూచించారు. రైతుల సమక్షంలోనే భూముల హద్దులను నిర్ధారించడం ద్వారా సర్వే ప్రక్రియపై వారిలో విశ్వాసం కల్పించాలన్నారు. సర్వే బృందాలు ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామాలకు చేరుకుని, సంబంధిత రైతులకు ముందస్తు సమాచారం అందిస్తూ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణలో నిర్లక్ష్యం, తొందరపాటు నిర్ణయాలు, తప్పిదాలకు ఏమాత్రం తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. భూ రీసర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులు, గ్రామస్థుల సర్వే బృందాలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం తహశీల్దార్ సునీత, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళులు

జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అదనపు కలెక్టర్లు




**అదిలాబాదులో లోకల్ గైడ్ నవంబర్ 11 :** జాతీయ విద్యా దినోత్సవాన్ని ఇపురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రూ, ఎస్. రాజేశ్వర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ రోహిత్, మైనారిటీ సంక్షేమ అధికారి అబ్దుల్ కలీం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు






**పెద్దపల్లి జిల్లా నవంబర్ 11 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్ మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై గర్రెపల్లి ఎస్వీఎస్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి డీసీపీ బి. రామిరెడ్డి, ప్రవచనకర్త ఎస్సీ నాయక్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల భవిష్యత్తుపై వాటి ప్రభావం, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ మంచి లక్ష్యాలతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్ఐ చంద్రకుమార్, ఎలిగేడు ఎస్ఐ మధుకర్, కా శ్రీరాంపూర్ ఎస్ఐ సుధాకర్, పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు 500 మంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెండెల్లి



## రాంజీ గోండ్ నగర్ -- నవోదయ నగర్ జంట గ్రామాల్లో ఈశ్వరాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

**అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 11 :** ఉట్నూర్: మండలంలోని లక్కారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాంజీ గోండ్ నగర్ -- నవోదయ నగర్ జంట గ్రామాల ప్రజల ఆరాధ్య దైవమైన ఈశ్వరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ గ్రామంలో ఆలయం ఎంతో అవసరమని, భక్తిశ్రద్ధలు మనిషిలో క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా గ్రామ ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సామరస్యాన్ని పెంపొందించే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణానికి గ్రామ ప్రజలంతా ఐక్యంగా స హకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, లక్కారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీ మర్సుకొల తిరుపతి గారు, గ్రామ పెద్దలు సలాం దేవరావు, మర్సుకొల సురేందర్, భక్తు రాజన్న, అరికిళ్ల దుర్గయ్య, లింగన్న, డాక్టర్ గంగాధర్, హుస్సేన్ రావు, నాయక్ బాపురావు, హరి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రిగా మౌలానా అబుల్ కలాం ఆజాద్

### దేశానికి అందించిన సేవలు ఎప్పటికీ చరస్మరణీయం

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**లోకల్ గైడ్,వికారాబాద్ జిల్లా బ్యూరో :** బుధవారం భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138 వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకుంటున్న నేపథ్యంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలు నందు ఆయన చిత్రపటానికి అదనపు కలెక్టర్ వెంకటాచారి , లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మౌలానా అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ తదితర అనేక భాషల్లో ప్రావీణ్యత పొందారన్నారు. హిందూ, ముస్లిం ఐక్యత ఆధారంగా ఆల్ బలగ్ అనే పత్రికను ప్రారంభించి భారత జాతీయ వాదిగా పేరుగాంచారన్నారు.ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచి అన్ని వర్గాల ప్రజలు స్వాతంత్రోద్యమంలో పాల్గొనేలా కీలకపాత్ర పోషించారన్నారు.దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా 11 ఏళ్ల పాటు పనిచేసిన మౌలానాకు మరణాంతరం 1992లో భారతరత్న పురస్కారం లభించిందన్నారు. విద్య లేకుండా దేశము అభివృద్ధి చెందదని, విద్య స్వాతంత్రానికి రెండో రూపముగా పేర్కొన్న మౌలానా భారత విద్యావ్యవస్థకు బలమైన పునాదివేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోజిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి జాడ్ పి సి ఇ ఓ సుదీర్, మైనార్టీ గురుకుల పాటశాల ప్రిన్సిపాల్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి చేయూత పింఛన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




చేయూత పింఛన్ల మంజూరు ప్రక్రియ, వివిజి రామ్ జి పనులపై పై బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ల మంజూరు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనర్హత ఉన్న వారికి పింఛన్లు మంజూరు అయినట్లయితే సంబంధిత అధికారులపై విజిలెన్స్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వికలత్వంపై ఏవైనా అనుమానాలు ఉంటే క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తును పునఃపరిశీలించి పూర్తి నమ్మకంతో సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. పింఛన్ల దరఖాస్తుల పరిశీలన, అర్హతల నిర్ధారణ, మంజూరు ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

భూగర్భ జలాల పెంపునకు చర్యలు: జిల్లా కలెక్టర్

నీటి కుంటలు, బోర్‌వెల్ రీచార్జ్, ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి సమస్యను పరిష్కరించడం, భూగర్భ జలమట్టాన్ని పెంచడం, వర్షపు నీటిని సంరక్షించడం లక్ష్యంగా వివిజి రామ్‌జీ పథకం కింద వివిధ నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నీటి కుంటలు, ఇంకుడు గుంతల నిర్మాణం, బోర్‌వెల్ రీచార్జ్ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటాచారి, జడ్పీ సీఈఓ, ఇంచార్జి డీఆర్డిఓ సుధీర్, అదనపు డీఆర్డిఓ నర్సింలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, మున్సిపాలిటీ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కారేపల్లి ఎస్ఐ రమేష్‌కు డీవైఎఫ్ఐ నాయకుల ఘన స్వాగతం

### ఆదేర్ల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేత



**కారేపల్లి, నవంబర్ 11 (లోకల్ గైడ్):** కారేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన వి. రమేష్‌ను డీవైఎఫ్ఐ (భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య) నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ రమేష్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కారేపల్లి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు నూతన ఎస్ఐ కృషి చేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, యువతకు సరైన మార్గనిర్దేశం చేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అలాగే ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని, మండలంలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు యువజన సంఘాల తరఫున తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి. రమేష్‌కు డీవైఎఫ్ఐ నాయకులు మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

### విద్యతోనే వ్యక్తిగత అభివృద్ధి, దేశ ప్రగతి సాధ్యం .ఆచార్య తాళ్ళ సుమాలిని

**శేరిలింగంపల్లి, నవంబర్ 11(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం శేరిలింగంపల్లి మండలంలోని కొత్తగూడ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పవన్ కుమార్ అధ్యక్షత వహించారు. తొలుత భారతరత్న, స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ అండ్ ఎడ్యుకేషనల్ టెక్నాలజీ విభాగం ఆచార్య తాళ్ళ సుమాలిని మాట్లాడుతూ..దేశంలో గుణాత్మక విద్యకు మార్గదర్శిగా అబుల్ కలాం ఆజాద్ నిలిచారని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో పదేళ్లు కారాగార శిక్ష అనుభవించిన ఆయన, అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా పనిచేశారని తెలిపారు. పండితుడు, కవి, సంపాదకుడు, గొప్ప రాజనీతిజ్ఞుడైన ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ భాషల్లో నిష్ణాతులని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం 11 సంవత్సరాల పాటు విద్యాశాఖ మంత్రిగా సేవలందిస్తూ యూజీసీ, ఏఐసీటీఈ, ఐసీసీఆర్, సీఎస్ఐఆర్ వంటి







ప్రతిష్ఠాత్మక సంస్థల ఏర్పాటుతో పాటు ఖరగ్‌పూర్‌లో తొలి ఐఐటీ స్థాపనకు కృషి చేశారని వివరించారు. విద్యా సంస్కరణలు, బాలికా విద్య, 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1992లో భారతరత్న పురస్కారం లభించిందని, ఆయన జన్మదినమైన నవంబర్ 11ను 2008 నుంచి జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ అంతర్జాలానికి బానిసలు కాకుండా చదువుపై ఏకాగ్రత, పట్టుదల పెంచుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ పౌష్టికాహారం, వ్యాయామం, ధ్యానం, పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలన్నారు. భాషా నైపుణ్యాలు, మంచి చేతిరాత, విలువలతో కూడిన గుణాత్మక విద్యను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేయడమే ఆజాద్‌కు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, ఉపాధ్యాయులు రామేశ్వరరెడ్డి, ప్రభాస్ కుమార్, మధు, జాఫర్, రవీందర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలపై కవులు తమ కలాలను ఎక్కుపెట్టాలి.

### పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న పాలకులు.. రైతులకు అన్యాయం :.

### డాక్టర్ నందిని సిధారెడ్డి

### నల్లగొండలో రైతు జనకవనం కవి, గాయక సమ్మేళనం

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** రైతుల సంక్షేమం కోసం పాటుపడ్డిన ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నాయని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ నందిని సిధారెడ్డి విమర్శించారు. పాలకుల రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కవులు తమ కలాలను ఎక్కుపెట్టాలని, రైతు సంక్షేమమే ధ్యేయంగా రచనలు చేయాలని పిలుపునిచ్చారు.అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నల్లగొండలో జరుగుతున్న సందర్భంగా దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి సంఘీభావంగా బుధవారం టీఎన్‌జీఓ భవన్‌లో తెలంగాణ సాహితీ, ప్రజా నాట్య మండలి, రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు జనకవనం కవి, గాయక సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఆనందాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నందిని సిధారెడ్డి మాట్లాడారు.ఎద్దు ఏడ్చిన వ్యవసం , రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. రైతుల ప్రయోజనాలకు భంగం కలిగించే నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి ప్రభుత్వాలు రైతాంగానికి ద్రోహం చేశాయని విమర్శించారు. తెలంగాణలో భూమి కోసం సాయుధ పోరాటం జరిగిందని, నాటి భూస్వాముల స్థానంలో నేడు పెట్టుబడిదారులు వచ్చి భూములను తమ ఆధీనంలోకి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. భూమిని అమ్ముకొని అన్నం తినాల్సిన దుస్థితి నేటి రైతులకు ఏర్పడిందన్నారు.రైతులను భూమికి దూరం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, రైతులు పండించిన పంటలను కొనుగోలు చేసే సామర్థ్యం కూడా ప్రభుత్వాలకు




లేకపోవడం వల్ల పేద రైతులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నెముక అయిన రైతాంగాన్ని పట్టించుకోకుండా, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. కవులు అట్టడుగు వర్గాల పక్షాన నిలిచి, రైతుల సమస్యలను ప్రతిబింబించే రచనలు చేయాలని పిలుపునిచ్చారు . రైతుల సంక్షేమానికి ప్రభుత్వాలు ప్రాధాన్యతనివ్వాలి .రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు పథకాలను చేపట్టాలని, భూ కేంద్రీకరణ జరగకుండా భూ సంస్కరణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే అందరికీ భూమి లభించే అవకాశం ఉంటుందని ప్రముఖ కవి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. కవులకు, రైతులకు మధ్య ఉన్న సంబంధం, రైతులకు భూమికి ఉన్న సంబంధం ఒకటేనని పేర్కొన్నారు. పోరాటాలకు కేంద్రబిందువుగా నిలిచిన నల్లగొండలో అఖిలభారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నిర్వహించడం ప్రత్యేకతతో కూడుకున్నదని, అభినందనీయమని తెలిపారు. కవులు అట్టడుగు వర్గాల పక్షాన నిలబడి రచనలు చేసినప్పుడే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు గుర్తించి పరిష్కరించినప్పుడే వారికి న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయించుకునేందుకు రైతులు పోరాటాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని లక్షలాది మంది రైతులు సాగించిన ఉద్యమం చరిత్రలో నూతన అధ్యాయాన్ని లిఖించిందని డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, విమర్శకులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మే రెడ్డి యాదగిరిరెడ్డి, బైరెడ్డి కృష్ణారెడ్డి, మునాసు వెంకట్, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ పగడాల నాగేందర్, వురిమల్ల సునంద, కాక మంజన్న, ప్రజా నాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల ఆనంద్, ప్రముఖ బాల సాహిత్యవేత్త పుప్పాల కృష్ణమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సలీమ, తెలంగాణ సాహితీ రాష్ట్ర కమిటీ సభ్యులు శరత్ సుదర్శి, కే. రమేష్, శ్రీలత దావన్, సుధా కొలచనా, కొండా రవీందర్, అజయ్, జిట్టా భాస్కర్ రెడ్డి, దుర్గాచారి, ఏభూసి నర్సింహ పాలడుగు నాగార్జున తెలంగాణ సాహితీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హా సేనా, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శ్రీరాములు, బూర్గు గోపికృష్ణ, తరుణోజు భీష్మాచార్య, బరిగెల శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ

### నేడే జిల్లా కలెక్టరేట్‌లో వాక్-ఇన్ ఇంటర్వ్యూలు

### కాంట్రాక్ట్, హానరేరియం ప్రాతిపదికన 36 పోస్టుల

**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య కళాశాల మరియు అనుబంధ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో వైద్య విద్యా, వైద్య సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఫ్యాకల్టీ, ట్యూటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆమోదంతో అధికారులు ఈ ప్రకటన విడుదల చేశారు. విభాగాల వారీగా ఖాళీల వివరాలు (మొత్తం 36 పోస్టులు): అసిస్టెంట్ ప్రొఫెసర్ – 2 ఫిజియాలజీ: ప్రొఫెసర్ – 1, అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 2 బయోకెమిస్ట్రీ: ప్రొఫెసర్ – 1, అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ –






2 పాథాలజీ: అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 మైక్రోబయాలజీ: అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 ఫార్మకాలజీ: అసోసియేట్ ప్రొఫెసర్ – 1 ఫోరెన్సిక్ మెడిసిన్: అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 కమ్యూనిటీ మెడిసిన్: అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 2 జనరల్ మెడిసిన్: ప్రొఫెసర్ 1, అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 డివిఎల్ అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 పీడియాట్రిక్స్: అసోసియేట్ ప్రొఫెసర్ – 1 జనరల్ సర్జరీ: అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 2 ఆర్థోపెడిక్స్: అసోసియేట్ ప్రొఫెసర్ – 1 ఈఎన్‌టీ అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 ఆప్తాల్మాలజీ: అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 ఒబిజి అసోసియేట్ ప్రొఫెసర్ – 1 రేడియో డయాగ్నోసిస్: అసోసియేట్ ప్రొఫెసర్ – 1, అసిస్టెంట్ ప్రొఫెసర్ – 1 అనస్థీషియా: అసోసియేట్ ప్రొఫెసర్ – 1 ముఖ్య నిబంధనలు ఉ పనికాలం: తాత్కాలిక నియామకాలు: ప్రొఫెసర్లు, అసోసియేట్ మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు కాంట్రాక్ట్ ప్రాతిపదికన, ట్యూటర్ల నియామకాలు హానరేరియం ప్రాతిపదికన ఉంటాయి. ఒక సంవత్సరం (31-03-2027 వరకు) లేదా రెగ్యులర్ పోస్టులు భర్తీ అయ్యే వరకు (ఏది ముందుగా జరిగితే అప్పటివరకు) మాత్రమే అమలులో ఉంటుంది. హైదరాబాద్ లోని వైద్య విద్యా నియంత్రణలో నియామక ప్రక్రియ కొనసాగుతుంది. ఇంటర్వ్యూల వివరాలు: తేదీ: 12-11-2026 సమయం: ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, వికారాబాద్ జిల్లా. అర్హత ఉన్న అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు, అనుభవ ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, గుర్తింపు కార్డుల అనలు జిరాక్స్ ప్రతులతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం www.gmck-odangal.org వెబ్‌సైట్‌ను చూడగలరు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి....

### ఎస్సీ కాలనీలో నీటి సమస్యను తక్షణం తీర్చిన నేత

### ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తా..

### చౌడపురం ప్రభాకర్ కొండుర్గ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్..





**లోకల్ గైడ్ న్యూస్ 11 కొండుర్గ్ :** ప్రతి దినం ప్రజలతో మమేకమై వారిలో ఒకరుగా వారందరి కోసం ఒకడిగా నాయకుడంటే ఆయనలా ప్రజలు నమ్మిన సేవకుడిలా,గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తక్షణం పరిష్కారం చూపుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు కొండుర్గ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, చౌడపురం ప్రభాకర్, గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రజలకు నీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఉబ్బందులు పడుతున్న విషయం స్థానిక వార్డ్ సభ్యుల ద్వార తెలుసుకున్న ఆయన వెంటనే అక్కడి వెళ్ళి సమస్య గురించి సవివరంగా ప్రజలను అడిగి తెలుసుకుని తక్షణం సుద్ద బాయ్ బోరు మోటారుకు మరమ్మతులు చేయించిన మళ్ళీ నీటి సరఫరా ప్రారంభించి నీటి సరఫరా ప్రజలకు అందుబాటులోకి తెచ్చి ,ప్రజల ఆశీర్వాదాలు ,అభిమానాలు మూట గట్టుకున్నారు,గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రజలు నేరుగా.తన దృష్టికి తేవాలని,గ్రామ అభివృద్ధికోసం ప్రజలు కలిసి పనిచేయాలని తెలిపారు.

## అయ్యప్పస్వాములకు నిత్య అన్నదానాన్ని ప్రారంభించిన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.

### అన్నదానం మహాదానం.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** అయ్యప్ప శివ మాల ధారణ చేసిన స్వాములకు దాత మాలే సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమాన్ని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఆర్య సమాజ్ మందిర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాల స్వాములకు స్వయంగా భోజనాన్ని వడ్డించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మాల ధారణ స్వాములకు అన్నదానం చేస్తే అది అయ్యప్ప స్వామికీ చేసినట్లేనని అన్నదానం మహాదానం అని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంట సమృద్ధిగా పం డాలని వై ప్రజలు పూర్తి ఆరోగ్యంగా ఉండాలని అయ్యప్ప స్వాముల ద్వారా స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాసులు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్. మంత్రి సిసి మధుసూదన్ రెడ్డి. అన్నదాతమాలే సతీష్ రెడ్డి బంధుమిత్రులు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి



## జర్నలిస్టుపై వాట్సాప్ గ్రూపులో అనుచిత వ్యాఖ్యలు

పోలీసులకు ఫిర్యాదు






**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** ప్రజా సమస్యలపై వార్తా కథనం రాసినందుకు తనను పొట్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ రామకృష్ణ వాట్సాప్ గ్రూపులో కించపరుస్తూ, నిరాధార ఆరోపణలు చేశారంటూ సాక్షి డిజిటల్ రిపోర్టర్ దాది చంటి అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఊట్లపల్లి గ్రామపంచాయతీ నిధుల వినియోగం, వ్యయాలపై ఉపసర్పంచ్ సాదు జోసెఫ్ కులకర్ణి అధికారులకు ఇచ్చిన అధికారిక ఫిర్యాదు ఆధారంగా దాది చంటి ఇటీవల ఒక వార్తా కథనాన్ని ప్రచురించారు. ఆ కథనం వెలువడిన అనంతరం, ఊట్లపల్లి గ్రామ సర్పంచ్ భర్త సత్యం రామకృష్ణ స్థానిక గ్రామపంచాయతీ ఊట్లపల్లి వాట్సాప్ గ్రూపులో రిపోర్టర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. ప్రకటనలు ఇవ్వలేదనే కారణంతోనే వార్తలు రాస్తున్నారంటూ నిరాధార ఆరోపణలు చేయడంతో పాటు, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించేలా సందేశాలు పోస్ట్ చేశారని తెలిపారు. ?ప్రజాప్రయోజనాల దృష్ట్యా అధికారిక పత్రాల ఆధారంగా వార్త రాసినప్పుడు అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధంగా ఖండన ఇవ్వాలే తప్ప, ఇలా సామాజిక మాధ్యమాల్లో బహిరంగంగా అవమానించడం తగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని, తగు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.

## అంగన్వాడి టీచర్ల నియామకానికి

## ఈనెల 13నుంచి 16వ తేదీ వరకు ఇంటర్వ్యూలు.

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ) :** అంగన్వాడి టీచర్ల నియామకానికి ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా మహిళా, శిశుసంక్షేమ శాఖ( డి డబ్ల్యూ ఓ) అధికారిణి శాంతి శ్రీ ఓ ప్రకటనలో వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాను సారంగా రంగారెడ్డి జిల్లాలో అంగన్వాడీ టీచర్ల నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్లో అర్హత సాధించిన ప్రతి అంగన్వాడి కేంద్రానికి 1:3 నిష్పత్తి ప్రకారం మెరిట్ అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 13 వ తేదీన చేవెళ్ల ఇబ్రహీంపట్నం డివిజన్లో పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో టీచర్ల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 14వ తేదీన రాజేంద్రనగర్ కందుకూరు, 16వ తేదీన షాద్ నగర్ డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో టీచర్ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత ప్రాజెక్టుల సిడిపిఓలు ఇంటర్వ్యూలకు ఎంపికైన టీచర్లకు వ్యక్తిగత సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు. అందుకోసం ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్11(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను స్వగృహానికి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హనుమకొండ జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా హనుమకొండలోని రామకృష్ణ కాలనీలో ఉన్న తన స్వగృహానికి ఉప ముఖ్యమంత్రిని సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారికి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు ఈ కార్యక్రమంలో ఇనుగాల వెంకట్రాం రెడ్డి తో కలిసి ఎమ్మెల్యేలు. నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, టి పి సి సి ఉపాధ్యక్షులు నామిండ్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు

## తెలిపిన కాంగ్రెస్ యువ నాయకుడు.. మిరియాల ప్రీతమ్

విద్యాభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం



**శేరిలింగంపల్లి, నవంబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న పురస్కార గ్రహీత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలో విద్యావ్యాప్తికి, విద్యా వ్యవస్థ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, స్వతంత్ర భారతదేశంలో విద్యకు ప్రాధాన్యత కల్పించి భవిష్యత్ తరాలకు బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో సమానత్వం, అభివృద్ధి, చైతన్యం సాధ్యమవుతాయని ఆయన విశ్వసించారని తెలిపారు. విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలని ఆకాంక్షించారు. విద్యతోనే సమాజంలో పేదరికం, అసమానతలను అధిగమించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. యువత విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ విద్యాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని మిరియాల ప్రీతమ్ పిలుపునిచ్చారు.

## ఉసిరికాయలపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

ఇద్దరు అదుపులో.. రూ.13 వేల నగదు స్వాధీనం



**కారేపల్లి, నవంబర్ 11 (లోకల్ గైడ్) :** కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేసి పేకాట రాయుళ్ల ఆట కట్టించారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన వి. రమేష్ రెండో రోజే పేకాట స్థావరంపై దాడి చేయడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం గ్రామ శివారులో సుమారు ఎనిమిది మంది పేకాట ఆడుతున్నట్లు గుర్తించిన పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. పోలీసుల రాకను గమనించిన ఆరుగురు వ్యక్తులు అక్కడి నుంచి పరారవగా, ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ దాడిలో రూ.13 వేల నగదు, రెండు సెల్‌ఫోన్లు, ఒక ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిఘా పెంచడంతో అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిలో ఆందోళన మొదలైంది. నూతన ఎస్ఐ బాధ్యతలు చేపట్టిన వెంటనే పేకాట స్థావరంపై దాడి చేయడం పట్ల స్థానికంగా చర్చ జరుగుతోంది.

# అశ్వారావుపేట అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**సీఎం రేవంత్ రెడ్డి హామీ**

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**వినతికి సానుకూల స్పందన**

**సీఎంను కలిసిన ఎమ్మెల్యే జారే, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు**

**మారుమూల, గిరిజన ప్రాంతాల ప్రగతికి బాటలు**



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. ?స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమగ్ర వినతిపత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు.

మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

అశ్వారావుపేట భౌగోళికంగా విస్తరించి, అధిక సంఖ్యలో మారుమూల గిరిజన గ్రామాలు కలిగిన ప్రాంతమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యమంత్రికి వివరించారు. నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ తదితర మండలాల్లో ప్రజలకు అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిధులు అవసరమని పేర్కొన్నారు. ?ముఖ్యంగా ?గ్రామీణ రహదారుల నిర్మాణం, దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ

అంతర్గత సీసీ రోడ్లు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు ?తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ?గిరిజన గూడేలకు మెరుగైన రవాణా సదుపాయాలు విద్య, వైద్య రంగాల బలోపేతానికి నిధుల కేటాయింపు ?తదితర కీలక అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పెరుగుతున్న పట్టణ జనాభా అవసరాలకు తగినట్లుగా మౌలిక సౌకర్యాలను ఆధునీకరించాలని కోరారు.

సీఎం స్పందనపై హర్షం

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విజ్ఞప్తిపై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే సానుకూలంగా స్పందించారు. అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని, త్వరలోనే ప్రత్యేక నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ?సీఎం హామీపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, ప్రభుత్వం అందించే సహకారంతో పెండింగ్ సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రెడ్‌క్రాస్ సేవా సంస్థనా స్వార్థ ప్రయోజనాల ఎన్నికల వేదికనా

**రంగారెడ్డి జిల్లా రెడ్‌క్రాస్ ఎన్నికల వాయిదాపై సభ్యుల ఆగ్రహం.. సి ఎస్ ఆర్ నిధులు, ఓటు హక్కులు, ఆర్థిక లావాదేవీలపై అనేక ప్రశ్నలు**

**1,600 మందికి సి ఎస్ ఆర్ నిధులతో సభ్యత్వాలు రెడ్‌క్రాస్ సేవా సంస్థనా స్వార్థ ప్రయోజనాల ఎన్నికల వేదికనా?**

**సెప్టెంబర్ 15 వరకు సభ్యులైన అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్..**

**కుత్బుల్లాపూర్ నవంబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** మానవ సేవే మాధవ సేవ అనే గొప్ప ఆశయంతో ఏర్పాటైన ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ.. రంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంటున్న పరిణామాలతో వివాదాల్లో చిక్కుకుంటోంది. ప్రజలకు సేవలందించాల్సిన సంస్థలో పదవుల కోసం పోటీ, ఎన్నికల వాయిదాలు, సభ్యుల ఓటు హక్కులపై వివాదాలు, జూ= నిధుల వినియోగంపై అనుమానాలు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. సేవాభావంతో పనిచేయాల్సిన సంస్థలో ఎన్నికలే ప్రధాన అజెండాగా మారాయా? దాతలు అందించిన కోట్లాది రూపాయల నిధుల వినియోగంలో పారదర్శకత ఉందా? అర్హులైన సభ్యులందరికీ సమాన ఓటు హక్కు కల్పిస్తున్నారా? అనే ప్రశ్నలు సభ్యుల నుంచి వ్యక్తమవుతున్నాయి.అక్టోబర్ 4న జరగాల్సిన రంగారెడ్డి జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, పోలింగ్ కేంద్రాలు కూడా సిద్ధం చేశారని సభ్యులు చెబుతున్నారు. అయితే అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో, మరుసటి రోజు పోలింగ్ జరగాల్సి ఉండగా ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు సమాచారం రావడం సభ్యులను విస్మయానికి గురిచేసింది.రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీరాములు ఎన్నికలను వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు. అనంతరం కలెక్టర్ నుంచి ఎన్నికల అధికారి సీతారామయ్యకు సమాచారం వెళ్లడంతో ఎన్నికలు నిలిచిపోయాయని పేర్కొంటున్నారు.అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత చివరి నిమిషంలో ఎన్నికలను వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏమిటి? ముందుగానే అభ్యంతరాలు ఉంటే వాటిని ఎందుకు పరిష్కరించలేదు? వాయిదాకు సంబంధించిన అధికారిక కారణాలు ఏమిటి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన అంశం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన సభ్యత్వాల నమోదు. వైస్ ఛాన్సలర్ ఆధ్వర్యంలో చీఫ్ కోఆర్డినేటర్, ఆపదమిత్ర అనే స్వచ్ఛంద సంస్థ సహకారంతో జూ= నిధుల ద్వారా సుమారు 1,600 మందికి రెడ్‌క్రాస్ సభ్యత్వ రుసుములు చెల్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అయితే ఈ సభ్యత్వాల ఆధారంగా ఓటు హక్కు కల్పించే విషయంలో అనుసరించిన విధానంపై ఇతర సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. జూ= నిధులతో సభ్యత్వ రుసుములు చెల్లించిన వారికి ఓటు హక్కు కల్పించినప్పుడు, తమ సొంత డబ్బులతో సభ్యత్వం పొందిన వారికి ఎందుకు ఓటు హక్కు నిరాకరించారన్నది వారి ప్రధాన ప్రశ్నగా మారింది. సుమారు 1,600 మందికి సభ్యత్వ రుసుములు చెల్లించేందుకు వినియోగించిన జూ= నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? వాటిని ఏ ప్రయోజనం కోసం కేటాయించారు? ఆ నిధులను సభ్యత్వాల కోసం వినియోగించేందుకు నిబంధనలు అనుమతిస్తున్నాయా? ఈ సభ్యత్వాల నమోదుకు సంబంధించిన పూర్తి వివరాలను ఎందుకు వెల్లడించడం లేదు? అనే అంశాలపై సమగ్ర విచారణ జరగాలని సభ్యులు కోరుతున్నారు.రంగారెడ్డి జిల్లాలోని వివిధ డిగ్రీ కళాశాలలు, బీఈడీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థల్లో సెప్టెంబర్ 15వ తేదీ వరకు రెడ్‌క్రాస్ సభ్యత్వం పొందిన వారందరికీ నిబంధనల ప్రకారం ఓటు హక్కు కల్పించాలని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.ఈ విధంగా సభ్యత్వం పొందిన వారి సంఖ్య సుమారు 600 నుంచి 1,000 వరకు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అయితే వాస్తవ సంఖ్యను అధికారిక రికార్డుల ఆధారంగా నిర్ధారించాల్సి ఉంది.ఒకవైపు జూ= నిధుల ద్వారా సభ్యత్వం పొందిన సుమారు 1,600 మందికి ఓటు హక్కు కల్పిస్తుండగా, మరోవైపు సొంత డబ్బులతో సభ్యత్వం పొందిన వారికి ఓటు హక్కు నిరాకరించడం ఏ విధమైన న్యాయమని సభ్యులు ప్రశ్నిస్తున్నారు.ఎన్నికల అర్హతలకు సంబంధించిన నిబంధనలు అందరికీ ఒకే విధంగా వర్తింపజేయాలని, సెప్టెంబర్ 15 వరకు సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరి రికార్డులను పరిశీలించి అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీకి వివిధ సంస్థలు, దాతల ద్వారా అందినట్లు చెబుతున్న కోట్లాది రూపాయల సి ఎస్ ఆర్ నిధుల వినియోగంపై కూడా సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ముఖ్యంగా గౌలిదొడ్డిలో నిర్మించిన బ్లడ్ బ్యాంక్ భవనానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలను బహిర్గతం చేయాలని కోరుతున్నారు. జయభేరి సంస్థ అధినేత, సినీ నటుడు మురళీమోహన్ సహకారంతో బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణం పూర్తయినట్లు సభ్యులు పేర్కొంటున్నారు. అయితే నిర్మాణానికి ఎంత మొత్తం నిధులు సమకూరాయి? ఏయే సంస్థలు సి ఎస్ ఆర్ నిధులు అందించాయి? మొత్తం ఎంత ఖర్చు చేశారు? ఇంకా ఎంత నిధులు మిగిలి ఉన్నాయి? అనే వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.భవన నిర్మాణం పూర్తయినట్లు చెబుతున్నప్పటికీ ప్రారంభోత్సవం ఎందుకు జరగలేదు? ప్రజలకు రక్త సేవలు అందుబాటులోకి రావడంలో జాప్యానికి కారణాలేమిటి? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. దాతల నుంచి వచ్చిన ప్రతి రూపాయికి సంబంధించిన లెక్కలను సభ్యుల ముందు ఉంచాలని కోరుతున్నారు.

ఎన్నికల నిర్వహణకు సంబంధించి న్యాయస్థానం ఆదేశాలు ఉన్నప్పటికీ ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగకపోవడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విచారణల పేరుతో ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు చేస్తున్నారు.ఎన్నికల అధికారి సీతారామయ్యపై ఒత్తిళ్లు తెస్తున్నారనే ఆరోపణలు కూడా సభ్యుల నుంచి వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీరాములు, మాజీ చైర్మన్ నరసింహారెడ్డి వ్యవహారశైలిపై సభ్యులు వివరణ కోరుతున్నారు.ఎన్నికల వాయిదాకు అసలు కారణాలేమిటి? న్యాయస్థానం ఆదేశాల అమలుకు అడ్డంకులు ఏమిటి? ఎన్నికల అధికారికి స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పిస్తున్నారా? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.దివంగత ఎన్టీ రామారావు హయాంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి మొయినాబాద్ ప్రాంతంలో సుమారు 20 ఎకరాల భూమి కేటాయించినట్లు సభ్యులు పేర్కొంటున్నారు. ఆ భూమిలో వృద్ధాశ్రమం నిర్మించాలనే ఉద్దేశం ఏమైంది? ప్రస్తుతం ఆ భూమి పరిస్థితి ఏమిటి? అక్కడ ఎలాంటి నిర్మాణాలు ఉన్నాయి? కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా భూమిని వినియోగిస్తున్నారా? అనే అంశాలపై విచారణ జరపాలని కోరుతున్నారు.భూమికి సంబంధించిన పత్రాలు, ఆస్తుల రికార్డులు, నిర్మాణ అనుమతులు, ప్రస్తుత వినియోగంపై పూర్తి వివరాలను వెల్లడించాలని సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.రెడ్‌క్రాస్ సంస్థలో నెలకొన్న వివాదాలకు తెరదించేందుకు రాష్ట్ర గవర్నర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని సభ్యులు కోరుతున్నారు. ఎన్నికల వాయిదా వెనుక కారణాలు, సి ఎస్ ఆర్ నిధుల వినియోగం, సభ్యత్వాల నమోదు, ఓటు హక్కుల కల్పన, బ్లడ్ బ్యాంక్ నిర్మాణం, మొయినాబాద్ భూమి వ్యవహారాలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.సంస్థకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై స్వతంత్ర ఆడిట్ నిర్వహించి నివేదికను సభ్యులకు అందుబాటులో ఉంచాలని, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి సభ్యుడికి ఓటు హక్కు కల్పించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, అది ప్రజల విశ్వాసంతో నడిచే సేవా సంస్థ అని సభ్యులు గుర్తుచేస్తున్నారు. పదవులు, ప్యానళ్లు, వ్యక్తిగత ప్రయోజనాల కంటే మానవతా సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచిస్తున్నారు.సి ఎస్ ఆర్ నిధులు, దాతల విరాళాలు ప్రజాసేవకు ఎంతవరకు ఉపయోగపడ్డాయి? సభ్యత్వాల విషయంలో సమాన న్యాయం జరిగిందా? ఎన్నికల నిర్వహణలో పారదర్శకత పాటించారా? అనే ప్రశ్నలకు సంబంధిత నాయకత్వం, అధికారులు ఆధారాలతో సమాధానం చెప్పాలని కోరుతున్నారు.రెడ్‌క్రాస్‌లో పదవుల కోసం పోటీ కాదు.. సేవల కోసం పోటీ ఉండాలి. సభ్యుల మధ్య వివక్ష కాదు.. సమాన హక్కులు ఉండాలి. దాతల నిధులపై అనుమానాలు కాదు.. పారదర్శకమైన లెక్కలు ఉండాలి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సంస్థ ప్రతిష్ఠను కాపాడటంతో పాటు అర్హులైన సభ్యులందరికీ న్యాయం చేయాలని సభ్యులు కోరుతున్నారు.

# శివారెడ్డిపేట్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా బి. రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

ముఖ్య అతిథి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి :** వికారాబాద్ నియోజకవర్గం పరిధిలోని శివారెడ్డిపేట్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నూతన చైర్మన్‌గా నియమితులైన శ్రీ బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గౌరవ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరై, నూతన చైర్మన్‌కు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ధ్యేయంగా, సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణాలు సకాలంలో అందేలా చూడాలని, సహకార సంఘం ద్వారా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన చైర్మన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. నూతన పాలకమండలి కమిటీ సభ్యులు చైర్మన్: శ్రీ బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీ టి. మల్లేశం గౌడ్ సభ్యులు శ్రీమతి ధర్మపురం నాగేంద్రమ్మ, శ్రీమతి మాచాల సరిత, శ్రీ ఎం. సంగప్ప, శ్రీ డి. రమేష్, శ్రీ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, శ్రీ ఎం.డి. నైముద్దీన్, శ్రీ బోరెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీ చాకలి భుజంగం, శ్రీ కొత్తగాడి నర్సిములు, శ్రీ ధన్నారం నర్సిములు, శ్రీ ఎన్. గోవింద్ దాస్. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్థిక సంఘం సభ్యులు శ్రీ రంగా రాజు, వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ మల్లేశం, వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ,మాజీ డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్ వికారాబాద్ పట్టణ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకమండలికి శుభాకాంక్షలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండ్డి



## మాగనూరు మండల రైతులకు పెసర విత్తనాల పంపిణీ




**నారాయణపేట నవంబర్ 11:** నారాయణపేట జిల్లా మాగనూరు మండలంలోని రైతులకు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, నారాయణ పేట ఆధ్వర్యంలో ఎం ఎం జి-385 రకం పెసర విత్తనా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి ఆర్ వి కే శాస్త్రవేత్త సమన్వయకర్త డాక్టర్ ఈటెల సత్యనారాయ ణ మాట్లాడుతూ, రైతులు నాణ్యమైన విత్తనాలను వినియోగించి పెసర సాగు చేపట్టాలని సూచించారు. పెసర పంట ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా, పప్పుధాన్య పంటగా నేలలో జీవ సంబంధిత నత్రజని స్థిరీకరణకు దోహదపడుతుందని తెలిపారు. పంట మార్పిడి విధానంలో పెసర సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. రైతులకు మెరుగైన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం, నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు వ్యవసాయ అధికారి సుదర్శన్, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్, వాడ్వాట్ గ్రామ సర్పంచ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాకు విచ్చేసిన గౌరవ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి

## శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి ఘన స్వాగతం -- సుస్వాగతం!



ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జి, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ దుర్గం శేఖర్ గారు హృదయపూర్వక స్వాగతం పలికారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఐటీ రంగంలో నూతన అవకాశాలు కల్పిస్తూ, యువతకు ఉపాధి అవకాశాలు అందించే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దుర్గం శేఖర్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జి టీపీసీసీ వైస్ చైర్మన్ -- ఎస్సీ డిపార్ట్‌మెంట్

## అంగన్వాడి టీచర్ల నియామకానికి

## ఈనెల 13నుంచి 16వ తేదీ వరకు ఇంటర్వ్యూలు.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ):** అంగన్వాడి టీచర్ల నియామకానికి ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ( డి డబ్ల్యూ ఓ) అధికారిణి శాంతి శ్రీ ఓ ప్రకటనలో వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాను సారంగా రంగారెడ్డి జిల్లాలో అంగన్వాడీ టీచర్ల నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్లో అర్హత సాధించిన ప్రతి అంగన్వాడి కేంద్రానికి 1:3 నిష్పత్తి ప్రకారం మెరిట్ అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో కలెక్టర్ కార్యాలయంలో ఈనెల 13 వ తేదీన చేవెళ్ల ఇబ్రహీంపట్నం డివిజన్లో పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో టీచర్ల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా 14వ తేదీన రాజేంద్రనగర్ కందుకూరు, 16వ తేదీన షాద్ నగర్ డివిజన్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో టీచర్ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత ప్రాజెక్టుల సిడిపిఓలు ఇంటర్వ్యూలకు ఎంపికైన టీచర్లకు వ్యక్తిగత సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు. అందుకోసం ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్



**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నవంబర్ 11 (లోకల్ గైడ్) :** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన వ్యక్తులు తమ వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులకు సమర్పించి, ఓటరు జాబితాలో పేరు చేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. బుధవారం మినీ మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి,వివిధ పొలిటికల్ పార్టీ నాయకుల తో, ఎస్ ఐ ఆర్, ఎమ్మెల్సీ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లడుతూ .ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన ఓటర్లకు మరో అవకాశం కల్పించిన ప్రక్రియపై జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు నవంబర్ 21 వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు గడువు పొడగించడం జరిగిందని తెలిపారు . బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎ ఎస్ డి డి జాబితాలో ఉన్న ఓటర్లను సంప్రదించి, వారికి అనుబంధ ఫారాలను అవసరాన్ని బట్టి ప్రకటన పత్రాల సమర్పణ విధానాన్ని వివరించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరుకు తుది ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే అవకాశం కల్పించిందని అన్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఓటరు నమోదు దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, అర్హులైన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతే ప్రామాణికం.. అభివృద్ధే లక్ష్యం!

- బస్వాపూర్‌లో అభివృద్ధి పనులపై ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ.

- పనుల్లో జాప్యం, నాణ్యతా లోపాలకు తావివ్వొద్దని సిబ్బందికి ఆదేశం.



**లోకల్ గైడ్/బంట్వారం :** గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని ఎంపీడీవో రాములు స్పష్టం చేశారు. ప్రజాధనంతో చేపట్టే ప్రతి పనీ ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఉండాలని, నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని సంబంధిత సిబ్బందికి సూచించారు. బంట్వారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ మంగలి స్రవంతి శివరాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను బుధవారం ఎంపీడీవో రాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో మహిళా సంఘ భవనం నిర్మాణం, ఇంకుడు గుంతల ఏర్పాటు, పశువుల తొట్టెల నిర్మాణం, బోరుబావుల రీఛార్జ్ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, వాటి నిర్మాణ నాణ్యత ఎలా ఉందనే అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చేపడుతున్న పనులను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పనులు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని పేర్కొన్నారు. నిర్దీష్ట గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ముఖ్యంగా నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

# రైతులకు రుణాల చెల్లింపు లపై మారటోరియం అమలు చేయాలి

### రుణాలరీషెడ్యూలింగ్‌కు చర్యలు తీసుకోవాలి.

### రైతుల రుణాల వసూలుకు ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దు.

### బ్యాంక్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం



**నారాయణపేట నవంబర్ 11:** నారాయణపేట జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు బ్యాంకర్లు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో బ్యాంకర్లతో నిర్వహించిన ప్రత్యేక జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ (స్పెషల్ డీసీసీ) సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లాలో గత 13 నెలలుగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, సాధారణ వర్షపాతంతో పోలిస్తే 45 శాతం, గత ఏడాది వర్షపాతంతో పోలిస్తే సుమారు 65 శాతం లోటు వర్షపాతం నమోదైందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో నారాయణపేట జిల్లా అత్యంత తీవ్రంగా వర్షాభావ ప్రభావానికి గురైన జిల్లాల్లో ఒకటిగా ఉందని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల తీవ్రతను శాస్త్రీయంగా అంచనా వేసేందుకు ప్రభుత్వం, సంబంధిత శాఖలు వివిధ అంశాలను సమగ్రంగాపరిశీలించాయని తెలిపారు. మండలాల వారీగా వర్షపాతం, పంటలకు అవసరమైన కీలక దశల్లో వర్షాలు కురిశాయా లేదా, పంటల ఎదుగుదలపై వాటి ప్రభావం, సాగునీటి సరఫరా, భూగర్భ జలాల లభ్యత వంటి అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించిన అనంతరం ప్రభుత్వానికి నివేదికలు, ప్రతిపాదనలు పంపించినట్లువివరించారు. ఈ పరిశీలనల ఆధారంగా జిల్లాలోని మొత్తం 13 మండలాలను కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించినట్లు తెలిపారు. వర్షాభావం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపో యారని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. వరి సాగు నుంచి పత్తి తదితర ప్రత్యామ్నాయ పంటల సాగుకు మారిన రైతులు కూడా పెట్టుబడులు పెట్టి ఆశించిన దిగుబడులు పొందలేకపోయారని తెలిపారు. ముఖ్యంగా పత్తి పంటలో సాధారణంగా ఎకరాకు సుమారు 12 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ప్రస్తుతం నాలుగు నుంచి ఐదు క్వింటాళ్లకే పరిమితమవుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నా రు. పంటల దిగుబడులు గణనీయంగా తగ్గడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభు త్వం ఉన్నత స్థాయిలో సమీక్షించడంతో పాటు శాసనసభలో కూడా ఈ అంశంపై చర్చించిందని కలెక్టర్ వెల్లడించారు. రైతులు తీసుకున్న రుణాల చెల్లింపులపైమారటోరియం విధించడం, రుణాల పునర్వ్యవస్థీకరణ (రీషెడ్యూలింగ్) ద్వారా రైతులకు ఉపశమనం కల్పించే అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు, బ్యాంకు మేనేజర్లు రైతులకు సంబంధించిన రుణాల విషయంలో ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల రుణాల వసూలు విషయంలో ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టరాదని, రుణాల చెల్లింపులపైమారటోరియం అమలు చేయడంతో పాటు, అవసరమైన చోట రుణాలపునర్వ్యవస్థీకరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా సంబంధిత బ్యాంకులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని బ్యాంకుల ప్రధాన అధికారులు, రీజినల్ మేనేజర్లు, డివిజనల్ మేనేజర్లు తమ పరిధిలోని అన్ని శాఖల మేనేజర్లకు ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. కేవలం ఉత్తర్వులు జారీ చేయడమే కాకుండా, శాఖల వారీగా సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలోని బ్యాంకు సిబ్బందికి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలను వివరిం చాలని సూచించారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత బ్యాంకులపై ఉందని, రైతులకు మరింత ఆర్థిక భారం కలగకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు జిల్లాలోని ప్రతి బ్యాంకు శాఖకు చేరేలా చర్యలు తీసుకుని, వాటిని కచ్చి తంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.రైతుల సంక్షేమం, వారి ఆర్థిక భద్రతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఈ విషయంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాం గానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక విజ్ఞప్తి చేశారు.ఈ సమావే శంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్డీవో వెంకట్ రాములు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, లీడ్ బ్యాంక్ మేనేజర్ సురేష్ ఆత్రేయ, అన్ని బ్యాంకుల మేనేజర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధస్సుదే భవిష్యత్: ఫాదర్ థామస్ శాంటియాగో

### డాన్ బాస్కో ఏఐ అకాడమీ ప్రారంభం

### సార్క్-టెక్ భాగస్వామ్యంతో యువతకు అంతర్జాతీయ స్థాయి ఏఐ నైపుణ్య శిక్షణ




**కుత్బుల్లాపూర్ నవంబర్ 11 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** భవిష్యత్తు ప్రపంచంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కీలక పాత్ర పోషించనుందని, యువత ఇప్పటి నుంచే ఏఐ సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధిస్తే అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని సేలేసియన్స్ ఆఫ్ డాన్ బాస్కో (హైదరాబాద్ ప్రావిన్స్) ప్రతినిధి ఫాదర్ థామస్ శాంటియాగో అన్నారు. మెట్రో నగరాలతో పాటు ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల విద్యార్థులకు సైతం అంతర్జాతీయ ఏఐ ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో డాన్ బాస్కో ఏఐ అకాడమీని ప్రారంభించినట్లు వెల్లడించారు.బండ్లగూడ జాగీర్‌లోని కిస్మత్‌పూర్ డాన్ బాస్కో ప్రావిన్షియల్ హౌస్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అకాడమీ ప్రారంభాన్ని ప్రకటించి, సంబంధిత బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ప్రముఖ ఏఐ శిక్షణ సంస్థ సార్క్-టెక్ భాగస్వామ్యంతో ఈ అకాడమీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.హైదరాబాద్‌ను ప్రధాన కేంద్రంగా చేసుకుని విద్యార్థులకు ఆధునిక ఏఐ నైపుణ్యాలతో పాటు ఆంగ్ల సంభాషణ, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ అందించనున్నట్లు ఫాదర్ థామస్ శాంటియాగో వివరించారు.ఏఐ రంగంలో ఆసక్తి ఉన్న వివిధ విభాగాల విద్యార్థుల కోసం ప్రత్యేక కోర్సులను రూపొందించినట్లు తెలిపారు. 'ఏఐ ఫర్ నాన్-ఏఐ పీపుల్' పేరుతో 30 గంటల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. కామర్స్, ఆర్ట్స్, మేనేజ్‌మెంట్, సైన్స్ విద్యార్థులకు కోడింగ్ అవసరం లేకుండానే ప్రాంప్టింగ్, జనరేటివ్ ఏఐ టూల్స్, స్టార్టప్ పిచ్‌లపై శిక్షణ ఇస్తారు.అదేవిధంగా కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం 40 గంటల 'ఏజెంటిక్ ఏఐ ఫర్ సీఎస్ స్టూడెంట్స్' కోర్సును అందించనున్నారు. ఇందులో ప్రాక్టికల్‌గా ఏఐ ఏజెంట్ల రూపకల్పన, వాటి అభివృద్ధి, డిప్లాయ్ మెంట్ పైప్రత్య క్షశిక్ష ణఇ వ్వను న్నారు.ఉపాధ్యాయులు, మహిళా పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువతకు ఏఐపై అవగాహన, నైపుణ్యాలు పెంపొందించేందుకు రాబోయే 90 రోజుల్లో 10 ఆఫ్‌లైన్ బూట్‌క్యాంప్‌లు నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్పొరేట్, స్టార్టప్ రంగాలకు చెందిన 15 మంది నిపుణులతో మెంటార్ ప్యానెల్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి విద్యార్థికి 'డిజిటల్ జాబ్-రెడీనెస్ పాస్‌పోర్ట్' అందించనున్నట్లు వెల్లడించారు.ఏఐ సాంకేతికతను కేవలం కంప్యూటర్ విద్యార్థులకే పరిమితం చేయకుండా అన్ని విద్యా విభాగాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం, నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం అకాడమీ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాన్ బాస్కో ఏఐ అకాడమీ డైరెక్టర్ ఫాదర్ శరత్, బర్డి రెక్టర్ ఫాదర్ నోయల్ మాదిశెట్టి, అమ్డెడ్ ఏఐ మెంటార్ డాక్టర్ మహేష్ కుమార్, సార్క్ డైరెక్టర్ లీనా ఇరుదయ మేరీ తదితరులు పాల్గొన్నారు. కోర్సులకు సంబంధించిన ఇతర వివరాలు, ఉచిత దరఖాస్తుల కోసం 8977005126 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు.

## కాజీపేటలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ శంకుస్థాపన.

### డిప్యూటీ సీఎం భట్టి తో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్11(లోకల్ గైడ్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కాజీపేట లోనీ పెద్దబడి ప్రాంగణంలో నూతనంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో,స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపీ కడియం కావ్య తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.అనంతరం రాష్ట్ర టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ నామిండ్ల శ్రీనివాస్ కుమార్తె డా. మౌనిక హనుమకొండ నక్కలగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన మైరా క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ డాక్టర్ మౌనిక కి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రెడ్ క్రాస్ డైరెక్టర్ ఈవీ శ్రీనివాస్ కుమార్తె వివాహ సందర్భంగా శ్రీనివాస్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారి కుమార్తెను ఆశీర్వదించారు. అనంతరం నియోజకవర్గంలోని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కూడా చైర్మన్ గుండు సుధారాణి, హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ సిలువేరు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, చైర్మన్లు,సర్పంచులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ జోన్‌లో ఘనంగా పీఎం స్వనిధి మహోత్సవ్

### 320 మంది వీధి వ్యాపారుల భాగస్వామ్యం.. మహిళలు, దివ్యాంగులకు ప్రత్యేక గుర్తింపు




**గండిపేట, నవంబర్ 11 (లోకల్ గైడ్):** రాజేంద్రనగర్ జోన్ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో పీఎం స్వనిధి మహోత్సవ్ కార్యక్రమాన్ని బండ్లగూడలోని ప్రైడ్ ఓఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సుమారు 320 మంది వీధి వ్యాపారులు పాల్గొన్నారు. పీఎం స్వనిధి పథకం ద్వారా లబ్ధి పొందిన వీధి వ్యాపారుల విజయాలను తెలియజేసేలా రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని అరు సర్కిళ్ల వారీగా ఫొటో గ్యాలరీ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అలాగే వీధి వ్యాపారులు ఏర్పాటు చేసిన స్టాళ్లతో ఫుడ్ స్ట్రీట్ ఫెస్టివల్ నిర్వహించారు. పీఎం స్వనిధి పథకం కింద రుణాలు పొంది, వాయిదాలను సక్రమంగా తిరిగి చెల్లించిన 24 మంది వీధి వ్యాపారులను ఈ సందర్భంగా గుర్తించారు. ముఖ్యంగా మహిళా వీధి వ్యాపారులు, దివ్యాంగులు తమ వ్యాపారాల ద్వారా సాధించిన ప్రగతి, వారి విజయగాథలను కార్యక్రమంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఎల్.పి. మల్లయ్య, పి. పాపయ్య, వి. సురేందర్, అహ్మద్ సైఫుల్లా, అరుణకుమారి, ప్రాజెక్ట్ అధికారులు వై. కరుణాకర్, యుగంధర్ రెడ్డి, స్వాతి తదితర కమ్యూనిటీ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటప్ల రెండెన్న



## పీసీపీఎన్‌డీటీ చట్టం అమలుపై
## ప్రైవేట్ ఆసుపత్రుల, స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీలు





**వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, నవంబర్11(లోకల్ గైడ్ న్యూస్) :** వరంగల్ జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పీసీపీఎన్‌డీటీ చట్టం అమలులో భాగంగా బుధవారం రోజున వరంగల్ జిల్లాలోని కాశీబుగ్గ, ఎల్ బి నగర్,గాయత్రి కాలనీ ఏరియా లో గల ఏడు ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ కేంద్రాలను జిల్లా ఉన్నతాధికారుల కమిటీ సభ్యులు తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో వరంగల్ ఆర్డీఓ సుమ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజిరెడ్డి, ఎంహెచ్ఎన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సాజిదా , అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరశురాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రతి స్కానింగ్ కేంద్రంలోని రికార్డులు, రిజిస్టర్లు, యంత్రాల నిర్వహణ, చట్టపరమైన నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించకూడదని, శిశువు ఆడా, మగా అనే విషయాన్ని తల్లిదండ్రులకు లేదా ఇతరులకు వెల్లడించకూడదని వైద్యులు, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు స్పష్టంగా సూచించారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆల్ ఇండియా కిసాన్ రైతు
## మహాసభలను జయప్రదం చేయండి: గంగాదేవి సైదులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 11 (లోకల్ గైడ్) :** నల్లగొండలో ఈనెల 15 నుంచి 18 వరకు జరిగే ఆల్ ఇండియా కిసాన్ రైతు మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగదేవి సైదులు కోరారు. బుధవారం మండలంలోని చిన్న కొండూరు, పెద్ద కొండూరు, మందోళ్ళ గూడెం, కుంట్ల గూడెం, నేలపట్ల వివిధ గ్రామాలలో పర్యటించి ఆల్ ఇండియా కిసాన్ రైతు మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. 15న జరిగే భారీ బహిరంగ సభకు కార్మికులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్, మండల కమిటీ సభ్యులు యనమల సంజీవ, కంచర్ల రాజు, ఉపసర్పంచ్ దబ్బటి బక్కయ్య ,కంచర్ల రాజు, పార్టీ నాయకులు బుడ్డి కృష్ణం, గుర్రం ప్రమోద్ కుమార్, బుట్టి సావిత్రి, కుర్లపల్లి సైదులు, బుట్టి సత్యం, పడక చిరంజీవి, కంచర్ల రూపమ్మ, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని బూత్ స్థాయి లో పటిష్టం చేయాలి
### రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మధుకర్,ఎం పి అరుణ




**నారాయణపేట నవంబర్ 11:** నారాయణపేట జిల్లాలో బిజెపిని బూత్ స్థాయి లో పటిష్టం చేయాలనీ బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మధుకర్,పార్లమెంట్ సభ్యులు డి కే అరుణ నూచించారు.బుధవారం నారాయణపేట జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్ అధ్యక్షతన జరిగిన జిల్లా బీజేపీ పదాధికారుల సమావేశానికి ముఖ్య అతిథులు గా రాష్ట్ర బీజేపీ సంస్థాగత కార్యదర్శి మధుకర్, తమిళనాడు బీజేపీ సహ ఇంచార్జ్, ఎంపీ డీకే అరుణ,బీజేపీ ప్రధాన కార్యదర్శి గౌతం రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబూత్ స్థాయిలో బలంగా పనిచేస్తేనే అధికారంలోకి రావడం సాధ్యం అన్నారు. నారాయణపేట జిల్లాలో బీజేపీ బలోపేతం చేసి నారాయణపేట, మక్తల్, కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గాలలో బీజేపీ జెండా ఎగురవేయాల న్నారు.స్థానిక నాయకత్వం బలంగా పని చేసి, ప్రజల్లో విశ్వాసం కలిగిస్తేనే ప్రజలు గెలిపిస్తారన్నారు.ప్రజలకు బీజేపీ అండగా ఉందని భరోసా కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయాలనీసూచించారు.బీజేపీ కార్యకర్తలు ప్రచారం చేయకపోతే కాంగ్రెస్ ప్రభు త్వం చేసిన అభివృద్ధి గా చెప్పుకుంటున్నారనీ అన్నారు.కేంద్రం నిధులతో నే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందనీ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైన ప్రతి పైసా ప్రజలకు వివరించాలనీ సూచించారు.హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా వైఫల్యం చెందిందనీ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాల పై పోరాటం చేయాలనీ సూచించారు. రాష్ట్రంలో బీజేపీ సర్కార్ ఏర్పాటే లక్ష్యంగా, ప్రతి కార్యకర్త సంకల్పం తీసుకొ ని పని చేయాలనీ పిలు పునిచ్చారు.ఎన్నికలకు కేవలం రెండేళ్ల సమయం మాత్రమే మిగిలి ఉందనీ బీజేపీ అధికారంలోకి రావా లని ప్రజలు పెద్ద ఎత్తున ఆశిస్తున్నారన్నారు.రాష్ట్రంలో బి ఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలను ప్రజలు చూశారు. బీజేపీ కి అవకా శం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనీ అన్నా రు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఎన్రోల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలనీ సూచించారు.ఈ సూచనలను ప్రతి కార్యకర్త సీరియస్ గా తీసుకోవాల న్నారు.ఈ సమావేశంలో జిల్లా బీజేపీ పదాధికా రులు, ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు,వివిధ మోర్చలఅధ్యక్షులు,మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## యువత ప్రతిభకు యువజన ఉత్సవాలు వేదిక.
### అన్ని రంగాల్లో యువత రాణించాలి.
### నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.






**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి యువజన ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు . నల్లగొండ పట్టణంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన జిల్లా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు 2026-27 కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యువత తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఇలాంటి కార్యక్రమాలు మంచి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు. విద్యతో పాటు కళలు, సాంస్కృతిక రంగాల్లోనూ యువత రాణించాలని ఆకాంక్షించారు.నేటి యువత దేశ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసే శక్తిగా ఎదగాలని ,ప్రతి ఒక్కరు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి నల్లగొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. యువతకు అవసరమైన ప్రోత్సాహం అవకాశాలు కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని మేయర్ పేర్కొన్నారు.యువత సాధించే విజయాలే సమాజాభివృద్ధికి పునాది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,డిప్యూటీ మేయర్ మహమ్మద్ అప్రఫ్ అలీ అమీర్, ఆర్డీవో అశోక్ రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎండి అక్బర్ అలీ, కళాశాల ప్రిన్సిపల్, పలువురు కార్పొరేటర్లు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండకు 480 ఇందిరమ్మ టవర్స్ ఇండ్లు మంజూరు.
### ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు 480 ఇందిరమ్మ టవర్స్ ఇళ్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో 579 విడుదల చేయడం పట్ల నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నల్లగొండ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సొంత ఇల్లు లేని పేద,ఆర్థికంగా బలహీన వర్గాల కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ టవర్స్ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు నల్లగొండ పట్టణంలోని అర్హులైన పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయం రూ. 8:50 లక్షలుగా నిర్ణయించగా అర్హులైన లబ్ధిదారులకు రూ. 5లక్షల సబ్సిడీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వెల్లడించారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నల్లగొండ పట్టణ అభివృద్ధి తో పాటు పేదల సొంతింటి కలనం సాకారం చేసేందుకు కృషి చేస్తుందన్నారు.

## భూ పునఃసర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా,
## పారదర్శకంగా పూర్తి చేయాలి..



**(లోకల్ గైడ్11 కామారెడ్డి టౌన్ ) :** పోతారం గ్రామంలో గ్రామ సరిహద్దుల గుర్తింపుతో పునఃసర్వే ప్రక్రియ ప్రారంభం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పోతారం గ్రామంలో బుధవారం భూ పునఃసర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి హాజరై గ్రామ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, భూ పునఃసర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. సర్వే అధికారులు సమాచారం ఇచ్చిన వెంటనే రైతులు తమ భూములకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు, ఇతర అవసరమైన భూ పత్రాలతో సర్వేకు హాజరై అధికారులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. రైతులందరూ సహకరిస్తే పునఃసర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయవచ్చని తెలిపారు. భూ సరిహద్దుల విషయంలో స్పష్టత తీసుకురావడం, భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడమే పునఃసర్వే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, పాల్వంచ, మండల సర్వేయర్, గ్రామ పంచాయతీ అధికారి (ఛార్జ్), పోతారం మరియు భవానీపేట గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## శాంతిఖనీ గనిపై ఘనంగా 5వ వార్షికోత్సవం..



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బెల్లంపల్లి శాంతిఖని మైన్‌లో మహాలక్ష్మి గణపతి సహిత మైసమ్మ తల్లి 5వ వార్షికోత్సవ వేడుకలకు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బుధవారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులు కార్మికేతర్లు ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణవేణి,తిరుమలవాసు, రమేష్,మైన్ ఫీట్ సెక్రటరీ కిరణ్,మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ సంపత్,విజయ్,సుందర్ రావు,శ్రీనివాస్, వెంకటేష్, రమణ,సత్యనారాయణ,శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు,నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం సేవలు చిరస్మరణీయం...
### జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,స్వాతంత్ర్య సమరయోధుడు,గొప్ప విద్యావేత్త, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.బుధవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి,అధికారులతో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతు మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశ విద్యారంగ అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయులలో ఒకరని,స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు,స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి విశేష కృషి చేశారని తెలిపారు.దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్య అందుబాటులో ఉండాలని,పేద,బడుగు,బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్కరణలకు శ్రీకారంచుట్టారని తెలిపారు.ఉన్నత విద్య, సాంకేతిక విద్య,పరిశోధన రంగాల అభివృద్ధికి ఆజాద్ చేసిన కృషి దేశ ప్రగతికి ఎంతో దోహదపడిందని తెలిపారు.విద్య అనేది కేవలం ఉద్యోగం పొందేందుకు మాత్రమే కాకుండా,వ్యక్తిత్వ వికాసానికి,సామాజిక సమానత్వానికి,దేశాభివృద్ధికి ప్రధాన సాధనమని ఆజాద్ భావించారని తెలిపారు.మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు విద్యకు ప్రాధాన్యతనిస్తు,సమ సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు.

## ఆలేరు వ్యవసాయ మార్కెట్ లో
## నూతన గోదాంను ప్రారంభించిన ఎమ్మెల్యే: బీర్ల ఐలయ్య




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ఆలేరు నవంబర్ 11 (లోకల్ గైడ్) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో 2500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో నూతనంగా నిర్మించిన గోదాం ను తె లంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వంలో రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించిన ఈ గోదాము రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ చేసుకోవడానికి, పంటను వర్షాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాల నుంచి కాపాడుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన సమయంలో ఈ గోదాము ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రజాపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గోదాం ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు .ఎలనీ నో ప్రభావం వలన రైతులు ఆరుతడి పంటలు పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా జాతీయ మైనారిటీ దినోత్సవ వేడుకలు..



**( లోకల్ గైడ్ 11నవంబర్ కామారెడ్డి టౌన్ ) :** మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం అదనపు కలెక్టర్ వి. విక్టర్ కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ 138వ జయంతి సందర్భంగా జాతీయ మైనారిటీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ అదనపు కలెక్టర్ వి. విక్టర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన సేవలు, స్వతంత్ర భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగ అభివృద్ధికి ఆయన అందించిన విశేష కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో విద్యావ్యాప్తికి, సమాన అవకాశాల కల్పనకు ఆయన వేసిన పునాదులు నేటికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, జాతీయ మైనారిటీ దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకునే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ అధికారులు, సిబ్బంది ప్రజలకు నిబద్ధతతో సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ శశికుమార్, టీజీఓ కార్యదర్శి సాయిరెడ్డి, ఉర్దూ అధికారి అర్షద్ అలీ, జూనియర్ అసిస్టెంట్లు సాయిలు, సత్యం, డీఈఓలు ఇర్ఫాన్, ఇక్రమ్, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు
### -హైదరాబాద్ లో పూర్తవ్వగానే జిల్లాల్లో
### -మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం సచివాలయంలో మంత్రిని కలిసి, ఇటీవల జరిగిన తమ సంఘ రాష్ట్ర కార్యవర్గ తీర్మానాలతో కూడిన వినతి పత్రాన్ని అందించింది. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయంలో ఇటీవల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన సానుకూల ప్రకటనపై తమ సంఘ కార్యవర్గ సమావేశం కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఈ ప్రక్రియను వేగవంతం చేసి జర్నలిస్టుల్లో నెలకొన్న ఆందోళనకు తెరదించాలని

ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసినట్లు విరాహత్ అలీ, రాంనారాయణలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే మరో ప్రధాన సమస్య అయిన ఆరోగ్య పథకాన్ని అమలు చేసి, జర్నలిస్టుల ప్రాణాలకు ప్రభుత్వం భద్రతా కల్పించాలని తమ సంఘం చేసిన తీర్మానాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

దీనిపై మంత్రి స్పందిస్తూ ముందుగా హైదరాబాద్ లో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, త్వరలోనే ఇళ్ల స్థలాలు అందిస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే జిల్లాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడతామని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేసారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.రాజేష్ లు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి షార్ట్ ఫిల్మ్ పోటీల్లో తృతీయ స్థానం...
### దర్శకుడు నాగరాజును సన్మానించిన సీపీ అంబర్ కిషోర్ ఝా..




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం,పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా తెలంగాణ పోలీస్ శాఖ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ షార్ట్ ఫిల్మ్ పోటీల్లో రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,అడిషనల్ డీసీపీ కె శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎంపిక చేసి పంపిన భరోసా షార్ట్ ఫిల్మ్ తృతీయ స్థానం సాధించింది.మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన చిత్ర దర్శకుడు పొట్టాల నాగరాజు దర్శకత్వంలో రూపొందించిన భరోసా షార్ట్ ఫిల్మ్ రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించడం పట్ల రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బుధవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అంబర్ కిషోర్ ఝా చిత్ర దర్శకుడు నాగరాజు ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతు సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజల రక్షణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు వారి సమస్యలకు పరిష్కారం చూపడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల్లో పోలీస్ శాఖ పట్ల నమ్మకం,భరోసాను మరింత పెంపొందించే విధంగా షార్ట్ ఫిల్మ్‌లను రూపొందించాలని సీపీ సూచించారు.ముఖ్యంగా సైబర్ నేరాలు,ట్రాఫిక్ నిబంధనలు,గంజాయి ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన చైతన్యం కలిగించేలా నాణ్యమైన షార్ట్ ఫిల్మ్‌లను ప్రొఫెషనల్ స్థాయిలో రూపొందించాలని తెలిపారు.సృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించే చిత్రాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని సీపీ పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సందేశాత్మక చిత్రాలను రూపొందించి పోలీస్ శాఖకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని చిత్ర దర్శకుడిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐబీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి



# అమిత్ షా విశాఖ పర్యటన రద్దు

### విశాఖపట్నంలో రేపు ప్రారంభం కానున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు

### అనివార్య కారణాలతో అమిత్ షా పర్యటన రద్దు

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్




విశాఖపట్నం వేదికగా గురువారం ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు కావడం లేదు. అనివార్య కారణాల వల్ల ఆయన విశాఖ పర్యటన రద్దయినట్లు కేంద్ర హోంశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సమాచారం అందించింది. దీంతో అమిత్ షా స్థానంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నవంబర్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నారు. సీఐఐ, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని డీపీఐఐటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేశాయి. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది. దీనికి దాదాపు 58 దేశాల నుంచి దౌత్యవేత్తలు, అంతర్జాతీయ పారిశ్రామిక ప్రముఖులు హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సుకు కో-ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న జరిగే ముగింపు సమావేశానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

# వైట్‌కాలర్ జాబ్స్‌కు ఏఐ ముప్పు.. బ్లూకాలర్‌కు ఢోకా లేదు: సీఎం రేవంత్

### విద్య, ఉపాధి అవకాశాలకు ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నామన్న రేవంత్

### ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నామని వెల్లడి

### విద్య, నీటిపారుదలకు నెహ్రూ బలమైన పునాదులు వేశారని వ్యాఖ్య

### మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి వల్లే భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో ఉన్నారని వెల్లడి

### మైనారిటీల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ




తెలంగాణలో విద్య, ఉపాధి అవకాశాల మెరుగుదలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీ) మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక వసతులతో స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. బంజారాహిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో నిర్వహించిన జాతీయ విద్య, మైనార్టీల సంక్షేమ దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశంలో విద్య, నీటిపారుదల రంగాల అభివృద్ధికి తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బలమైన పునాదులు వేశారని సీఎం పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను తొలి విద్యాశాఖ మంత్రిగా నియమించి, యూనివర్సిటీలు, ఐఐటీల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆ ప్రయత్నాల ఫలితంగానే భారతీయులు ప్రపంచ ప్రఖ్యాత సంస్థల్లో ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. సాంకేతికత వేగంగా మారుతున్న నేపథ్యంలో కంపెనీల అవసరాలకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రభావంతో వైట్‌కాలర్ ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉందని, బ్లూకాలర్ ఉద్యోగాలకు మాత్రం ఆ ప్రమాదం లేదని అభిప్రాయపడ్డారు. మరోవైపు మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని గుర్తుచేశారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల విషయంలో బీజేపీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చామని రేవంత్‌రెడ్డి తెలిపారు. క్రికెటర్ సిరాజ్‌కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామని గుర్తుచేశారు. మీరాలం చెరువుపై రూ.600 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. మూసీ అభివృద్ధి పూర్తయితే పాతబస్తీకి పర్యాటకుల రాక పెరుగుతుందని, నగరంలో నైట్ ఎకానమీకి ఊతం లభిస్తుందని చెప్పారు. ఎస్ఐఆర్ పేరుతో పేదలు, మైనార్టీలు, ఎస్టీల ఓట్లు తొలగిస్తున్నారని బీజేపీపై ఆరోపణలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మోదీని ఓడించడమే కాంగ్రెస్ లక్ష్యమని స్పష్టం చేశారు.

# 2024తో పోలిస్తే స్థానిక పోరులో వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది: జగన్

### తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాల నేతలతో జగన్ కీలక భేటీ

### స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని ఆరోపణ

### ఎన్నికల నిర్వహణలో సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం



ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి ప్రభుత్వం తీవ్ర అక్రమాలకు పాల్పడిందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ఎన్నికల అక్రమాల్లో చంద్రబాబు సరికొత్త ఆవిష్కరణలు తీసుకొచ్చారంటూ వ్యంగ్యం ప్రదర్శించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పలు జిల్లాలకు చెందిన పార్టీ నేతలతో జగన్ ఈరోజు సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తీరు, ఫలితాలపై నేతలతో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ... "చంద్రబాబు ప్రభుత్వం చేసిన అక్రమాలను ప్రజలంతా చూశారని, వాస్తవాలను ప్రజలు కూడా బాగా అర్థం చేసుకున్నారని" పేర్కొన్నారు. ఎన్నికలు ఏమాత్రం సజావుగా జరిగి ఉన్నా వైసీపీకి అనుకూలంగా ఇంకా భారీగా ఓటింగ్ శాతం నమోదయ్యేదని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి నామినేషన్లు, పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అడ్డంకులు సృష్టించి అక్రమాలకు తెగబడ్డారని ఆరోపించారు. అన్ని రకాల అవకతవకలు, దాడులు జరిగినప్పటికీ వైసీపీకి ప్రజా మద్దతు తగ్గలేదని జగన్ స్పష్టం చేశారు. "2024 ఎన్నికలతో పోలిస్తే వైసీపీ ఓటింగ్ శాతం పెరిగింది" అని ఆయన వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలోనూ అరాచకాలు, అన్యాయాలు చోటుచేసుకున్నప్పటికీ పార్టీ ఓటింగ్ శాతం పెరగడం వైసీపీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు స్పష్టమైన నిదర్శనమని జగన్ వ్యాఖ్యానించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమించిన నేతలు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# విద్యతోనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారు.

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** విద్యతోనే వ్యక్తి జీవితంలో సామాజికంగా,విద్యాపరంగా,ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగవచ్చని,విద్యార్థులు క్రమశిక్షణ,అంకితభావం నిరంతర సాధనతో తమ లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేటలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాల వార్షిక క్రీడా దినోత్సవ కార్యక్రమానికి ఆర్సిఓ శ్రీధర్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రధానమంత్రి శ్రీ మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల,బాలుర జూనియర్ కళాశాలలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఈనెల16వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రభుత్వం విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి,ప్రభుత్వ,గురుకుల పాఠశాలలలో






మెరుగైన వసతుల కల్పనకు,విద్యా ప్రమాణాల పెంపుదల,విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధమిక ఇస్తుందని తెలిపారు.జిల్లాలో 3యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు.ఒక్కో పాఠశాలను సుమారు 200కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించినట్లు తెలిపారు.ఈ పాఠశాలలలో ఒక్కొక్కటిలో సుమారు 2వేల 600మంది చొప్పున మొత్తం 7వేల 800 మంది విద్యార్థులకు వసతి కల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుతం తాత్కాలిక భవనాలలో అద్దె భవనాలలో కొనసాగుతున్న మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలకు నూతన భవనాల కేటాయింపులో ప్రాధాన్యతనిచ్చి,విద్యార్థులకు మెరుగైన తరగతి గదులు,వసతి గృహాలు,ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని విద్యార్థులు తమ జీవితంలో విద్య ప్రాధాన్యతను గుర్తించాలని,ఆర్థికంగా ఎదగడానికి మూలధనం,భూమి వంటి ఆస్తులు ఒక మార్గమైతే,సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యే అత్యంత శక్తివంతమైన సాధనమని తెలిపారు.విద్య ద్వారా అపారమైన జ్ఞానం,ఆత్మవిశ్వాసం,అవకాశాలు లభిస్తాయని,పుట్టుకతోనే అన్ని సౌకర్యాలు కలిగిన వారితో సైతం పోటీపడి విజయం సాధించే శక్తిని విద్య అందిస్తుందని తెలిపారు.విద్యార్థులు తమకు లభిస్తున్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటు చదువుపై పూర్తి దృష్టి సారించాలని,విద్య మాత్రమే తమ జీవితాలను మార్చగలదనే విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలని సూచించారు.సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని,క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ,సమన్వయం,జట్టు స్ఫూర్తి,నాయకత్వ లక్షణాలు అలవడతాయని,భవిష్యత్తులో ఎదురయ్యే వివిధ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు దోహదపడతాయని తెలిపారు.క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు కేవలం పాల్గొనడానికే పరిమితం కాకుండా సాధనలో నిబద్ధత క్రమశిక్షణ,పరస్పర సమన్వయం ప్రదర్శించాలని సూచించారు.మార్చ్‌ఫాస్ట్‌లో కూడా ప్రతి విద్యార్థి ఒకే విధమైన అడుగులు వేస్తు,సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ఏదైనా పనిని శ్రద్ధగా బాధ్యతగా నిర్వహిస్తున్నారనే అంశం వారి వ్యక్తిత్వాన్ని,అంకితభావాన్ని తెలియజేస్తుందని వివరించారు.ఉద్యోగ ఎంపికలు,పోటీ పరీక్షలు,ప్రైవేటు రంగాలలో అవకాశాలు పొందడంలో వ్యక్తుల క్రమశిక్షణ,చురుకుదనం,నమన్వయం,నేర్చుకోవాలనే ఆసక్తి,అంకితభావం కీలకమని తెలిపారు.విద్యార్థులు ఏ పని చేపట్టినా పూర్తి నిబద్ధతతో,కష్టపడి పనిచేస్తు నిరంతరం సాధన చేసినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి డిప్యూటీ తహసిల్దార్ శ్రావణితో కలిసి జిఓ నంబర్ 76,58,59 క్రింద వచ్చిన దరఖాస్తులు,భూ భారతి కార్యక్రమం,భూముల రీ సర్వేకళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.

# ఎల్ నినో పరిస్థితులలో వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ఎల్ నినో పరిస్థితులలో బియ్యం వ్యాపారులు మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం భీమారం మండల కేంద్రంలో సమత రైస్ డిపో వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు,జిల్లా పౌర సరఫరాల అధికారి వేణుగోపాల్,మండల తహసిల్దార్ సదానందం లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఎల్ నినో ప్రభావం వల్ల ప్రస్తుతం మార్కెట్ లో నెలకొని ఉన్న పరిస్థితుల నేపథ్యంలో బియ్యం వ్యాపారులు,ట్రేడర్లు అందరు మానవతా దృక్పథంతో వ్యవహరిస్తు ప్రజలకు బియ్యం ధరలను అందుబాటులో ఉంచాలని,తనిఖీల కోసం వచ్చే బృందాలకు వ్యాపారులు,ట్రేడర్లు సహకరించాలని తెలిపారు.26 కిలోల బిపిటి బియ్యం1వేయి 352,బిపిటి స్టీమ్ బియ్యం1వేయి 482,బిపిటి పాత బియ్యం1వేయి 638,హెచ్ఎంటి పాత బియ్యం 1వేయి 950రూపాయలు,జెఎస్ఆర్ పాత బియ్యం1వేయి 976 చొప్పున అవుట్ లెట్ ద్వారా నిబంధనల ప్రకారం విక్రయించాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం చెన్నూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్,గాంధీ చౌక్ లలో శ్రీలక్ష్మీ ట్రేడర్స్ రైస్ డిపో,దేవుడా రైస్ డిపోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బియ్యం విక్రయ కేంద్రాలను మండల తహసిల్దార్ మల్లికార్జున్,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు.మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల పురోగతిని





పరిశీలించారు.నిర్మాణ పనులను నిర్ణీత ప్రమాణాలతో నాణ్యతకు ప్రాధాన్యతనిస్తు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.పనులలో ఎలాంటి జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని,అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజు భోజనం అందించాలని,భోజనం నాణ్యత,వంటశాల పరిసరాలు,పరిశుభ్రత తదితర అంశాలను సమర్థవంతంగా చేపట్టాలని తెలిపారు.విద్యార్థినులకు నిర్ణీత మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని,ఆహార పదార్థాల తయారీలో పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు.మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి జిఓ 76,58,59 క్రింద వచ్చిన దరఖాస్తులు,భూ భారతి కార్యక్రమం,భూముల రీ సర్వే,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించి,పరిష్కారానికి అవసరమైన చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు.రీ సర్వేకు సంబంధించిన పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని,భూ రికార్డుల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి,అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు మంజూరు చేసేందుకు అవసరమైన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని,నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# తెలంగాణ నుంచి బయల్దేరిన 'కారు' ఢిల్లీకి చేరగానే 'కమలం' పువ్వుగా మారిపోతోంది: సీఎం రేవంత్ రెడ్డి

### బీజేపీని ఎదుర్కొనే శక్తి కాంగ్రెస్‌కు మాత్రమే ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి

### గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీకి రేవంత్ సవాల్

### పాతబస్తీ అభివృద్ధి, మూసీ నైట్ ఎకానమీ ప్రాజెక్టులకు ప్రాధాన్యం

### ఏఐ ప్రభావం దృష్ట్యా నైపుణ్యాభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని వెల్లడి



దేశంలో భారతీయ జనతా పార్టీని (బీజేపీ) సమర్థవంతంగా ఎదుర్కొనే సత్తా, బలం కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా నిర్వహించిన 'జాతీయ విద్యా దినోత్సవం', 'మైనార్టీ సంక్షేమ దినోత్సవం' వేదుకల్లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీకి బీఆర్ఎస్ మిత్రపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణ గల్లీల నుంచి బయలుదేరే 'కారు' గుర్తు.. ఢిల్లీ చేరేసరికి బీజేపీ 'కమలం' పువ్వుగా మారిపోతోందని ఆయన చమత్కరించారు. కేంద్రంలో బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం కొనసాగిస్తోందని విమర్శించారు. మైనార్టీల విద్య, ఉద్యోగ రిజర్వేషన్లను అడ్డుకోవాలని బీజేపీ చూస్తోందని సీఎం మండిపడ్డారు. పేద మైనార్టీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రద్దు చేయాలని బీజేపీకి ఏ దేవుడు చెప్పాడని ఆయన ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని గుర్తుచేశారు. మైనార్టీ రిజర్వేషన్లను తొలగిస్తామని ప్రగల్భాలు పలుకుతున్న బీజేపీ.. చేతనైతే ముందుగా ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఆ రిజర్వేషన్లను రద్దు చేసి చూపించాలని ఆయన సవాల్ విసిరారు. పేదలకు, మైనార్టీలకు ఓటు హక్కు కల్పించి రాజకీయంగా బలోపేతం చేసింది కాంగ్రెస్ పార్టీ అయితే, బీజేపీ వ న్రాత్రం వారి హక్కులను కాలరాయాలని కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మైనార్టీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యతనిస్తోందని సీఎం చెప్పారు. పాతబస్తీలోని సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించే బాధ్యతను తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. పాతబస్తీలో మెట్రో రైలు పనులను ప్రభుత్వం శరవేగంగా ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ద్వారా పాతబస్తీకి చారిత్రక పూర్వవైభవాన్ని తీసుకొస్తామని, మూసీ నదీ పరివాహక ప్రాంతంలో 'నైట్ ఎకానమీ'ని అభివృద్ధి చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. దేశంలో పారిశ్రామిక శిక్షణ సంస్థలకు (ఐటీఐ) మౌలానా అబుల్ కలాం ఆజాద్ బలమైన పునాది వేశారని సీఎం గుర్తుచేశారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా (ఏటీసీ) అప్‌గ్రేడ్ చేసిందని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత విస్తరిస్తున్న వేళ, సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు తగ్గుముఖం పట్టే సూచనలు కనిపిస్తున్నాయని హెచ్చరించారు. భవిష్యత్తులో ఏఐ రీప్లేస్ చేయలేని 'బ్లూ కాలర్' ఉద్యోగాల కల్పనకు తమ ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. సరైన నైపుణ్యాలు ఉంటే బ్లూ కాలర్ జాబ్స్ రంగంలో అవకాశాలకు కొరత ఉండదన్నారు. యువతలో నైపుణ్యాలు, క్రీడలను ప్రోత్సహించేందుకే ఇప్పటికే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ', 'స్పోర్ట్స్ యూనివర్సిటీ'లను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు నాణ్యమైన విద్య, నైపుణ్యాలు అందించాలని, విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని పిలుపునిచ్చారు.రాజకీయంగానూ మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందని సీఎం తెలిపారు. గతంలో గులాం నబీ ఆజాద్ నుంచి షబ్బీర్ అలీ వరకు అనేక మంది నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించామని, ప్రస్తుతం మాజీ క్రికెటర్ మహమ్మద్ అజహరుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడంతో పాటు షబ్బీర్ అలీని ప్రభుత్వ సలహాదారుగా నియమించామని గుర్తుచేశారు. అంతేకాకుండా రాష్ట్రానికి ఖ్యాతి తెచ్చిన బాక్సర్ నిఖత్ జరీన్, క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ వంటి మైనార్టీ క్రీడాకారులకు భారీ నగదు ప్రోత్సాహకాలతో పాటు గ్రూప్-1 స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలను అందించి గౌరవించిన విషయాన్ని ప్రస్తావించారు. దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విద్య, సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చారని, విద్యారంగాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి కొనియాడారు. దేశ సమగ్ర విద్యా విధాన రూపకల్పనలో ఆజాద్ పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి శంకర్రెడ్డి ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



# జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి



నూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లో ఉగ్రదాడి జరిగింది. కుల్గామ్‌లో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఉగ్రవాదుల కాల్పులను సీఆర్‌పీఎఫ్ జవాన్లు తిప్పికొడుతున్నారు. సీఆర్‌పీఎఫ్ క్యాంప్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడ్డ వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు గాలింపు చర్యలు చేపట్టాయి. కుల్గాం జిల్లాలోని మీర్ బజార్ సమీపంలో ఉన్న అథ్రాన్ వద్ద ఈ దాడి జరిగింది. జమ్మూ కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఈ మధ్యాహ్నం భద్రతా సిబ్బందిపై గుర్తు తెలియని మోటార్ సైకిల్‌పై వచ్చిన దుండగులు కాల్పులు జరపడంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) సిబ్బంది గాయపడ్డారు," అని సీఆర్‌పీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. "మధ్యాహ్నం 2.15 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. దుండగులు సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై కాల్పులు జరిపి అక్కడి నుంచి పారిపోయారు. గాయపడిన సిబ్బందిని చికిత్స కోసం అనంతనాగ్ జిల్లాలోని ఆసుపత్రికి తరలించారు," అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దాడి చేసిన వారి కోసం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించారు. గాయపడిన ముగ్గురు భద్రతా సిబ్బందిని రాకేష్ దాస్, సంతోష్ చంద్రు , సోమ్‌వీర్ సింగ్‌గా గుర్తించారు. ఈ కాల్పుల్లో దాస్ ఎడమ కాలికి, చంద్రు పొట్ట, వెన్నెముక భాగాల్లో, అలాగే సోమ్‌వీర్ సింగ్ ఎడమ చేతికి గాయాలయ్యాయి. ప్రథమ చికిత్స అనంతరం ఈ ముగ్గురికి ఎలాంటి ప్రమాదం లేదని సమాచారం.

## దీపావళి కాలుష్యం.. యోగి సంచలన వ్యాఖ్యలు




నూఢిల్లీ: "అవినీతి చేసేవారిని ఎవరూ ప్రశ్నించరు.. దీపావళి బాణసంచా మాత్రమే కొందరికి సమస్య" అంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దీపావళి వేడుకల్లో టపాసులు కాల్చడాన్ని యోగి ఆదిత్యనాథ్ సమర్థించారు. దీపావళి సందర్భంగా టపాసులు కాల్చడం వల్ల కొంత కాలుష్యం ఏర్పడినా.. అది కొంతకాలానికి తగ్గిపోతుందని వ్యాఖ్యానించారు. అయితే, అవినీతి కారణంగా వ్యవస్థ మొత్తం కలుషితమవుతున్నప్పుడు ఎవరూ ఎందుకు ప్రశ్నించడం లేదంటూ నిలదీశారు. దీపావళి వేడుకలపై తమ ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించలేదని.. ప్రజలు పండుగను పూర్తి ఉత్సాహంతో జరుపుకోవాలని ప్రోత్సహించిందని యోగి తెలిపారు. ధన్‌తేరస్ సందర్భంగా మార్కెట్లలో కనిపించిన సందడిని ప్రతి ఒక్కరూ గమనించే ఉంటారు. కొత్తగా నియమితులైన జూనియర్ అసిస్టెంట్లకు నియామక పత్రాలు అందజేసిన కార్యక్రమంలో యోగి ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అయోధ్యలో ఉన్నప్పుడు ప్రజలు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చుతూ పండుగను ఆనందంగా జరుపుకోవడం చూశానని తెలిపారు. 2017లో బీజేపీ అధికారంలోకి రాకముందు ఉత్తరప్రదేశ్‌లో పరిస్థితులు మరోలా ఉండేవన్న యోగి.. హోలీ, దీపావళి, విజయదశమి, జన్మాష్టమి, శివరాత్రి, క్రిస్మస్, ఈద్, గురుపర్వ్, మకర సంక్రాంతి వంటి పండుగలు వచ్చిన ప్రతిసారీ ముందు మత ఘర్షణలు, అల్లర్లు జరిగేవని గుర్తు చేశారు. కాగా, దీపావళి వేడుకలు ముగిసిన మరుసటి రోజు సోమవారం ఉదయం దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత ఒక్కసారిగా పడిపోయింది. అధికారిక గణాంకాల ప్రకారం వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 483కు చేరుకుని తీవ్ర (సివియర్) స్థాయికి పడిపోయింది. గాలిలోని కాలుష్య కారకాల ప్రభావాన్ని పర్యవేక్షించే స్విట్జర్లాండ్‌కు చెందిన ఐక్యూఎయిర్ వంటి ప్రైవేటు సంస్థలు కొన్ని ప్రాంతాల్లో ఏక్యూఐ 1,000 దాటినట్లు వెల్లడించాయి.

## 'ముగ్గురి మరణంతో సోనియాకు పట్టం'..
# కంగనా సంచలన వ్యాఖ్యలు!



న్యూఢిల్లీ: గాంధీ కుటుంబ రాజకీయ చరిత్రపై బీజేపీ ఎంపీ, నటి కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ, రాజీవ్ గాంధీల మరణాలపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని లక్ష్యంగా చేసుకున్నారు. గాంధీ కుటుంబంలోకి ఓ విదేశీయురాలు ప్రవేశించడం, ఆ తర్వాత చోటుచేసుకున్న పరిణామాలన్నీ అనేక సందేహాలకు తావిస్తున్నాయని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొన్నారు. ముగ్గురు కీలక వ్యక్తుల మరణాల తర్వాత రాజకీయ వారసత్వంగా సోనియా గాంధీకి ప్రాధాన్యం పెరగడాన్ని ప్రస్తావించారు. తన సినిమా 'ఎమర్జెన్సీ' కోసం భారత రాజకీయాలు, గాంధీ కుటుంబ చరిత్రపై విస్తృతంగా పరిశోధన చేసినట్లు కంగనా తెలిపారు. ప్రస్తుతం చర్చనీయాంశంగా ఉన్న ఎన్విడియా హనీట్రాప్ వివాదాన్ని ప్రస్తావిస్తూ గాంధీ కుటుంబంలోకి ఓ విదేశీయురాలు ప్రవేశించిన విషయంతో పోలిక తెచ్చారు. సోనియా గాంధీ రాజకీయంగా దశాబ్దాలపాటు ప్రభుత్వంపై ప్రభావం చూపారని, 2014 తర్వాత పరిస్థితులు మారాయని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదుల విషయంలోనూ సోనియా వైఖరిని విమర్శించారు.సినిమాలు చూడండి మరో ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో సంజయ్ గాంధీ భార్య మేనకా గాంధీకి ఎదురైన పరిస్థితులను కంగనా ప్రస్తావించారు. భర్త మరణించిన తర్వాత చిన్న వయసులో ఉన్న మేనకను, ఆమె కుమారుడితో కలిసి గాంధీ కుటుంబ నివాసం నుంచి బయటకు పంపించడంపై ప్రశ్నించారు. సంజయ్ మేనకను ఎంతో ప్రేమించారని, అలాంటి యువ వితంతువుకు కుటుంబంలో ఎదురైన పరిస్థితులు బాధాకరమని వ్యాఖ్యానించారు. ఇటీవల విడుదలైన సోనియా గాంధీ జ్ఞాపకాల పుస్తకం 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్'లో మేనకతో కుటుంబానికి ఏర్పడిన విభేదాల గురించి వివరించారు. 526 పేజీల ఈ పుస్తకంలో మేనక 1973 చివర్లో సంజయ్‌కు పరిచయమయ్యారని, 1974 సెప్టెంబర్‌లో వీరి వివాహం జరిగిందని సోనియా పేర్కొన్నారు. అప్పటికి మేనక వయసు 18 సంవత్సరాలు. ప్రారంభంలో మేనకను చిన్న చెల్లెలిలా ఆహ్వానించానని సోనియా గుర్తుచేసుకున్నారు. అయితే కాలక్రమేణా మేనక, సంజయ్ మధ్య విభేదాలు పెరిగాయని, వారి వాదనలు కుటుంబ సభ్యుల ముందే జరిగేవని రాశారు. కోపం వచ్చినప్పుడు మేనక అసభ్య పదజాలం ఉపయోగించేవారని, ఇందిరాగాంధీ సమక్షంలోనూ అలా మాట్లాడటం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని వివరించారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన కొత్త మేయర్ రమేష్ గౌడ్




తాడేపల్లి: అనంతపురం నూతన మేయర్ రమేష్ గౌడ్ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన రమేష్ గౌడ్‌ను జగన్ అభినందించారు. తనకు మేయర్‌గా అవకాశం కల్పించినందుకు రమేష్ గౌడ్ ఈ సందర్భంగా జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలి

ఈ సందర్భంగా రమేష్ గౌడ్‌కు వైఎస్ జగన్ పలు కీలక సూచనలు చేశారు. మేయర్‌గా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల ఆదరాభిమానాలను పొందాలని జగన్ సూచించారు. రమేష్ గౌడ్ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే కృషి అభినందనీయం

### -వికారాబాద్ సభలో
### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




లోకల్ గైడ్ : వికారాబాద్. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం దశాబ్దాల తరబడి టీయూడబ్ల్యూజే చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం నాడు వికారాబాద్ పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాలులో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) వికారాబాద్ జిల్లా తృతీయ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమాజంలో ఎంతో గౌరవప్రదమైన జర్నలిజం వృత్తి పక్కదారి పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీడియా సంస్థలపై, జర్నలిస్టులపై ఉంటుందని స్పీకర్ సూచించారు. ముఖ్యంగా ప్రజలకు పక్షపాతిగా వ్యవహరిస్తూ, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు జర్నలిస్టులు చురుకైన పాత్ర పోషించాలని ఆయన తెలిపారు. సంచలనాలు, కల్పితాలు, అవాస్తవాలకు దూరంగా వృత్తి ధర్మాన్ని




పాటిస్తూ, నిజాయితీగా సమాచారాన్ని అందించే మీడియా సంస్థలను, జర్నలిస్టులను ప్రజలు అక్కున చేర్చుకుంటారని ప్రసాద్ కుమార్ స్పష్టం చేసారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడివుందని, దశల వారీగా వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన అన్నారు. వికారాబాద్ జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు అందించామని, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సభకు గౌరవ అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతూనే మరోవైపు జర్నలిస్టుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు తమ సంఘం 75యేండ్లుగా కృషి చేస్తుందని ఆయన అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులకు అందుతున్న సౌకర్యాలన్నీ తమ సంఘం పోరాట ఫలితమేనన్నారు. రాష్ట్రంలో అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులను అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విరాహత్ అలీ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు మీడియా అకాడమీ నుండి ప్రస్తుతం అందిస్తున్న తక్షణ సహాయాన్ని లక్షా రూపాయల నుండి 2లక్షలకు పెంచాలని, ఐదేళ్ల పాటు ప్రతి నెల మృతుని భార్యకు చెల్లించే 3వేల రూపాయల పెన్షన్ ను 10వేల రూపాయలకు పెంచాలని ఆయన కోరారు. ఇంకా ఈ సభలో శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు వై. నరేందర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నర్సింహాచారీ, శ్రీధర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీంలతో పాటు దాదాపు 300మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.





# మా డిమాండ్లకు ఒప్పుకుంటే కేపీ లక్ష్మిదేవి ప్రాజెక్ట్ నిర్మాణానికి మేము అనుకూలమే...

**భూములు కోల్పోతున్న రైతులు.**

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు (కేపీ లక్ష్మిదేవిపల్లి భూ సేకరణపై పద్మారం గ్రామంలో అధికారుల గ్రామ సభ. ప్రాజెక్టు నిర్మాణానికి భూములిచ్చి సహకరించండి...**

**ప్రభుత్వం మెరుగైన నష్టపరిహారం అందిస్తుంది.**

**భూములు కోల్పోతున్న రైతులు 16 అంశాలతో కూడిన వినతి అధికారులకు అందజేత.**




రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ):రంగారెడ్డి పాలమూరు ( కేపి లక్ష్మీదేవి పల్లి) ప్రాజెక్టు నిర్మాణానికి మేము అనుకూలమే.... అయితే ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారంఇవ్వాలని రైతులు ( బాధితులు ) కోరారు. మంగళవారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంపై రైతులతో రేవిన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వి. మోహనచారి మాట్లాడుతూ ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం ఇవ్వడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరాడు. అదేవిధంగా హెచ్ఎండిఏ పరిధిలో ప్లాటు, పింఛన్లు ఇతర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. తాత ముత్తాతల నుంచి వ్యవసాయ భూమిని నమ్ముకొని జీవనాధారం సాగిస్తున్నా రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం రైతుల డిమాండ్ ను పరిష్కరించాలని కోరారు. గ్రామ రైతుల తోటి చర్చించి తయారు చేసిన వినతి పత్రాన్ని షాద్నగర్ ఆర్డీఓ ఎన్ ఆర్ సరిత కు వినతి పత్రాన్ని అందజేశారు. అదే విధంగా మాజీ ఎంపీటీసీలు మానయ్య, దాని గళ్ళ రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెనిగారి నర్సింలు, మాజీ సింగల్ ప్రింట్ డైరెక్టర్ నారాయణ గౌడ్ లు మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా జీవనాన్ని కొనసాగిస్తున్న రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారాన్ని ఇవ్వడంతో పాటు అన్ని విధాలుగా ఆదుకొని సహాయ సహకారాలు అందించాలని కోరారు. భూములు కోల్పోయే రైతులను అన్ని విధాలుగా సంతృప్తిపరిచే నిర్ణయాలను అధికారులు తీసుకుని ప్రభుత్వం నుంచి తగిన సహాయాన్ని అందజేయాలని వారు వేరువేరుగా కోరారు. రైతులు ప్రాజెక్టు నిర్మాణం కోసం సానుకూలంగా ఉన్నందున ప్రభుత్వం కూడా ఆయా రైతులకు తగిన న్యాయం జరిగేలా నిర్ణయాలు తీసుకొని నష్టపరిహారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెన్నిగారి నరసింహులు భూములు కోల్పోయే రైతుల న్యాయమైన కోరికలకు సంబంధించిన వినతి పత్రాన్ని ఆర్డీఓ సరితకు అందజేశారు. ఈ సభలో కొందరు రైతులు మాట్లాడుతూ... ప్రాజెక్టు నిర్మాణానికి మేము అనుకూలమే అయినప్పటికీ రైతులకు న్యాయం జరిగే నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. భూమిని కోల్పోయే రైతులు భవిష్యత్తులో తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలో అర్థం కాని స్థితిలో ఉంటారు కాబట్టి సానుకూలమైన నిర్ణయాలు తీసుకొని బాధితులకు తగిన సహాయ సహకారాలు అందించాలన్నారు.

ప్రాజెక్టులో భూములు కోల్పోయే రైతులు అధికారులకు అందించిన డిమాండ్స్ ఇవే.

1) రంగారెడ్డి పాలమూరు ఎత్తి పోతల ప్రాజెక్టులో భూములు కోల్పోయే రైతులకు ఒక ఎకరా భూమికి కనీస ధర రూ. 80 లక్షల నుంచి కోటీ రూపాయల నష్ట పరిహారం చెల్లించాలి. లేదా సాగుకు యోగ్యమైనా భూమికి, భూమికి ఇవ్వాలి. 2) భూములు కోల్పోయిన బాధితుల కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ (కచ్చితమైన ) ఉద్యోగం ఇవ్వాలి. 3) భూములు కోల్పోయిన కుటుంబానికి హెచ్ఎండిఏ అనుమతులు కలిగిన వెంచర్ లో కనీసం 500 వందల గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలి. 4 ) భూ బాధితుల కుటుంబంలో విద్యార్హతతో సంబంధం లేకుండా ప్రభుత్వం, లిమిటెడ్ రంగ సంస్థల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలి. 5) భూ నిర్వాసితులకు ఇచ్చే నష్టపరిహారం ఒకే దఫలో ఇవ్వాలి. 6) భూ నిర్వాసితుల ఇళ్లలో 50 ఏళ్లు పైబడిన వారందరికీ ప్రత్యేక పింఛన్ ఇవ్వాలి. 7) భూ నిర్వాసితుల కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక రాయితీ ( కేటగిరి కింద) ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. 8) రంగారెడ్డి పాలమూరు ( కేపీ లక్ష్మీదేవి పల్లి ) ప్రాజెక్టుకు పద్మారం పేరును ప్రకటించాలి. 9) ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న బాధిత కుటుంబాలు అందరికీ ప్రత్యేక హెల్త్ (ఆరోగ్య ) కార్డులను అందజేయాలి. 10) ప్రభుత్వ స్వయం ఉపాధి రంగాల్లో భూ నిర్వాసితులకు ప్రత్యేక అవకాశాలు కల్పించడంతోపాటు రుణాలను అందజేయాలి. 11) భూ నిర్వాసితుల కుటుంబంలో అంగవైకల్యం కలవారికి ప్రత్యేక పింఛన్ ప్రతినెల పదివేల రూపాయలను మంజూరు చేయాలి. 12) ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న బాధిత కుటుంబాల పిల్లలకు ప్రత్యేక విద్యాలయాలను కళాశాలను ఏర్పాటు చేసి విద్యనందించాలి. 13) ప్రాజెక్టు ద్వారా ఏర్పడే ఉపాధి, వ్యాపారాల్లో గ్రామస్తులకు ప్రత్యేక ప్రాధన్యత ఇవ్వాలి. 14) ప్రాజెక్టు లో భూములు కోల్పోతున్న రైతుల పిల్లలకు విద్య, వైద్యం, స్వయం ఉపాధిలో ప్రత్యేక స్థానం కల్పించాలని కోరుతున్నాము. 15) ప్రాజెక్టు కోసం సేకరించే భూముల్లో బోరు భావులు, తోటలు, పశువుల షెడ్లు, విలువైన చెట్లు ఇతరాత్ర కట్టడాలకు ప్రత్యేకంగా నష్ట పరిహారం ఇవ్వాలి. భూములు కోల్పోయే ప్రతి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వానికి విన్నవిస్తాం - షాద్నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత. కేపీ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయే రైతులకు తగిన నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదికను అందజేస్తామని షాద్ నగర్ ఆర్డీవో ఎన్ ఆర్ సరిత రైతులకు హామీ ఇచ్చారు. పద్మారం గ్రామంలో జరిగిన గ్రామసభలో రైతుల డిమాండ్లను విన్న అనంతరం ఆమె మాట్లాడుతూ భూములు కోల్పోయే ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగకుండా తగిన నష్టపరిహారం రూ. 40 లక్షలు అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన డిమాండ్లలో సాధ్యమైనన్ని పరిష్కరించేలా ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లేడు చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఇతర రెవెన్యూ అధికారులు, డిప్యూటీ సర్పంచ్ కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కావలి వెంకటేష్ యాదవ్, వార్డు సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఐటీ సెక్టార్.. నిన్నటి భరోసా.. నేటి అభద్రత!

ఒకప్పుడు లక్షల రూపాయల ప్యాకేజీ, విదేశీ అవకాశాలు, విలాసవంతమైన జీవితం.. ఇవన్నీ ఐటీ ఉద్యోగానికి చిరునామాగా ఉండేవి. అందుకే ఇంజనీరింగ్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరి కల సాఫ్ట్‌వేర్ కొలువు. కానీ నేడు పరిస్థితులు వేగంగా మారుతున్నాయి. నిన్నటివరకు భవిష్యత్తుకు భరోసాగా కనిపించిన ఐటీ రంగం నేడు అభద్రతకు నిలయంగామారుతోందా? అసలు టెక్ ప్రపంచంలో ఏం జరుగుతోంది? రేపటి ఉద్యోగ మార్కెట్‌లో నిలదొక్కుకోవాలంటే యువత ఎలాంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలి? 'సాఫ్ట్‌వేర్ ఉద్యోగం' కంప్యూటర్ పరిజ్ఞానం, కోడింగ్ లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే చాలు. అమెరికా డాలర్లను సంపాదించాలనే కలలు నిజమవుతాయి. ఇది నాణేనికి ఒకవైపు మాత్రమే.. మరోవైపు ఎప్పుడు ఉద్యోగం నుండి తొలిగిస్తారో తెలియని పరిస్థితి. ఐటీ ఉద్యోగిగా ఎంత అప్డేట్ అయిన ఎక్కడ కొత్త టెక్నాలజీ వచ్చి తమకు సవాల్ విసురుతుందోననే భయం ప్రపంచవ్యాప్తంగా ఆయా రంగా ల్లో పనిచేసే ఉద్యోగుల గుండెలలో గుబులు పుట్టిస్తుంది.

### ప్రతిరోజూ లే-ఆఫ్స్ టెన్షనే!

ప్రస్తుతం, ప్రతిరోజూ ఉదయం లాగిన్ అవగానే ఎప్పుడు 'లే ఆఫ్' ఈ-మెయిల్ వస్తుందో అనే టెన్షన్ వాతావరణం ఐటీ ఉద్యోగుల్లో నెలకొంది. కేవలం 2026 సంవత్సరంలోనే ప్రపంచవ్యాప్తంగా ఐటీ కంపెనీలు లక్షల సంఖ్యలో తమ ఉద్యోగస్తులను తొలగించడం దీనికి తార్కాణం. తాజాగా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 60,000 మంది ఉద్యోగులకు 'వాలంటరీ ఎగ్జిట్ ఆఫర్' ప్రకటించింది. ఇదే కాదు అనేక పెద్ద పెద్ద టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను తొలిగించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ఐటీ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ అనిశ్చితి నేడు లక్షల రూపాయలు పోసి కోచింగ్ సెంటర్లలో, ఇంజనీరింగ్ కాలేజీల్లో ఐటీ కోర్సులు చదువుతున్న యువతలో ఆందోళన కలిగిస్తున్నాయి. ఇంజినీరింగ్ కాలేజీల్లో కోర్సు పూర్తయ్యాక ఐటీ కంపెనీలు క్యాంపస్ సెలెక్షన్స్‌కు రావడం లేదు. ఎక్కడ చూసినా లే-ఆఫ్స్ (ఉద్యోగాల కోత) గురించిన వార్తలే. దాంతో పాటు ట్రంప్ వీసా విధానాలు కూడా ఐటీ రంగంలో స్థిరపడాలని భావిస్తున్న వారిని కలవర పెడుతున్నాయి.

తొలగింపు సాధారణమే.. కానీ

'ట్రూ యాప్' సంస్థ నివేదిక ప్రకారం, గడచినా 8 నెలల్లో 1.75 లక్షల ఉద్యోగులను వివిధ ఐటీ కంపెనీలు తొలిగించాయి. 2025 సంవత్సరంలో సుమారు 2.25 లక్షల మందికి 'లే ఆఫ్' లేఖలు పంపించాయి. అమెజాన్, గూగుల్, ఒరాకిల్, మెటా, మైక్రోసాఫ్ట్, టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీలు తమ సంస్థలో పనిచేసే లక్షలాది ఉద్యోగులను ఇటీవల కాలంలో తొలిగించాయి. టెక్ సంస్థలలో ఉద్యోగుల తొలిగింపు సాధారణమే. కానీ గత రెండు సంవత్సరాల్లో ఈ సంఖ్య లక్షల్లో పెరిగిపోవడం నేటి యువతను భయపెడుతుంది. భవిష్యత్‌లో తమకు ఐటీ ఉద్యోగాలు లభిస్తాయా? అనే అనుమానం వారిలో కలుగుతుంది. ప్రస్తుతం అత్య ధికంగా ఉద్యోగులను తొలగిస్తున్న కంపెనీల్లో ఒరాకిల్ ముందంజలో ఉంది. గత ఏడాది కాలంలో ఈ సంస్థ సుమారు 21 వేల మందిని తొలగించింది. ఇది సంస్థ మొత్తం ఉద్యోగుల్లో 13 శాతానికి సమానం. ఇక మైక్రోసాఫ్ట్ సైతం సుమారు 4,800 మందికి లే ఆఫ్‌లు ప్రకటించింది. మరో 400 నుంచి 500 మంది భారతీయ ఉద్యోగులను పర్ఫార్మెన్స్ ఇంప్రూవ్‌మెంట్ ప్లాన్ (పిఐపి) కింద ఉంచింది. ఇక మెటా, ఎడ్స్‌బాక్స్, ఉబెర్, పేపాల్, ఆపిల్ ఇలా పలు దిగ్గజ టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతుండటం ఐటీ రంగంలో ఆందోళన కలిగిస్తోంది.

ఇంజనీరింగ్ యువతలో భవిష్యత్తుపై బెంగ!

ప్రస్తుతం ఐటీ రంగంలో ఉద్యోగాల కోతకు ఏఐ సాంకేతికత విస్తరణ ప్రధాన కారణంగా మారుతోంది. ఏఐ టూల్స్ కోడింగ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, కస్టమర్ సపోర్ట్ వంటి పనులను వేగంగా, తక్కువ ఖర్చుతో పూర్తి చేస్తుండటంతో కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తున్నాయి. ఈ నిధులను ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్ల అభివృద్ధిపై కంపెనీలు ఖర్చుపెడుతున్నాయి. ఇక పాత టెక్నాలజీలపై పనిచేసే ఉద్యోగులకు డిమాండ్ తగ్గుతుంది. వారి స్థానంలో ఏఐ, క్లౌడ్ కంప్యూ టింగ్, సైబర్ సెక్యూరిటీ వంటి నైపుణ్యాలకు ప్రాధాన్యత పెరుగుతోంది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ద్రవ్యో ల్బణం, వడ్డీ రేట్ల పెరుగుదల కారణంగా కొత్త ప్రాజెక్టులు, నియామకాలు తగ్గుతున్నాయి. ఈ పరిణామాలతో దిగ్గజ కంపెనీలు సైతం తమ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించడమే కాకుండా కొత్త నియామకాలు చేపట్టడం లేదు. అయితే, ఈ ఆకస్మిక తొలగింపుతో ప్రత్యామ్నాయ ఉద్యోగాలు లభించక ఆ ఉద్యోగులు ఆర్థిక, కుటుంబపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఐటీ రంగంలో స్థిరపడాలని లక్షల రూపాయలు ఖర్చుచేసి ఇంజనీరింగ్ చదువుతున్న యువతలోనూ ఆందోళన పెరుగుతోంది. చదువు పూర్తయ్యాక ఉద్యోగాలు లభించకపోతే తమ భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న వారిని వేధిస్తోంది.

ఈ మార్పులను సంక్షోభంగా కాకుండా..

అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో యువత నిరాశ చెందకుండా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి. ప్రస్తుతం సాంప్రదాయ ఐటీ ఉద్యోగాలు తగ్గుతున్న మాట వాస్తవమే అయినా, ఏఐ/ మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సరికొత్త రంగాలలో నిపుణుల కొరత వేధిస్తోంది. మార్కెట్ డిమాండ్‌కు తగ్గట్టుగా 'అప్ స్కిల్లింగ్' చేసుకోవడమే దీనికి ఏకైక పరిష్కారం. అలాగే కేవలం అమెరికాపైనే ఆధారపడకుండా కెనడా, జర్మనీ, జపాన్ వంటి దేశాల్లోనూ అవకాశాలను అన్వేషించాలి. ఇక దేశీయంగా విస్తరిస్తున్న గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, స్టార్టప్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. అదే సమయంలో ప్రభుత్వాలు, విద్యాసంస్థలు పాత సిలబస్‌లతో డిగ్రీలు సర్టిఫికేట్లు ఇవ్వడం కాకుండా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు నైపుణ్యాలను అందించాలి. ఐటీ రంగంలో వస్తున్న మార్పులను సంక్షోభంగా కాకుండా కొత్త అవకాశాలకు వేదికగా భావించి, మారుతున్న కాలంతో పాటు తమ నైపుణ్యాలను మార్చుకునే యువతకు గ్లోబల్ మార్కెట్‌లో ఎప్పుడూ రెడ్ కార్పెట్ స్వాగతమే లభిస్తుంది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చారకపల్లి రవిరెడ్డి



## నల్లగొండలో ఇంటాక్ చాప్టర్ ప్రారంభం.

హెరిటేజ్ వాక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

పాల్గొన్న ఇంటాక్ చైర్మన్, హెరిటేజ్ డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ లు.








**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** భారతీయ కళా, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్) నల్లగొండ చాప్టర్ ప్రారంభోత్సవం బుధవారం జిల్లా కేంద్రం పానగల్లులో ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర చాప్టర్ ఆధ్వర్యంలో చారిత్రక పానగల్లులోని జిల్లా పురావస్తు మ్యూజియంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.బుధవారం ఉదయం 9 గంటలకు పానగల్లులోని ప్రసిద్ధ శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంనుండి పచ్చల సోమేశ్వరాలయం వరకు నిర్వహించిన హెరిటేజ్ మార్తాన్ ను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వ పురావస్తు కట్టడాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి పౌరుడు పై వున్నదని అన్నారు. మానవ జీవన పరిణామం, సంస్కృతి, సంప్రదాయలను నేటి సమాజానికి తెలియచేసే నిర్జీవ సాక్షాలే ఈ అపురూపమైన వారసత్వ కట్టడాలు అని తెలియజేశారు. వారసత్వ కట్టడాలను పరిరక్షణకు పాటుపడుతున్న ఇంటెక్ హెరిటేజ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియచేసారు. మార్తన్ అనంతరం మ్యూజియంలో ఏర్పాటుచేసిన మ్యూజియం డిస్ ప్లేను తెలంగాణ హెరిటేజ్ డైరక్టర్ అర్జున్ రావు కుతాడీ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏ గ్రామాన్ని పరిశీలన చేసినా చారిత్రక ఆధారాలు కనపడతాయన్నారు. చరిత్ర పరిరక్షణకోసం పాటుడుతున్న చరిత్రకారులకు అభినందనలు తెలియచేసారు. ఇంటాక్ ఆల్ ఇండియాచైర్మన్ (న్యూఢిల్లీ) శ్రీ అశోక్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని చారిత్ర ప్రదేశాల పరిరక్షణకు ఈ చాప్టర్ ఉపయోగపడుతుందని సంస్థ బాధ్యతలను తెలిపారు.ఈ కార్యక్రమంలో హెరిటేజ్ డిప్యూటి డైరెక్టర్ పగడపు నాగారాజు, ఇంటాక్ గవర్నింగ్ కౌన్సిల్ వేదకుమార్ మణికొండ, కొత్త తెలంగాణ చరిత్ర బృందం అధ్యక్షుడు హరగోపాల్, తెలంగాణ రాష్ట్ర చాప్టర్ కన్వీనర్ సజ్జద్ షాహిద్, నల్లగొండ చాప్టర్ కన్వీనర్ సముద్రాల ధనంజయ్య, కో కన్వీనర్ డా. ఆదేపు రమేష్ సూర్యకుమార్, చరిత్రకారులు మురళి.రాగి, చిక్కుల యాదగిరి, సిలివేరు .లింగమూర్తి, ఇంటాక్ ప్రతినిధులు ,చరిత్ర అభిమానులు పాల్గొన్నారు.

## వైద్య సేవలకే పరిమితం కాకుండా.. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ డాక్టర్ స్వామిదాస్ ముందడుగు!

ప్రజల ఆరోగ్యంతో పాటు రహదారుల అభివృద్ధికి సామాజిక బాధ్యతతో సహకారం

కోట్‌పల్లి మండల కేంద్రంలో గుంతల మరమ్మతులకు ఆర్థిక సహాయం









**కోట్‌పల్లి, లోకల్ గైడ్ ప్రతినిధి :** ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వైద్య సేవలు అందించడమే కాకుండా, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారంలోనూ తనవంతు బాధ్యతను నిర్వర్తిస్తూ మెడిస్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ స్వామిదాస్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. సామాజిక సేవ పట్ల తనకున్న నిబద్ధతను చాటుకుంటూ రహదారుల మరమ్మతులకు ఆర్థిక సహాయం అందించి ఆదర్శంగా నిలుస్తున్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి నాగసమందర్ గేట్ వరకు ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన మెడిస్టార్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో రహదారిపై ఏర్పడిన గుంతలను మొరంతో పూడ్చే మరమ్మతు పనులను చేపట్టారు. ఈ ప్రజాహిత కార్యక్రమానికి మెడిస్టార్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ స్వామిదాస్ ఆర్థిక సహకారం అందించగా, సాల్లబత్పూర్ మాజీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కోట్‌పల్లి మండల బీజేపీ అధ్యక్షుడు కందూరి శివకుమార్, ఆవుసుల నర్సింహులు చారి తదితరులు తమవంతు సహకారం అందించారు.

సేవే లక్ష్యం.. సమాజమే కుటుంబం!

వైద్య సేవల ద్వారా ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేవలం వృత్తిపరమైన బాధ్యతలకే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను గుర్తించి ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు చేయూతనిస్తున్న డాక్టర్ స్వామిదాస్ సేవా దృక్పథం పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## కారేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థుల సత్తా..

## జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి!

పర్యావరణ పరిరక్షణపై అద్భుత స్కిట్ ప్రదర్శన..

విద్యార్థుల ప్రతిభకు ప్రశంసలు



**కారేపల్లి, నవంబర్ 11(లోకల్ గైడ్ న్యూస్ ) :** జిల్లా స్థాయి పోటీల్లో కారేపల్లి మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పర్యావరణ పరిరక్షణపై సందేశాత్మక స్కిట్ ప్రదర్శించి జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుని పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఖమ్మం సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన జిల్లా స్థాయి పీఎం శ్రీ ఆర్ట్ అండ్ కల్చరల్ ప్రోగ్రామ్స్ పోటీల్లో భాగంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ అంశంపై స్కిట్ ప్రదర్శించారు. పర్యావరణ కాలుష్య నివారణ, ప్రకృతి సంరక్షణ, చెట్ల పెంపకం ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతలను తమ నటన ద్వారా చక్కగా వివరించి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. ఈ పోటీల్లో జశ్వంత్, జితేందర్, సాయి, సమీర్, సోయల్, సచిన్, సాయి వర్షిత్, అయాన్, ముజామిల్, హర్షవర్ధన్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. కారేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఏపీలో పరిశ్రమలకు పారదర్శక రాయితీలు: జపాన్ రాయబారితో సీఎం చంద్రబాబు భేటీ

విశాఖలో చంద్రబాబు బిజీబిజీ.. జపాన్ రాయబారితో కీలక భేటీ

ఏపీలో పారిశ్రామిక రాయితీలకు ఎస్క్రో ఖాతా విధానం

యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు జపాన్ సుముఖత

2026 డిసెంబరు నాటికి శ్రీసిటీలో అమార్ఫస్ మెటల్ తయారీ

విశాఖలో నూతన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు

కాకినాడ నుంచి జపాన్‌కు భారీగా గ్రీన్ అమ్మోనియా సరఫరా




ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించేందుకు పూర్తి పారదర్శకమైన రాయితీల విధానాన్ని అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పరిశ్రమలకు అందించే ప్రభుత్వ రాయితీల చెల్లింపుల కోసం ప్రత్యేకంగా 'ఎస్క్రో అకౌంట్' విధానాన్ని తీసుకొచ్చామని, రాష్ట్రంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'కు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన తెలిపారు. విశాఖపట్నంలో పర్యటించిన జపాన్ రాయబారి కెయిచీ ఓనో నేతృత్వంలోని బృందంతో ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పారిశ్రామిక పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, కీలక ఖనిజాల సరఫరా, ఉక్కు పరిశ్రమ, గ్రీన్ ఎనర్జీ వంటి పలు కీలక రంగాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన యువశక్తి అందుబాటులో ఉందని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారికి నైపుణ్య శిక్షణ అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా మారతారని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్‌కు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ఈ ప్రక్రియలో జపాన్ సంస్థలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఇందుకు జపాన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందిస్తూ, ప్రస్తుతం రాష్ట్రంలోని పరిశ్రమల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. కీలక ఖనిజాలైన 'రేర్ ఎర్త్ మినరల్స్'ను జపాన్‌కు నిరంతరాయంగా సరఫరా చేసే అంశంపైనా ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. ఈ సహకారం భారత్-జపాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని జపాన్ రాయబార బృందం అభిప్రాయపడింది. అలాగే ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ఉక్కు ప్లాంట్‌కు సంబంధించి, తుది దశ ప్రాసెసింగ్ కోసం అవసరమైన సెమీ ఫినిష్డ్ ఉత్పత్తులను జపాన్‌లోని మాతృసంస్థ నుంచి దిగుమతి చేసుకునే ప్రక్రియకు ప్రభుత్వం తగిన తోడ్పాటు అందించాలని కోరారు. మరోవైపు విద్యుత్ పంపిణీలో అధిక సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ల తయారీకి ఉపయోగించే 'అమార్ఫస్ మెటల్'ను దేశంలోనే తొలిసారిగా ఉత్పత్తి చేయాలని ప్రొటీరియల్ ఇండియా నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పారిశ్రామిక ప్రోత్సాహకాల సహకారంతో 2026 డిసెంబరు నాటికి శ్రీసిటీలో ఈ యూనిట్ ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ప్రతినిధులు వివరించారు. భారతీయ నిపుణుల ప్రతిభను అంతర్జాతీయ అవసరాలకు వినియోగించుకునే దిశగా విశాఖపట్నంలో భారత్-జపాన్ సహకారంతో కొత్తగా 'గ్లోబల్ కేపబిలిటీ సెంటర్' (జీసీసీ) ఏర్పాటు చేసినట్లు జపాన్ ప్రతినిధులు తెలిపారు. దీనితో పాటు హరిత ఇంధన రంగంలో కీలక ముందడుగు పడింది. కాకినాడ నుంచి ఏటా సుమారు 70 వేల టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఐదేళ్ల పాటు కొనుగోలు చేసేందుకు జపాన్‌కు చెందిన ప్రముఖ విద్యుత్ దిగ్గజం 'జెరా', ఏపీకి చెందిన 'ఏఎం గ్రీన్' సంస్థతో ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య పటిష్టమైన గ్రీన్ అమ్మోనియా సరఫరా వ్యవస్థ నిర్మాణానికి బలమైన పునాదిగా నిలుస్తుందని ఇరు వర్గాలు ధీమా వ్యక్తం చేశాయి.

# రూ.3,230 కోట్లతో 'యుగే యుగీ భారత్' మ్యూజియం.. కేంద్ర కేబినెట్ ఆమోదం

రూ. 3,230 కోట్ల ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం

నార్త్, సౌత్ బ్లాక్ భవనాల్లో భారీ మ్యూజియం నిర్మాణం

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలంగా రికార్డు

2027 ద్వితీయార్థంలో తొలి గ్యాలరీ ప్రారంభం

ఏడాదికి కోటి మంది సందర్శకుల రాక అంచనా




భారతదేశ ఘనమైన చరిత్ర, నాగరికత, సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించే లక్ష్యంతో ప్రతిపాదించిన బృహత్తర ప్రాజెక్టు 'యుగే యుగీ భారత్ నేషనల్ మ్యూజియం' నిర్మాణానికి మార్గం సుగమమైంది. న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (జజజూూ) అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు మొత్తం అంచనా వ్యయం రూ.3,230 కోట్లుగా నిర్ణయించారు. న్యూఢిల్లీలోని రైసినా హిల్స్‌పై రాష్ట్రపతి భవన్‌కు ఇరువైపులా ఉన్న చారిత్రక నార్త్, సౌత్ బ్లాకుల్లో ఈ సరికొత్త జాతీయ మ్యూజియాన్ని ఏర్పాటు చేయనున్నారు. 1912 నుంచి 1931 మధ్య కాలంలో నిర్మించిన ఈ కట్టడాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు ఇతర నూతన భవనాల్లోకి మారిన తర్వాత, వాటిని ప్రజా సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దుతారు. ఈ క్రమంలో భవనాల అసలు శైలి, చారిత్రక నిర్మాణ వారసత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా పునరుద్ధరించనున్నారు. ఈ మ్యూజియం ద్వారా భారతదేశ అనాది నాగరికతా ప్రయాణం, వైవిధ్యం, భౌతిక మరియు అభౌతిక వారసత్వాన్ని సమగ్రంగా ప్రదర్శించనున్నారు. అత్యాధునిక ఇమ్మర్సివ్ సాంకేతికత, సందర్శకులను ఆకట్టుకునే ప్రత్యేక థీమాటిక్ గ్యాలరీలతో అంతర్జాతీయ స్థాయి మ్యూజియాలకు ధీటుగా దీనిని రూపొందిస్తున్నారు. పూర్తయిన తర్వాత సుమారు 1,78,509 చదరపు మీటర్ల విస్తీర్ణంతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రదర్శనా స్థలం (డిస్‌ప్లే ఏరియా) కలిగిన మ్యూజియంగా ఇది రికార్డు సృష్టించనుంది. ఈ ప్రాజెక్టును 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు దశలవారీగా పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా మొదటి పబ్లిక్ గ్యాలరీ అయిన 'అడోర్న్‌మెంట్'ను నార్త్ బ్లాక్‌లో 2027 ద్వితీయార్థంలో సందర్శకులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ మ్యూజియాన్ని ఏటా దాదాపు ఒక కోటి మందికి పైగా సందర్శిస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. కేబినెట్ ఆమోదించిన రూ.3,230 కోట్ల నిధులను గ్యాలరీల అభివృద్ధి, ప్రాచీన వస్తువుల భద్రత, పరిరక్షణ, సందర్శకుల సౌకర్యాలు, ల్యాండ్‌స్కేపింగ్, ఇంటెలిజెంట్ బిల్డింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, అధునాతన మౌలిక వసతుల కల్పన కోసం వినియోగిస్తారు. భవిష్యత్తులో టికెట్ల విక్రయాలు, ఆహార మరియు పానీయాల విభాగాలు, ప్రత్యేక కార్యక్రమాల వేదికల అద్దెలు, డిజిటల్ అనుభవాలు, గైడెడ్ టూర్లు మరియు ప్రత్యేక రిటైల్ ఔట్‌లెట్ల ద్వారా మ్యూజియానికి అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకోనున్నారు. ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ 2023 మే 18న తొలిసారిగా ప్రకటించగా, 2026 జూలై 27న పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు దీనికి ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. తాజా కేబినెట్ ఆమోదంతో పనులు మరింత వేగవంతం కానున్నాయి.

# నవంబర్ 21న సారపాక, తాళ్ళగొమ్ములో టీజేఎంయూ ద్వితీయ మహాసభలు

టీజేఎంయూ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించిన దేవస్థానం ఈవో కే దామోదర్ రావు

భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఆధ్వర్యంలో నవంబర్ 21వ సారపాక, తాళ్ళగొమ్ములో నిర్వహించనున్న పినపాక, భద్రాచలం నియోజకవర్గ స్థాయి ద్వితీయ మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మహాసభలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో కే దామోదర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం భద్రాచలం పేపర్ బోర్డు ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ను యూనియన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి



మహాసభల ప్రచార కరపత్రాన్ని అందజేశారు. మహాసభల విజయవంతానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. సారపాక గ్రామ పంచాయతీ ఫంక్షన్ హాల్ (రైతు వేదిక సమీపంలో) నిర్వహించనున్న ఈ మహాసభలకు పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి. ఉదయ రాఘవేంద్ర, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు గోగికార్ రామలక్ష్మణ్, అశ్వారావుపేట డివిజన్ అధ్యక్షులు హనుమంతరావు, మండల అధ్యక్షులు శ్రీమన్నారాయణ, నాయకులు సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\